ప్రజాహితమే మా అభిమతం

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
శనివారం, 05 ఏప్రిల్ 2025

Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 96
పేజీలు: 08 | వెల: రూ.2:00

WWW.SAKSHYAM.COM




## రియల్ ఎస్టేట్ రంగానికి భారీ షాక్..

**నేటి నుంచి హైదరాబాద్‌లో ఇళ్ల నిర్మాణాలు బంద్?**

హైదరాబాద్,ఏప్రిల్ 4(సాక్ష్యం): ఇప్పటికే కుదలేవుతున్న రియల్ ఎస్టేట్‌తో వ్యాపారులతోపాటు వినియోగదారులు భారీగా నష్టపోతున్నారు. ఈ క్రమంలోనే కొన్నాళ్ల పాటు భవన నిర్మాణ పనులు ఆగిపోనుందనే వార్త బిల్డర్లకు.. రియల్టర్లకు భారీ షాక్‌గా చెప్పవచ్చు. వారం పాటు పనులు ఆగిపోయే ప్రమాదం ఉంది.

మిగతా 2 లో..



## అమెరికన్ గోల్డ్‌కార్డు విడుదల

న్యూఢిల్లీ,ఏప్రిల్ 4(సాక్ష్యం): అమెరికా పౌరసత్వం కావాలనుకునే వారు గోల్డ్ కార్డు (%+శీశ్రీ౹స ఋుతీస%) కొనుక్కోవాలని గతంలో అధ్యక్షతరం చెప్పిన సంగతి తెలిసిందే. దాని విలువ కొన్ని కోట్లలో ఉంటుంది. అయితే ఆ గోల్డ్ కార్డుకు సంబంధించిన ఫస్ట్ లుక్ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ విడుదల చేశారు. ఎయిర్ ఫోర్స్ వన్‌లో విలేకరులతో మాట్లాడుతూ ఆయన గోల్డ్ కార్డు ఫస్ట్ లుక్‌ను చూపించారు.ఈ గోల్డ్ కార్డును %జుబీ%5 వీసాకు ప్రత్యామ్నాయం అని చెప్పొచ్చు. దీని అర్థం ఇన్వెస్టర్ల వీసా విధానాన్ని

మిగతా 2 లో..



రాష్ట్ర ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యం ఇస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రాథమిక విద్యను బలోపేతం చేస్తే ఉన్నత చదువుల్లో విద్యార్థులు మరింత రాణించగలరన్నారు. అంగన్‌వాడీలు, ప్రాథమిక పాఠశాల స్థాయిలో తీసుకురావల్సిన మార్పులపై మేథావులు, నిపుణులతో చర్చించి మెరుగైన పాలసీ రూపొందించాలని సీఎం సూచించారు. వనరులను సద్వినియోగం చేసుకొని విద్యా వ్యవస్థలో రాష్ట్రాన్ని అగ్రగామిలా నిలిపేలా సూచనలు తీసుకోవాలన్నారు.

# తెలంగాణలో మెరుగైన విద్యావ్యవస్థ



## రూపకల్పనపై ప్రభుత్వం దృష్టి

- క్షేత్రస్థాయి పరిశీలనతో పాలసీ రూపొందించాలి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి
- మేధావులు, అధికారులు, ఎన్జీవోలతో సమావేశం
- కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సీఎం రేవంత్ సమీక్ష

హైదరాబాద్,ఏప్రిల్ 4(సాక్ష్యం): తెలంగాణ రాష్ట్రంలో మెరుగైన విద్యావ్యవస్థ రూపకల్పనకు ప్రభుత్వం దృష్టి సారిండి. ఇందులో భాగంగా సమగ్ర విధాన పత్రం రూపొందించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విద్యా కమిషన్‌ను ఆదేశించారు. ఉత్తమ విద్యా వ్యవస్థ ఏర్పాటుకు ఎంత వ్యయమైనా వెనుకాడమని సీఎం తెలిపారు. మనకు ఉన్న వనరులు సద్వినియోగం చేసుకోవాలని, విద్యా వ్యవస్థలో తెలంగాణ అగ్రగామిగా ఉండేందుకు దోహదపడేలా సూచనలు, సలహాలు ఉండాలని సీఎం సూచించారు. క్షేత్ర స్థాయి పరిస్థితులకు అద్దం పట్టేలా విధానపత్రం ఉండాలని,అదే సమయంలో అది ఆచరణకు దూరంగా ఉండకుండా చూసుకోవాలని సీఎం హితవు

మిగతా 2 లో..

## సచివాలయంలో మంత్రుల కమిటీ భేటీ

### హెచ్‌సీయూ వివాదానికి చెక్ పెట్టేందుకు కసరత్తు

### సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో కార్యాచరణ


హైదరాబాద్, ఏప్రిల4(సాక్ష్యం): హెచ్‌సీయూ వివాదానికి చెక్ పెట్టేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. దీనిపై శుక్రవారం సచివాలయంలో మంత్రుల కమిటీ సభ్యులు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో సీఎస్ శాంతికుమారి భేటీ అయ్యారు. ఇప్పటికే ముగ్గురు మంత్రులతో ప్రభుత్వం కమిటీ ఏర్పాటు చేసింది. కమిటీలో భట్టి విక్రమార్క, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు. కోర్టు తీర్పులను పరిగణలోకి తీసుకుంటామని ఇప్పటికే ప్రభుత్వం ప్రకటన చేసిన విషయం తెలిసిందే. సీఎస్, రెవెన్యూ ,జీహెచ్‌ఎంసీ,అటవీ ,హెచ్‌ఎండీఏ ఇతర ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం భట్టి సమావేశం అయ్యారు. ఒకటి రెండు రోజుల్లో విద్యార్థి సంఘాలు, పౌర సంఘాలు, పర్యావరణ వేత్తలతో మంత్రుల కమిటీ సమావేశం కానుంది. ఈ నెల 16 వరకు నివేదిక ఇవ్వాలని సీఎస్‌ను సుప్రీంకోర్టు ఆదేశించింది. దీంతో నివేదిక తయారీపై సీఎస్ ఫోకస్ పెట్టారు. కంచ గచ్చిబౌలిలో ఎకో పార్క్ ఏర్పాటుకు ప్రభుత్వ ఆలోచన చేస్తోంది. కంచ గచ్చిబౌలి భూముల

మిగతా 2 లో..

# గ్రూప్-1 నియామకాలుకు లైన్‌క్లియర్

## జీవో 29ను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్ కొట్టివేత


న్యూఢిల్లీ,ఏప్రిల్ 4(సాక్ష్యం): గ్రూప్-1 నియామకాలుకు లైన్‌క్లీయర్ అయ్యింది. తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీవో 29 చెల్లుబాటుపై దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. జీవో 29 చెల్లుబాటును సవాల్ చేస్తూ గ్రూప్ 1 అభ్యర్థులు సర్వోన్నత న్యాయ స్థానాన్ని ఆశ్రయించారు. దీనిపై తాజాగా విచారణ చేపట్టిన న్యాయస్థానం పిటిషన్‌ను కొట్టివేసింది. దివ్యాంగుల రిజర్వేషన్లకు సంబంధించి



2022లో జారీ చేసిన జీవో 55కు సవరణ తీసుకొస్తూ ఫిబ్రవరి 8న తెలంగాణ ప్రభుత్వం జీవో 29ని జారీ చేసింది. దీనిని రద్దు చేయాలని కోరుతూ గ్రూప్-1 అభ్యర్థులు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తాజాగా పిటిషన్ కొట్టివేతతో గ్రూప్ 1 నియామ కాలకు అడ్డంకి తొలగింది. ఇప్పటికే టీజీపీఎస్సీ గ్రూప్1 జనరల్ ర్యాంకింగ్ జాబితాను విడుదల చేసింది. త్వరలో 1:2 నిష్పత్తిలో సర్టిఫికెట్ల పరిశీలన చేయనుంది.

# వక్ఫ్ సవరణ బిల్లు ఆమోదం

- బిల్లు ఆమోదంపై ప్రధాని హర్షం
- చారిత్రాత్మక మలుపు అని పేర్కొన్న మోడీ
- వక్ఫ్ బిల్లుపై సుప్రీంను ఆశ్రయిస్తాం
- కాంగ్రెస్ నేత జైరామ్ రమేశ్ వెల్లడి



న్యూఢిల్లీ,ఏప్రిల్4(సాక్ష్యం): వక్ఫ్ సవరణ బిల్లు-2025 ఎట్టకేలకు పార్లమెంటు ఆమోదం పొందడంతో ప్రధాని మోడీ హర్షం వ్యక్తం చేశారు. ఇది చారిత్రక ఆవశ్యకత ఉన్న బిల్లు అని తెలిపారు. దేశవ్యాప్తంగా విస్తృత చర్చతో పాటు-అధికార, విపక్షాల మధ్య తీవ్ర వాగ్వాదాల నడుమ ఉభయ సభలు ఈ బిల్లును ఆమోదించాయి. తొలుత బుధవారం సుదీర్ఘ చర్చ అనంతరం లోక్‌సభ ఆమోదించగా, గురువారం కూడా రాజ్యసభలో 12 గంటల పాటు చర్చించిన తరవాత బిల్లు ఆమోదం పొందింది. దీనిపై తాజాగా ప్రధాని మోదీ స్పందించారు. ఇదో చరిత్రాత్మక మలుపు అని హర్షం వ్యక్తంచేశారు. కొన్ని దశాబ్దాలుగా వక్ఫ్ వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం లోపించిందని పేర్కొన్న ఆయన.. తాజా బిల్లుతో ఇన్నాళ్లూ అట్టడుగున ఉండిపోయిన వర్గాలకు మేలు చేకూరుతుందని వ్యాఖ్యానించారు. వారి గళం వినిపించే అవకాశం దక్కుతుందని పేర్కొన్నారు. గత కొన్ని దశాబ్దాలుగా వక్ఫ్ వ్యవస్థలో జవాబుదారీతనం, పారదర్శకత లోపించాయి. ముఖ్యంగా ముస్లిం మహిళలు, పేద ముస్లింల ప్రయోజనాలను దెబ్బతీసింది. ఇప్పుడు పార్లమెంట్‌లో ఆమోదం లభించడంతో వారి హక్కులకు భద్రత లభించినట్లయ్యింది. ఈ బిల్లుతో ఇప్పుడు సామాజిక న్యాయం జరిగే ఓ ఆధునిక యుగంలోకి మనం ప్రవేశిస్తున్నాం. ప్రతి పౌరుడి గౌరవానికి ప్రాధాన్యం ఇవ్వడానికి మేం కట్టు-బడి ఉన్నాం.

మిగతా 2 లో..

## శ్రీరామనవమి శోభాయాత్రకు భారీ బందోబస్తు

**ప్రత్యేక చర్యలు తీసుకుంటున్న నగర పోలీసులు**

**సమన్వయ సమావేశంలో సీపీ వెల్లడి**

హైదరాబాద్,ఏప్రిల్ 4(సాక్ష్యం): నగరంలో నిర్వహించే శ్రీరామ నవమి శోభాయాత్ర సందర్భంగా పోలీసులు ప్రత్యేక చర్యలతో పాటు భారీ బందోబస్తు ఏర్పాట్లు చేశారు. నగరంలో నిర్వహించే శోభాయాత్రకు దేశ వ్యాప్తంగా గుర్తింపు ఉందని, శోభాయాత్రను శాంతియుతంగా, ప్రశాంతంగా నిర్వహించుకోవాలని నగర సీపీ సీవీ ఆనంద్ సూచించారు. శ్రీరామనవమి శోభా యాత్ర సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివిధ శాఖల అధికారులతో సీతారాంబాగ్‌లోని ద్రౌపది గార్డెన్‌లో నిర్వహించిన సమన్వయ సమావేశంలో సీపీ సీవీ ఆనంద్ పాల్గొని పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా సీపీ మాట్లాడుతూ.. శోభాయాత్ర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ

మిగతా 2 లో..



# ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నేతలతో కేసీఆర్ భేటీ

### రజతోత్సవ సభ ఏర్పాటు, కార్యక్రమాలపై దిశానిర్దేశం

హైదరాబాద్, ఏప్రిల4(సాక్ష్యం): హైదరాబాద్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల నేతలతో మాజీ సీఎం , బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ సమావేశం అయ్యారు. ఎర్రవల్లిలోని తన నివాసంలో బీఆర్‌ఎస్ నేతలతో ఆయన భేటీ అయ్యారు. రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిస్థితులు, పార్టీ రజతోత్సవ కార్యక్రమాలపై బీఆర్‌ఎస్ నేతలతో చర్చించారు. వరంగల్‌లో ఏర్పాటు చేయబోయే మహాసభకు సంబంధించి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు, కార్యకర్తలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయట్లేదని..హామీలు అమలు చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని నేతలకు కేసీఆర్ చెప్పినట్టు తెలుస్తోంది. ప్రభుత్వ వైఫల్యాలని ఎప్పటికప్పుడూ ఎంగడుతూ..ప్రజలకు అండగా ఉండాలని బీఆర్‌ఎస్ నేతలకు అధినేత కేసీఆర్ తెలిపినట్టు సమాచారం. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వ్యవహారంపై కూడా బీఆర్‌ఎస్ నేతలతో కేసీఆర్ చర్చించినట్టు తెలుస్తోంది. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సుప్రీంకోర్టు ఆదేశాలను బీఆర్‌ఎస్ నేతలు అధినేత కేసీఆర్‌కు దృష్టికి తీసుకెళ్లినట్టు సమాచారం. ఎమ్మెల్యేల అనర్హత అంశంపై కూడా బీఆర్‌ఎస్ నేతలతో కేసీఆర్ చర్చించినట్టు తెలుస్తోంది.

# సన్నబియ్యం పథకానికి అనూహ్య స్పందన



- రేషన్ షాపులకు సన్న బియ్యం రవాణా వేగవంతం చేయాలి
- 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం ఉచిత సరఫరా
- నూతన రేషన్ కార్డు దరఖాస్తుల స్ర్కూటిని వేగవంతం చేయాలి
- తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి

**సన్న బియ్యం సరఫరాపై మంత్రి ఉత్తమ్, సిఎస్ వీడియో కాన్ఫరెన్స్**

హైదరాబాద్,ఏప్రిల్ 4(సాక్ష్యం): సన్నబియ్యం పంపిణీ చరిత్రాత్మక నిర్ణయమని తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. పేదలను ఆదుకునేలా దీనిని ప్రవేశ పెట్టామని అన్నారు. ఏరాష్ట్రం కూడా ఇలాంటి నినర్ణయం తీసుకోలేదన్నారు. ఈ పథకానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తోందన్నారు. దాదాపు 80 శాతం మంది పేదలు లబ్ధి పొందనున్నట్లు- తెలిపారు. కలెక్టర్లు, ప్రజాప్రతినిధులతో శుక్రవారం మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

మిగతా 2 లో..

## బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా గౌతం రావు

హైదరాబాద్, ఏప్రిల4(సాక్ష్యం): హైదరాబాద్ స్థానిక సంస్థల కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థి పేరును పార్టీ అధిష్టానం శుక్రవారం ప్రకటించింది. ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్.గౌతం రావు పేరును ఖరారు చేసింది బీజేపీ హైకమాండ్. ఇక్కడ ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్సీ ఎం.ఎస్ ప్రభాకర్ పదవీకాలం మే 1తో ముగియనుంది.

మిగతా 2 లో..

# సంపాదకీయం

## ఆన్‌లైన్ జూదాలను అడ్డుకోలేరా !

జూదాలు ప్రాణాలు తీస్తున్నాయి. జూదమొక్కటే కాకుండా మద్యం, గంజాయి, డ్రగ్స్ వంటివన్నీ యువతను మత్తులో దింపుతున్నాయి. ఆ తరవాత అరాచక శక్తులుగా చేస్తున్నాయి. చివరకు ప్రాణాలు తీస్తున్నాయి. వందలాదిమంది యువత ఆన్‌లైన్ గేమ్‌లకు బలవుతున్నారు. అయినా కఠిన చర్యలు కానరావడం లేదు. విచ్చలవిడి స్వేచ్ఛ కూడా భయంలేకుండా చేస్తోంది.చట్టాలను గౌరవించడం లేదు. హత్యలు,ఆత్మహత్యలు సర్వసాధారణం అయ్యాయి. వీటిని అరికట్టేందుకు నిరంతర విధానాలు అవసరం. ప్రధానంగా బెట్టింగ్ యాప్‌లతో డబ్బుతో పాటు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. అరికట్టల్సిన పాలకులు చోద్యం చూస్తున్నారు. ముందుగా ఇంటర్‌నెట్ నుంచి ఇలాంటి యాప్‌లను నిషేధించే విషయంలో చర్యలు లేవు. యాప్స్, మద్యం, గుట్కా ప్రకటనలు నేటికీ వస్తున్నాయి. ప్రముఖ నటులు నటించిన ప్రకటనలు టీవీల్లో కోకొల్లలు. వీటిని తక్షణమే నిషేధించాలి. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లను పోర్న్ వీడియోలను నిలిపివేయాలి. గల్ఫ్, చైనా, కొరియా లాంటి దేశాల్లో ఇలాంటి వీడియోలు అస్సలు కనిపించవు. వాటిపై సంపూర్ణ నిషేధం ఉంది. మనం మాత్రం యథేచ్ఛగా ప్రోత్సహిస్తున్నాం. ఆన్‌లైన్ బెట్టింగులతో కాసినో యాప్స్ నుండి పోకర్, రౌలెట్, బ్లాక్ జాక్, జంగ్లీ, రమ్మీ వంటి వాటితో పాటు లాటరీ యాప్‌లు...ఇలా చెప్పుకుంటూ పోతే కోకొల్లలు. ఇవన్నీ ఎక్కడో విదేశాల నుండి నడిపిస్తున్నా మన దేశంలో మరింత ప్రభావం చూపిస్తున్నాయి. వీటి బారిన పడి యువత ప్రాణాలు తీసుకుంటున్నారు. డబ్బులు వస్తున్నాయి కదాని టీవీ ఛానళ్లు యథేచ్ఛగా ప్రసారం చేస్తున్నాయి. క్రికెట్ బెట్టింగ్ యాప్ మాయలో పడి జీవితం ఓ యువకుడు ఇంట్లో ఉన్నదంతా ఊడ్చేశాడు. అలాగే దానిని మానుకోలేక పోతున్నానని చెబుతూ రైలుకింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. దేశంలో ఇలాంటి ఆత్మహత్యలు నిత్యకృత్యంగా మారాయి. ఇటీవల హైదరాబాద్ మెట్రో రైల్లో ఓ బెట్టింగ్ యాప్‌ను అడ్వర్టైజ్ చేసినప్పుడు పెద్ద ఎత్తున వ్యతిరేకత రావడంతో తొలగించాల్సి వచ్చింది. ఈ బెట్టింగ్ యాప్‌లను సినీ, క్రీడా స్టార్లు ప్రమోట్ చేయడంతో ఈ మోజులో సామాన్యులు పడుతున్నారు. వీటికి తోడు గంజాయి, ఇతర మాదకద్రవ్యాల చెలామణీ విపరీతంగా పెరిగింది. పెద్ద పెద్ద సెలబ్రిటీలు, సినిమా స్టార్లు, రాజకీయ నాయకుల పిల్లలు దొరికిపోవడం చూస్తున్నాం. ఇలాంటివన్నీ తక్షణం నిషేధిస్తే తప్ప యువతను రక్షించుకోలేం. ఇక సంక్రాంతి వచ్చిందంటే చాలు....కోడి పందేలు పెద్దఎత్తున జరుగుతాయి. కోర్టులు వీటిని నిషేధించినా రాజకీయ నాయకులే దగ్గరుండి మరీ కోడిపందేలు ఆడించడం చూస్తున్నాం. దీంతో కోట్లాది రూపాయలు ఏటా చేతులు మారుతున్నాయి. కొందరు బికారులై రోడ్డున పడుతున్నారు. పేకాట స్థావరాలకు లెక్కలేదు. చాటుమాటుగా నేటికీ పేకాటను ఆడేస్తున్నారు.యువతతో పాటు స్కూల్ పిల్లలు సైతం వారి తల్లిదండ్రుల ఫోన్లలో ఈ యాప్‌లను డౌన్‌లోడ్ చేయడం, ఫోన్ నుండే యుపిఐ ల ద్వారా లక్షల్లో డబ్బులు పోగొట్టుకున్న ఘటనలు మన కళ్ల ముందే కనబడుతున్నాయి. నిర్దిష్టంగా లెక్కలు లేకపోయినా వీటి పర్యవసానంగా ఆత్మహత్యలు చేసుకున్నవారు, తమ ఆస్తులను అమ్ముకున్నవారు వేలల్లో ఉంటున్నారు. ఆర్థికంగా అనేక కుటుంబాలు చితికిపోయాయి. ఎన్నో కుటుంబాలు అనాథలయ్యాయి. పిల్లలను పోగొట్టుకున్న తల్లిదండ్రుల బాధలు వర్ణనాతీతం. వీటి కోసం హత్యలు కూడా జరిగినట్టు వార్తలు చూస్తున్నాం.. ఈ బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేస్తున్న సెలబ్రిటీలు, యూట్యూబర్లు తక్షణం స్పందించాలి. సమాజానికి చేటు చేస్తున్న ఇటువంటి యాప్‌ల ద్వారా డబ్బు సంపాదించాలన్న యావ నుంచి వారు బయటపడాలి. బెట్టింగ్ క్రీడలో వందల కోట్ల రూపాయలను కాజేసిన వారిపై ఇక్కడ కేసులు నమోదు కావడంతో దుబాయ్ లాంటి దేశాలకు పారిపోయినా ప్రభుత్వాలు కళ్లప్పగించి చూస్తున్నాయి. ఈ బెట్టింగ్ యాప్‌లపై 'పబ్లిక్ గేంబ్లింగ్ యాక్ట్ 1867' వచ్చినా, అనంతర కాలంలో వీటిపై నిర్ణయాధికారం ఆయా రాష్ట్రాలకు వదిలేయడంతో అడ్డుఅదుపూ లేకుండా పోయింది. ఈ బెట్టింగ్ ఆటల ప్రభావం మరింత పెరగడంతో 2023లో 174 యాప్‌లను నిషేధించినా ఇంకా అనేక యాప్‌లకు అనుమతులు ఉండడం, మరికొన్నిటిని విదేశాల నుండి నిర్వహిస్తుండటంతో ఈ జూదం మోజు మన దేశంలో కూడా తీవ్రంగా ఉంది.ఈ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లపై 28 శాతం జి.ఎస్.టి వసూలు చేస్తున్న మన ప్రభుత్వానికి ఏడాదికి 7 వేల కోట్లు ఆదాయం వస్తున్నది. వచ్చే ఏడాది 14 వేల కోట్లు జిఎస్‌టి వసూళ్ల టార్గెట్‌గా పెట్టుకున్నట్లు- కేంద్రం ప్రకటించింది. దీనిపై దండిగా ఆదాయం రావడంతో నిషేధంపై ప్రభుత్వం పెద్దగా శ్రద్ధ పెట్టడం లేదు. ప్రజలు ఊమయినా ఫరవాలేదు... మా ప్రభుత్వానికి ఆదాయం రావాలనే ధోరణి స్పష్టంగా కనిపిస్తోంది. సులభంగా ఆదాయం రావాలన్న మోజులో యువత ఉన్నట్లుగానే, ప్రభుత్వాలకు కూడా జిఎస్టీ ద్వారా ఆదాయం పెరిగితే చాలన్న విధంగా ఉంది. పన్నుల రూపంలో ఆదాయం వస్తుందంటే దేనినైనా ప్రమోట్ చేస్తామన్న రీతిలో ప్రభుత్వం తీరు ఉంది. వ్యభిచారంపై వందశాతం జిఎస్టీ వస్తుందంటే..అనుమతిస్తారా అన్నది ఆలోచించాలి. కేంద్రం తక్షణం ఇలాంటి దుర్మార్గపు యాప్‌లను నిషేధించాలి. వీటిపై తక్షణం నియంత్రణ విధించాలి. ఆన్‌లైన్ జూదానికి యువత బానిసలు అవుతుంటే ఉపేక్షించడం సరికాదు. సులువుగా డబ్బు సంపాదించేయాలనే యావతో యువత మోసపోతుంటే... అది ప్రమాదమని తెలిసి, తప్పు అని గ్రహించినా ప్రభుత్వాలు నిషేధించకుండా ప్రోత్సహించడం దారుణం కాక మరోటి కాదు. ఇది పెద్ద మాఫియాగా మారడం, హవాలా రూపంలో డబ్బును చలామణీ చేయడం, ఇవి ప్రభుత్వాలనే శాసించే స్థాయికి వెళ్లాయంటే దీని వెనుక ఉన్న సూత్రధారులు ఎంత బలమైనవారో ఊహించవచ్చు! అధికారంలో ఉన్న బిజెపి దేశభక్తి ఇలాంటి విషయాల్లో దూకుడుగా వ్యవహరించాలి. దేశాన్ని నిర్వీర్యం చేసే యాప్‌లను, ఆన్‌లైన్ మోసాలను అరికట్టాలి. యువత పెడదారి పడుతున్న వేళ కఠిన నిర్ణయాలకు పూనుకోవాలి.

# తెలంగాణలో మెరుగైన విద్యావ్యవస్థ

మొదటిపేజీ తరువాయి..

పలికారు.ప్రస్తుత విద్యా వ్యవస్థలో లోపాలు.. తీసుకురావల్సిన సంస్కరణలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్ రూమ్‌లో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. విద్యా రంగానికి తమ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత, ఉపాధ్యాయుల నియామకం, అమ్మ ఆదర్శ కమిటీలు, పుస్తకాలు, యూనిఫాంల పంపిణీతో పాటు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీల నిర్మాణాన్ని ముఖ్యమంత్రి వివరించారు. ప్రాథమిక దశలో అందే విద్యతోనే పునాది బలపడుతుందని.. ప్రాథమిక విద్యను బలోపేతం చేస్తే ఉన్నత చదువుల్లో విద్యార్థులు మరింత మెరుగ్గా రాణించగలరని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా ప్రాథమిక విద్య స్థాయిలో ఎలాంటి సంస్కరణలు అవసరమన్న అంశంపై చర్చించారు. జీవన ప్రమాణాలను పెంచే విధంగా విద్యావిధానం ఉండాలని అధికారులకు సూచించారు. భాషతోపాటు-, విద్యార్థుల్లో విషయ పరిజ్ఞానం పెరిగేలా ఈ పాలసీ ఉండాలన్నారు. ఉత్తమ విద్యా వ్యవస్థ కోసం ఎంత ఖర్చయినా కాంగ్రెస్ ప్రభుత్వం వెనకాడబోదన్నారు. అంగన్‌వాడీలు, ప్రాథమిక పాఠశాల స్థాయిలో తీసుకురావాల్సిన మార్పులపై సమాజంలోని వివిధ సంఘాలు, ప్రముఖులతో చర్చించి మెరుగైన విధాన పత్రం రూపొందించాలని సీఎం సూచించారు. వివిధ రాష్ట్రాల్లోని పర్యటనలు, ఆయా రాష్ట్రాలు, ఇతర దేశాల్లో ప్రాథమిక విద్యలో అనుసరిస్తున్న విధానాలను విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళీ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. 1960 దశకం నుంచి ప్రస్తుతం వరకు విద్యా వ్యవస్థలోని తీసుకువచ్చిన పలు సంస్కరణలు క్రమేణా విద్యార్థుల సృజనాత్మక శక్తి, ఆలోచనా ధోరణిని ఎలా హరించి వేశాయో ఫౌండేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జయప్రకాశ్ నారాయణ వివరించారు. విద్యా వ్యవస్థలో మార్పులకు పరీక్షల విధానం, పాఠశాలల్లో తనిఖీలు, జీవన నైపుణ్యాల పెంపునకు తీసుకోవాల్సిన చర్యలను ఆయన సూచించారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు కేశవరావు, శ్రీనివాసరాజు, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్ రాజ్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, ప్రాథమిక విద్యా శాఖ డైరెక్టర్ నరసింహారెడ్డి, విద్యా కమిషన్ సభ్యులు ప్రొఫెసర్ పి.ఎల్.విశ్వేశ్వర్‌రావు, చారకొండ వెంకటేష్, కె.జ్యోత్స్న శివారెడ్డి, పలు ఎన్జీవోల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న విశ్రాంత ఐఏఎస్ అధికారి జయప్రకాశ్ నారాయణ పలు కీలక సూచనలు చేశారు. విద్యా వ్యవస్థలో 1960 నుంచి చోటు- చేసుకున్న మార్పులు ఏవిధంగా నష్టం కలిగించాయో వివరించారు. బోధన ప్రమాణాలు ఏవిధంగా ఉండాలన్న దానిపై పలు సూచనలు చేశారు. ఆయనతోపాటు- సీనియర్ నేత కె.కేశవరావు కూడా కొన్ని సూచనలు చేశారు. వీటన్నింటిని క్రోడీకరిస్తూ ఆచరణయోగ్యమైన పాలసీని తయారు చేయాలని సీఎం విద్యాశాఖను ఆదేశించారు.

## రియల్ ఎస్టేట్ రంగానికి భారీ షాక్..

మొదటిపేజీ తరువాయి..

ఎందుకంటే నిర్మాణంలో కీలకమైన కాంక్రీట్ మిల్లర్లు సమ్మెకు దిగనున్నారు. ఎప్పుడు లేనిది ఈ రంగం వారు సమ్మెకు దిగుతుండడంతో రియల్ ఎస్టేట్ రంగానికి ఇది భారీ దెబ్బ. గ్రేటర్ హైదరాబాద్‌వ్యాప్తంగా ఉన్న కాంక్రీట్ మిల్లర్లు తమ సమస్యలు, డిమాండ్ల పరిష్కారం కోసం ఈనెల 5 నుంచి 12వ తేదీ వరకు సమ్మె చేపడుతున్నట్లు తెలంగాణ కాంక్రీట్ మిల్లర్ ఓనర్ అండ్ లేబర్ యూనియన్ ప్రకటించింది. రోజురోజుకు పెరుగుతున్న ధరలు ఆకాశాన్నంటుతుండగా.. కాంక్రీట్ మిల్లర్ల పని విషయంలో మాత్రం ధరలు భారీగా పడిపోతున్నాయని ఆ సంఘం ఆవేదన వ్యక్తం చేసింది. బిల్డర్లు కాంక్రీట్ మిల్లర్లను చిన్నచూపు చూస్తూ ధరల విషయంలో మీరు కాకపోతే ఇంకొకరు అంటూ తగ్గిస్తూ వస్తున్నారని ఆ సంఘం ఆరోపిస్తోంది. ఈ కారణంగా వారం పాటు సమ్మెకు వెళ్తున్నట్లు ప్రకటించింది. హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ కాంక్రీట్ మిల్లర్ ఓనర్ అండ్ లేబర్ యూనియన్ ఛైర్మన్ నాగరాజు, కన్వీనర్లు జీసం గోపాల్, రవి కుమార్ రెడ్డి, రేపల్లె కృష్ణ వాల్మీకి మాట్లాడారు. ఈ సందర్భంగా తమ సమస్యలను వివరించారు. కాంక్రీట్ మిల్లర్ల డిమాండ్ల సాధన కోసం ఉద్యమించడానికి సిద్ధమయ్యామని ప్రకటించారు. కాంక్రీట్ మిల్లర్ల విషయంలో ప్రభుత్వం పకడ్బందీగా నియమ నిబంధనలు రూపొందించాలని.. 5000 ఎస్ఎఫ్‌టీ ఉన్న పనులకు కచ్చితంగా తమ కాంక్రీట్ మిల్లర్లకే కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రమాదాల బారిన పడిన బాధిత కుటుంబాలకు ప్రభుత్వం రూ.10 లక్షల వరకు నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. ఈ డిమాండ్ల సాధన కోసం ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద నిరసన చేపడుతున్నట్లు కాంక్రీట్ మిల్లర్ల సంఘం తెలిపింది. నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దడానికి నిరంతరం కృషి చేస్తున్న కాంక్రీట్ మిల్లర్ల జీవితాలు మెరుగుపడేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వారం పాటు కాంక్రీట్ మిల్లర్లు సమ్మె చేపడుతుండడంతో నగరంలో భవన నిర్మాణ పనులపై ప్రభావం పడే అవకాశం ఉంది. నిర్మాణ పనుల్లో కాంక్రీట్ కీలకమైనది. అది లేనిది పనులు చేయలేని పరిస్థితి. వారం పాటు సమ్మె అంటే భవన నిర్మాణాలు ఆగిపోవాల్సిందే. కాంక్రీట్ మిల్లర్లు చెబుతున్న సమస్యలు కూడా వాస్తవమే కావడంతో ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని రియల్టర్లు, బిల్డర్లు కోరుతున్నారు.

## సన్నబియ్యం పథకానికి అనూహ్య స్పందన

మొదటిపేజీ తరువాయి..

సన్నబియ్యం పంపిణీపై సమీక్షించారు. లబ్ధిదారుల ఇళ్లల్లో ప్రజాప్రతినిధులు భోజనం చేయాలన్నారు. శ్రీరామనవమి రోజున భద్రాచలంలో ఓ లబ్ధిదారుడి ఇంట్లో సీఎం భోజనం చేయనున్నట్లు- తెలిపారు. పంపిణీలో అవకతవకలకు ఆస్కారం ఉండొద్దని, తేడా జరిగితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రజాప్రతినిధులంతా రేషన్ దుకాణాలను సందర్శించాలని కోరారు.



40 రూపాయలు పైగా కిలో బియ్యానికి వెచ్చించి ప్రజలకు ఉచితంగా దొడ్డు బియ్యం సరఫరా చేశామని, చాలా పెద్ద మొత్తంలో నిధులు ఖర్చు చేసి ప్రజలకు బియ్యం సరఫరా చేస్తున్నప్పటికీ 70 నుంచి 80 శాతం వరకు ఆ బియ్యాన్ని ప్రజలు తినేవారు కాదని, రీసైక్లింగ్ ద్వారా కోళ్ల ఫారాలకు, ఇతర అవసరాలకు తరలి వెళ్లేదని తెలిపారు. మన రాష్ట్రంలో అత్యధిక జనాభా దొడ్డు బియ్యం తినడం ఆపేసారని, దీనిని గమనించి రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం ఉచితంగా సరఫరా చేసే కార్యక్రమం చేపట్టామని అన్నారు. సన్న బియ్యం సరఫరా పంపిణీ విజయవంతం అవుతుందని, పేదలు, ప్రజలు సన్న బియ్యం సంతోషంతో స్వీకరిస్తున్నారని అన్నారు. రేషన్ షాపులకు సన్న బియ్యం సరఫరా రవాణా వేగవంతం చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. రవాణా కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించి సన్న బియ్యం రవాణాపై కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు.
13 వేల కోట్లు ఖర్చు చేసి 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని రేషన్ కార్డుదారులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా చూడాలని అన్నారు. ఈ సందర్భంగా సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, సన్న బియ్యం సరఫరా కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా విజయవంతంగా లాంచ్ చేయడం జరిగిందని, దీనికి కృషి చేసిన అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. సన్న బియ్యం పంపిణీ కారణంగా రేషన్ షాపుల వద్ద ఒకేసారి డిమాండ్ పెరిగి పోతున్నందున బియ్యం రవాణా వేగవంతం చేయాలని, రేషన్ షాపుల వద్ద అవసరమైన మేర బియ్యం అందుబాటులో పెట్టాలని అన్నారు. పేదల ఇంటికి సన్న బియ్యం సరఫరా అతి గొప్ప విజయమని అన్నారు. నూతన రేషన్ కార్డుల దరఖాస్తుల స్క్రూటిని వేగవంతం చేయాలని అన్నారు.

## సచివాలయంలో మంత్రుల కమిటీ భేటీ

మొదటిపేజీ తరువాయి..

వివాదంకు చెక్ పెట్టడంపై సర్కార్ దృష్టి సారించింది. ఈ క్రమంలోమ శుక్రవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో సీఎస్ శాంతి కుమారి, అటవీ,రెవెన్యూ, హెచ్ఎండిఏ సమావేశమయ్యారు. ఈ భేటీలో ప్రధానంగా కంచ గచ్చిబౌలి భూముల వివాదం భవిష్యత్ కార్యాచరణపై చర్చలు జరుపుతున్నారు. శనివారం నుంచి మంత్రుల కమిటీ జేఏసీలతో సంప్రదింపులు జరుపనుంది. ఈనెల 16 లోపు పూర్తి నివేదిక ఇవ్వాలని సీఎస్‌ను సుప్రీం కోర్టు కోరిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో నివేదిక కోసం సీఎస్ కసరత్తు మొదలుపెట్టారు. కాగా కంచ గచ్చిబౌలి భూముల విషయంలో తమ ఆదేశాలు అమలు చేయకపోతే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వ్యక్తిగతంగా బాధ్యులవుతారని, జైలుకు వెళతారని సుప్రీం కోర్టు తీవ్రంగా వ్యాఖ్యానించింది. అక్కడే చెరువు సమీపంలో తాత్కాలికంగా నిర్మించే జైలుకు వెళ్లాల్సి ఉంటుందని, దానినే కోరుకుంటే తాము చేసేదేమీ ఉండదని, ఎవరూ సహాయం చేయలేరని హెచ్చరించింది. ఇది తీవ్రమైన అంశమని, చట్టాన్ని మీ చేతుల్లోకి తీసుకోవద్దని హెచ్చరించింది. ప్రజా ప్రతినిధుల అనర్హత పిటిషన్లను విచారించడానికి సంసిద్ధమవుతున్న జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టీన్ జార్జి మాసిహ్ ధర్మాసనం దృష్టికి కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారాన్ని అమికస్ క్యూరీ, న్యాయవాది పరమేశ్వర్ గురువారం ఉదయం తీసుకెళ్లారు. దీనిని సుమోటోగా తీసుకుని అత్యవసరంగా విచారించాలని ప్రత్యేకంగా అభ్యర్థించారు. దానిని పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం.. వివాదాస్పద స్థలానికి స్వయంగా వెళ్లి.. పరిశీలించి.. మధ్యాహ్నం మూడున్నర గంటల్లోపు మధ్యంతర నివేదిక సమర్పించాలని హైకోర్టు రిజిస్ట్రార్ (జ్యుడీషియల్)ను ఆదేశించింది. అయితే, కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరుగుతోందని సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. దాంతో, హైకోర్టు విచారణపై తాము ఎలాంటి స్టే ఇవ్వడం లేదని స్పష్టం చేసిన ధర్మాసనం.. నివేదిక వచ్చిన తర్వాత దాని గురించి ఆలోచిద్దామంటూ బదులిచ్చింది. గడువులోపు నివేదిక అందడంతో గురువారం మధ్యాహ్నం విచారణ చేపట్టింది. తెలంగాణ ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది గౌరవ్ అగర్వాల్ వాదనలు వినిపించారు. "కంచ గచ్చిబౌలిలో పనులు జరుగుతున్న ప్రాంతం అటవీ శాఖ పరిధిలో లేదు. 30 ఏళ్లుగా ఆ భూమి వివాదంలోనే ఉంది. పిటిషనర్లు గూగుల్ చిత్రాల ఆధారంగా ఆరోపణలు చేస్తున్నారు. అది పారిశ్రామిక ప్రాంతం" అని నివేదించారు. ఆయన వాదనలతో విభేదించిన ధర్మాసనం.. అది అటవీ ప్రాంతమా? కాదా? అన్నది కాదని, అక్కడ చెట్ల నరికివేతకు అనుమతి తీసుకున్నారా? అని ప్రశ్నించింది. "హైకోర్టు రిజిస్ట్రార్ నివేదికలో తీవ్ర ఆందోళన కలిగించే విషయాలున్నాయి. భారీ ఎత్తున చెట్ల నరికివేత జరిగినట్టు, భారీ యంత్రాలను ఉపయోగించినట్టు తెలుస్తోంది. ఆ విధ్వంస కాండతో అక్కడి నెమళ్లు, జింకలు వేరే ప్రాంతానికి పారిపోయినట్టు చూపించే చిత్రాలను రిజిస్ట్రార్ తన నివేదికలో పొందుపరిచారు. అక్కడ ఒక చెరువు కూడా ఉన్నట్టుంది. రిజిస్ట్రార్ నివేదిక, చిత్రాల ప్రాథమిక పరిశీలన తర్వాత అక్కడ అడవి జంతువులు నివసించేందుకు అనువుగా ఉన్నట్టు అర్థమవుతోంది. అయినా.. అటవీ భూములను గుర్తించడానికి చట్టబద్ధమైన కమిటీని ఏర్పాటు చేయని పక్షంలో ఆయా రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు బాధ్యత వహించాల్సి ఉంటుందని న్యాయస్థానం మార్చి 4వ తేదీనే తన ఉత్తర్వుల్లో పేర్కొంది. అందుకనుగుణంగా తెలంగాణలోనూ అటవీ భూమి కోసం మార్చి 15న కమిటీని ఏర్పాటు చేసినట్టు తెలుస్తోంది. అక్కడింకా అటవీ భూములను గుర్తించే చట్టబద్ధమైన కసరత్తు ప్రారంభం కాకుండానే చెట్లను నరికివేయడంలో ఆంతర్యమేమిటి?" అంటూ జస్టిస్ బీఆర్ గవాయ్ ఆందోళన వ్యక్తం చేశారు. రెండు, మూడు రోజుల్లోనే వందెకరాల్లో చెట్ల నరికివేత ఎంతో తీవ్రమైన అంశమని వ్యాఖ్యానించారు. ఎవరు ఎంతటి స్థాయిలో ఉన్నా.. చట్టానికి అతీతులు కాదని వ్యాఖ్యానించారు. సుమోటోగా కేసు నమోదు చేయాలని ఆదేశించింది. ఆ మేరకు పిటిషన్ తయారు చేయాలని అమికస్ క్యూరీకి నిర్దేశించింది. మహారాష్ట్రలో చెట్ల నరికివేతపై దాఖలైన పిటిషన్‌పై ఇప్పటికీ విచారణ జరుగుతోందని స్పష్టం చేశారు.

## అమెరికన్ గోల్డ్‌కార్డు విడుదల

మొదటిపేజీ తరువాయి..

రద్దుచేసి దాదాపు 5 మిలియన్ డాలర్లు వెచ్చించే వారికి అందిస్తారు. అంటే ప్రపంచవ్యాప్తంగా ఉన్న అపర కుబేరులను తమ దేశాన్ని ఆకర్షించేందుకు ఈ కార్డును ప్రవేశపెట్టారు. వారు వచ్చి పెట్టుబడులు పెడితే ఇక్కడ స్థానికంగా ఉద్యోగాలు కూడా పెరుగుతాయని ట్రంప్ పేర్కొన్నారు. అయితే మన దేశీయ రూపాయిలో ఇది దాదాపు రూ.43 కోటకు పైగా ఉంటుంది. ఒక్కరోజులోనే 1000 కార్డులు కూడా విక్రయించినట్లు వాణిజ్య శాఖ మంత్రి హెూవార్డ్ లుట్నిక్ చెప్పారు. అంటే దీని ద్వారా అమెరికా దాదాపు 5 బిలియన్ డాలర్లు సేకరించింది. 5 మిలియన్ డాలర్లతో ఈ కార్డును సొంతం చేసుకోవచ్చని ఆయన చెప్పారు. అయితే దాన్ని మొదటగా ట్రంప్ కొనుక్కున్నారు. ఇలాంటి ప్రోగ్రాంలో వల్ల మోసాలు అక్రమ రవాణాలు అడ్డుకట్ట వేయవచ్చని ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. చట్టబద్ధంగా పెట్టుబడుదారులు శాశ్వత నివాసం కూడా కల్పించనున్నారు. 1990లో %జుదీ%5 వీసా విధానాన్ని అమెరికా తీసుకువచ్చింది. కొన్ని వేల మంది ఇన్వెస్టర్లు వీసాలను పొందారు. ఆ తర్వాత 2022లో కొన్ని మార్పులు చేశారు. తాజాగా డోనాల్డ్ ట్రంప్ %జుదీ%5 ఫైవ్ విధానాన్ని గోల్డ్ కార్డు ద్వారా మళ్లీ ప్రవేశపెట్టారు. ఇక ఈ ప్రెస్ మీటింగులో అమెరికన్ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఇదేంటో మీకు తెలుసా ?అని తన ఒక కార్డును చూపించాడు. అది చూపిస్తూ ఇది గోల్డ్ కార్డు.. ట్రంప్ కార్డు.. ఐదు మిలియన్లతో దీన్ని మీ సొంతం చేసుకోవచ్చు అని చెప్పారు. ఆ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.రానున్న రెండు వారాల్లో పూర్తిస్థాయిలో ఈ కార్డు అందుబాటులోకి రానుందని చెప్పారు. ఆయన సిగ్నేచర్ కూడా కార్డుపై ఉంటుంది. అయితే ఇటీవలే ట్రంప్ రెసిప్రోకల్ ట్యాక్స్ విధానం కూడా అమలు చేసిన సంగతి తెలిసిందే. ప్రపంచవ్యాప్తంగా ఉన్న వివిధ దేశాలపై సుంకాలను అధికంగా మోపారు. ఈ నేపథ్యంలో భారత్ పై 26 శాతం అధికంగా పన్ను విధించిన సంగతి తెలిసిందే.

## శ్రీరామనవమి శోభాయాత్రకు భారీ బందోబస్తు

మొదటిపేజీ తరువాయి..



సంఘటనలు జరుగకుండా 20 వేల మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేశామని తెలిపారు. యాత్రలో షీటీమ్స్, సీసీఎస్, టాస్క్‌ఫోర్స్ సిబ్బందితో పూర్తిస్థాయిలో నిఘా ఏర్పాటు చేశామన్నారు. శోభాయాత్రను డ్రోన్‌లు, సీసీ కెమెరాలతో కమాండ్ కంట్రోల్ రూము నుంచి పర్యవేక్షిస్తామని తెలిపారు. సీతారాంబాగ్ నుంచి హనుమాన్ వ్యాయామశాల వరకు కొనసాగుతున్న శ్రీరామ నవమి శోభ యాత్రలో విగ్రహాల ఎత్తు గురించి జాగ్రత్తలు తీసుకోవడంతోపాటు, ప్రశాంతంగా జరిగేలా పోలీసులకు సహకరించాలని కోరారు. యాత్రను మధ్యాహ్నం ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని, గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ముందస్తుగా ట్రయల్ రన్ చేపట్టాలని నిర్వాహకులకు సూచించారు. నిర్వాహకులు డ్రోన్లను వినియోగించేందుకు ముందస్తు అనుమతులు తీసుకోవాలన్నారు. పెద్ద శబ్దాలతో డీజే వినియోగించడం వల్ల ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతున్న దృష్ట్యా, సౌండ్ సిస్టం వినియోగించుకోవాలని నిర్వాహకులకు సీపీ సూచించారు. శోభా యాత్ర ప్రశాంతంగా ముగిసేలా వివిధ శాఖల అధికారులతో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జీహెచ్ఎంసీ అడిషనల్ కమిషనర్ మాట్లాడుతూ.. శోభా యాత్రలో ఇబ్బందులు తలెత్తకుండా రోడ్ల మరమ్మతు, లైటింగ్, వసతులు ఏర్పాటు- చేస్తున్నామని తెలిపారు. మంగళ్‌హాట్ నుంచి పురానాపూల్, జుమ్మేరాత్ బజార్, సిద్ధి అంబర్ బజార్, అఫ్జల్‌గంజ్, గౌలిగూడ, కోఠి, ఆంధ్రాబ్యాంక్ చౌరస్తా మీదుగా హనుమాన్ వ్యాయామశాల వరకు ఓపెన్ టాప్ జీప్‌లో ప్రయాణిస్తూ రూట్‌ను పరిశీలించారు. ఈసమన్వయ సమావేశంలో అడిషనల్ సీపీ విక్రం సింగ్ మాన్, జాయింట్ సీపీ ట్రాఫిక్ జోయల్ డేవిస్, డీసీపీలు, భాగ్యనగర్ శ్రీరామనవమి ఉత్సవ సమితి సభ్యులు, ఆర్ అండ్ బీ, విద్యుత్, అగ్నిమాపక శాఖ, ఆర్టీసీ, జలమండలి, ఆర్‌టీఏ, వైద్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

## వక్ఫ్ సవరణ బిల్లు ఆమోదం

మొదటిపేజీ తరువాయి..

ఇదే మార్గంలో పయనిస్తూ బలమైన, సమ్మిళిత భారత్‌ను కలిసి నిర్మిద్దామని ప్రధాని పిలుపునిచ్చారు. ప్రస్తుతం బిమ్‌స్టెక్ సదస్సు నిమిత్తం థాయ్‌లాండ్ పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ దీనిపై 'ఎక్స్' వేదికగా స్పందించారు. వక్ఫ్ సవరణ బిల్లు, ముసల్మాన్ వక్ఫ్ బిల్లుకు పార్లమెంట్ ఆమోదం తెలపడం ఓ చరిత్రాత్మక మలుపు అని పేర్కొన్నారు. సామాజిక,ఆర్థిక న్యాయం, పారదర్శకత, సమ్మిళిత వృద్ధి కోసం మన సమష్టి అన్వేషణలో ఓ కీలక ఘట్టం అని అభివర్ణించారు. ఇలాంటి చట్టాల బలోపేతం కోసం సహకరించిన కమిటీ సభ్యులు, చర్చల్లో పాల్గొన్న పార్లమెంట్ సభ్యులకు కృతజ్ఞతలుతెలిపారు. ఇందులో సవరణల కోసం పార్లమెంటరీ కమిటీకి తమ విలువైన సూచనలు పంపిన పౌరులకు ప్రత్యేక ధన్యవాదాలని ప్రధాని తన పోస్ట్‌లో పేర్కొన్నారు. సుదీర్ఘ చర్చ తర్వాత బుధవారం లోక్‌సభలో ఆమోదం పొందిన వక్ఫ్ బిల్లు, 'ముసల్మాన్ వక్ఫ్ (ఉపసంహార) బిల్లు'కు.. గురువారం రాజ్యసభ కూడా ఆమోదముద్ర వేసింది. ఇక, రాష్ట్రపతి సంతకం కోసం ఈ బిల్లులను ప్రభుత్వం పంపించనుంది. అక్కడ ఆమోదం పొందిన తర్వాత చట్టంగా మారనుంది. వక్ఫ్ బిల్లు పేరును...యూనిఫైడ్ వక్ఫ్ మేనేజ్‌మెంట్ ఎంపవర్‌మెంట్, ఎఫిషియెన్సీ అండ్ డెవలప్‌మెంట్ బిల్లుగా (ఉమీద్-యుఎంఈఈడీ)గా ప్రభుత్వం పేర్కొంది. కేంద్రం ప్రవేశపెట్టిన వక్ఫ్ సవరణ బిల్లును ముందునుంచీ కాంగ్రెస్ వ్యతిరేకిస్తోంది. ఇది రాజ్యాంగంపై దాడిగా అభివర్ణించింది. ఈ క్రమంలో పార్లమెంటులో బిల్లుకు ఆమోదం లభించిన క్రమంలో తాజాగా దీనిపై కాంగ్రెస్ పార్టీ కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ బిల్లును తాము సుప్రీంకోర్టులో సవాల్ చేస్తామని ఆ పార్టీ సీనియర్ నేత జైరాం రమేశ్ పేర్కొన్నారు. ఈమేరకు ఆయన ఎక్స్ వేదికగా ఓ పోస్టు పెట్టారు. ఇండియా కూటమి అతిత్వరలో వక్ఫ్ సవరణ బిల్లును సుప్రీం కోర్టులో సవాల్ చేయనుంది. భారత రాజ్యాంగంలోని సూత్రాలు, నిబంధనలపై దాడి చేస్తున్న మోదీ ప్రభుత్వాన్ని మేం ప్రతిఘటిస్తూనే ఉంటామని ఆయన పేర్కొన్నారు. ఈసందర్భంగా సీఏఏ, ఆర్టీఐ, ఎన్నికల నియమాలపై గతంలో అత్యున్నత న్యాయస్థానంలో సవాల్ చేసిన విషయాన్ని రమేశ్ గుర్తుచేశారు. ప్రస్తుతం అవి విచారణలో ఉన్నాయని తెలిపారు. ఈ బిల్లును అటు సోనియా, రాహుల్ గాంధీ తీవ్రంగా వ్యతిరేకించారు. ఇది మైనార్టీలకు ముఖ్యంగా ముస్లింలకు వ్యతిరేకమైనది వాదించారు. వక్ఫ్ సవరణ బిల్లుపై బుధవారం లోక్‌సభలో 14 గంటలకు పైగా చర్చ జరిగింది. విపక్షాల ఆరోపణలు, అధికారపక్షం కౌంటర్లతో సభ వాడీవేడిగా సాగింది. అనంతరం ఓటింగ్ పక్రియ నిర్వహించగా బిల్లుకు అనుకూలంగా 288 మంది, వ్యతిరేకంగా 232 మంది సభ్యులు ఓటు వేశారు. 56 ఓట్ల తేడాతో ప్రతిపక్షాల అభ్యంతరాలు వీగిపోయాయి. గురువారం ఈ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టగా.. అర్ధరాత్రి దాటే వరకూ దీనిపై విస్తృత చర్చ జరిగింది. అనంతరం జరిగిన ఓటింగ్‌లో ఈ బిల్లుకు అనుకూలంగా 128 మంది, వ్యతిరేకంగా 95 మంది సభ్యులు ఓటేశారు. ప్రతిపక్షాలు ప్రతిపాదించిన సవరణలు వీగిపోయాయి.

## బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా గౌతం రావు

మొదటిపేజీ తరువాయి..

దీంతో కొత్త ఎమ్మెల్సీ ఎన్నికకు ఏప్రిల్ 23న పోలింగ్ జరుగనుంది. హైదరాబాద్ స్థానిక సంస్థల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికకు మార్చి 24న కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. శుక్రవారం నామినేషన్ల స్వీకరణకు చివరి తేదీ. దీంతో బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా గౌతం రావు పేరును ఖరారు చేసింది హైకమాండ్. మరికాసేపట్లో గౌతం రావు నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఏప్రిల్ 7న నామినేషన్ల పరిశీలన ప్రక్రియ జరుగనుండగా.. ఏప్రిల్ 9 నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ. ఇక ఏప్రిల్ 23న పోలింగ్ జరుగనుంది. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారు. ఏప్రిల్ 25న ఫలితాలను ప్రకటించనున్నారు.

## నూతన డీలర్ షాపును ప్రారంభించిన ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్

మహబూబాబాద్ జిల్లాప్రతినిధి ఏప్రిల్ 04 సాక్ష్యం న్యూస్

బి ఆర్ ఎస్ నాయకులవి తప్పుడు మాటలు అన్నారు ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్. మరిపెడ మున్సిపాలిటీ ఎస్సీ కాలనీ లో నూతన డీలర్ షాపును అనంతరంసన్న బియ్యం పంపిణి పథకాన్ని





ప్రారంభించారు. ఈ సందర్బంగా డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పేద ప్రజల శ్రేయస్సు కొరకు పలు రకాల సంక్షేమ పథకాలు అమలు చేస్తుంది ఆ దిశలోనే పేదల కడుపు నింపటానికి ఒక్కొ సభ్యునికి 6 కేజీ ల సన్న బియ్యం ఇస్తుంది, నిరుద్యోగ యువత కొరకు 6 వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా 5 లక్షల మంది యువకులకు ఉపాధి కల్పించే విధంగా కృషి చేస్తుంది అన్నారు. రైతుల ఋణ మాఫీ కొరకు 21 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని గుర్తు చేశారు, త్వరలోనే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొరకు నిధులు విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు నూకల అభినవ్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ మరిపెడ మండల అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి మహబూబాబాద్ జిల్లా నాయకులు వంటి కొమ్ము యుగంధర్ రెడ్డి, ఎండీ ఆఫ్సర్,కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు షేక్ తాజుద్దీన్, ముదిరెడ్డి లక్ష్మారెడ్డి, వెర్మారెడ్డి వెంకట్ రెడ్డి, ముదిరెడ్డి నరేష్ రెడ్డి, షేక్ అఫ్జల్, భాషిపంగు రవికాంత్,కారంపూడి ఉపేందర్,అలువాలఉపేందర్, దేవరశెట్టి లక్ష్మీనారాయణ,దేవరశెట్టి కృష్ణమూర్తి, దేవరశెట్టి వెంకన్న, వీసారపు శ్రీపాల్ రెడ్డి, భాషిపంగు సైదులు,బోర గంగయ్య,గంధసిరి బిక్షపతి,జాటోత్ సురేష్,జేసీబీ పాషా,డీలర్ల సంఘం మండల అధ్యక్షులు అనంతగిరి వెంకన్న, ప్రధాన కార్యదర్శి గంధం భద్రయ్య, షేక్ అన్వర్, తదితరులు పాల్గొన్నారు.

## జనగామ జిల్లా యూవజన కాంగ్రెస్ సమీక్షా సమావేశం

జనగామ జిల్లా బ్యూరో, సాక్ష్యం న్యూస్:

జనగామ జిల్లా కేంద్రంలోని శుక్రవారం రోజున భ్రమరాంబ ఫంక్షన్ హాల్లో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బోనాసి క్రాంతికుమార్ గారి అధ్యక్షతన






జనగామ జిల్లా యువజన కాంగ్రెస్ ఇంచార్జులు భూపాల్ రెడ్డి మరియు కొమ్ము జోహార్ ముఖ్య అతిథులుగా జరిగిన యూత్ కాంగ్రెస్ సమావేశంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్, తొర్రూరు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్, దేవరుప్పుల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వెంకన్న, కోడకండ్ల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యాకన్న, పెద్ద వంగర మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు హరిక్రిష్ణ, జనగామ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అభిరామ్ నాయక్, వివిధ నియోజకవర్గాల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మరియు యువజన కాంగ్రెస్ మిత్రులు పాల్గొన్నారు.

## వరంగల్ సిజీహెచ్ ఎస్ వెల్‌నెస్ సెంటర్ లో వైద్య సిబ్బంది నియామకం చేపట్టాలి

ఎంపీ, డాక్టర్ కడియం కావ్య

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :

కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ అదనపు కార్యదర్శి రోలిసింగ్ ను డిల్లీలోని వారి కార్యాలయంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కలిశారు. ఈ సందర్భంగా ఇటీవలే వరంగల్‌కు సీజీహెచ్ ఎస్ వెల్‌నెస్ సెంటర్ మంజూరు



అయినప్పటికీ వైద్య అధికారులు మరియు పారామెడికల్ సిబ్బంది నియామకం చేపట్టకపోవడంతో సేవలు నిలిచిపోయాయని వివరించారు. సిజీహెచ్ ఎస్ వెల్‌నెస్ సెంటర్‌ను త్వరగా ప్రారంభించేందుకు వైద్య సిబ్బంది నియామకం చేపట్టాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య కోరారు. వరంగల్ పార్లమెంటరీ నియోజకవర్గంలో సుమారు 12,000 మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, పదవీ విరమణ పొందిన వారు సీజీహెచ్ ఎస్ వెల్‌నెస్ సెంటర్ లేకపోవడం వల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎంపీ డా. కడియం కావ్య వివరించారు. వృద్ధ పెన్షనర్‌లకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు , రోజువారీ వైద్య సహాయం వారికి అవసరం ఉందని తెలియజేశారు. ప్రస్తుతం వరంగల్ లో సీజీహెచ్ఎస్ కేంద్రం లేకపోవడంతో దాదాపు 350 కిలోమీటర్లకు పైగా ప్రయాణిస్తూ ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. త్వరితగతిన వరంగల్‌లో సిజీహెచ్ ఎస్ వెల్‌నెస్ సెంటర్ యొక్క సేవలు అందించేందుకు అవసరమైన వైద్య అధికారులు , పారామెడికల్ సిబ్బంది నియామకం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ అదనపు కార్యదర్శి రోలిసింగ్ సానుకూలంగా స్పందించినట్లు ఎంపీ డాక్టర్ కడియం కావ్య తెలిపారు.

# సన్న బియ్యం రవాణా, పంపిణీ వేగవంతం చేయాలి

-రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

సిద్దిపేట సాక్ష్యం న్యూస్ :

రేషన్ షాపులకు సన్న బియ్యం రవాణా,పంపిణీ వేగవంతం చేయాలని రా ష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్త మ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌర సరఫ రాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి సన్న బియ్యం సరఫరా పై రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమా రి లతో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడి యో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వ హించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సమీకృత జిల్లా కార్యాలయ సముదా యం నుండి జిల్లా కలెక్టర్ ఎం మను చౌదరి,జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్,డిసిఎస్ఓ తనూజ,డిసిఎస్ డి ఎం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లా డుతూ....కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి 40 రూపాయలు పైగా కిలో బియ్యానికి వెచ్చించి ప్రజలకు ఉచితం గా సరఫరా చేశామని,చాలా పెద్ద మొ త్తంలో నిధులు ఖర్చు చేసి ప్రజలకు బియ్యం సరఫరా చేస్తున్నప్పటికీ 70 నుంచి 80శాతం వరకు ఆ బియ్యాన్ని ప్రజలు తినేవారు కాదని,రీసైక్లింగ్ ద్వారా కోళ్ల ఫారాలకు,ఇతర అవసరా లకు తరలి వెళ్లేదని మంత్రి తెలిపారు. మన రాష్ట్రంలో అత్యధిక జనాభా దొడ్డు బియ్యం తినడం ఆపేసారని, దీనిని గమనించి రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం 84 శాతం జనాభాకు ఉచితంగా సరఫరా చేసే కార్యక్రమం చేపట్టామని అన్నారు.సన్న బియ్యం సరఫరా పంపిణీ విజయవంతం అవుతోందని, ప్రజలు సన్న బియ్యం సంతోషంతో స్వీకరిస్తున్నారని, 84 శాతం జనాభా ఆహార భద్రతకు సుస్థి రత ఏర్పడిందని అన్నారు.రేషన్ షాపులకు సన్న బియ్యం సరఫరా రవాణా వేగవంతం చేయాలని మంత్రి అధికారులకు




సూచించారు.రవాణా కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించి సన్న బియ్యం రవాణా పై కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. జిల్లా స్థాయిలో సైతం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు,ఎంపీలు ,ప్రజా ప్రతినిధు లు,కలెక్టర్లు,ఇతర ఉన్నతాధికారులు పేదలతో కలిసి ప్రభుత్వం సరఫరా చేస్తున్న సన్న బియ్యంతో భోజనం చేయాలని మంత్రి సూచించారు. 13 వేల కోట్లు ఖర్చు చేసి 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని రేషన్ కార్డుదారు లకు ఉచితంగా పంపిణీ చేస్తున్నా మని,ప్రభుత్వానికి మంచి పేరు వచ్చే లా చూడాలని అన్నారు. సి ఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ.. సన్న బియ్యం సరఫరా కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా విజయవంతంగా ప్రారంభించడం జరిగిందని,దీనికి కృషి చేసిన అధికారులకు,సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.సన్నబియ్యం పంపిణీ కారణంగా రేషన్ షాపుల వద్ద ఒకేసారి డిమాండ్ పెరిగి పోతున్నందు న బియ్యం రవాణా వేగవంతం చేయా లని,రేషన్ షాపుల వద్ద అవసరమైన మేర బియ్యం అందుబాటులో పెట్టా లని అన్నారు.సన్న రకం బియ్యం సర ఫరా పై ప్రభుత్వ చిత్తశుద్ధి చాటేలా ప్రచారం కల్పించాలని అన్నారు. పేదల ఇంటికి సన్న బియ్యం సరఫరా అతి గొప్ప విజయమని అన్నారు.నూతన రేషన్ కార్డుల దరఖాస్తుల స్క్రూటిని వేగవంతం చేయాలని అన్నారు.

# రాజ్యాంగాన్ని అవమానిస్తే మట్టిలో కలిసిపోతారు

**మహోన్నతమైన వ్యక్తిని అవమాన పరుస్తారా**

**సిద్ధిపేట పట్టణంలోని ఒకటవ వార్డు లో రాజ్యాంగ పరిరక్షణ కై పాదయాత్ర**

**సిద్ధిపేట నియోజకవర్గ ఇన్చార్జ్ పూజ లహరి కృష్ణ సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్ట ణ అధ్యక్షుడు అత్తు ఇమామ్**

సిద్ధిపేట సాక్ష్యం న్యూస్ :

భారత రాజ్యాంగాన్ని అవమానిస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వం త్వరలోనే మట్టి లో కలిసిపోతుందని సిద్దిపేట నియోజ కవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ సిద్ధిపే ట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు.సిద్దిపేటలో ఏఐసిసి ఆదేశాల మేరకు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ చేపట్టిన రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రను ఒకటవ వార్డ్ ఇంచార్జ్ మెరుగు రాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల తో సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సంద ర్భంగా నియోజవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ మాట్లాడు తూ భారతదేశానికి స్వాతంత్రం ఏర్పడ డంతో దేశ విదేశాలు తిరిగి అధ్యయ నం చేసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అం దరి బాగోగులు కోసం రాజ్యాంగాన్ని రచించారు అని అన్నారు. అలాంటి మహోన్నతమైన వ్యక్తి రాజ్యాంగంరాస్తే ఆ వ్యక్తిని అవమానించేలా కేంద్ర బిజె పి ప్రభుత్వం అవమానం చేస్తున్నది అని



అన్నారు. అధికార అహంతో రా జ్యాంగాన్ని కేంద్ర మోదీ ప్రభుత్వం అవ హేళన చేస్తున్నది అని అన్నారు. అధికా రం ఎప్పటికీ శాశ్వతం కాదని ప్రజలు త్వరలోనే మోదీ ప్రభుత్వాన్ని గద్దె దించుతారు అని అన్నారు. రాజ్యాంగా న్ని మనం అందరం కలిసి పరిరక్షించు కోకపోతే మన హక్కులు కూడా కేంద్ర ప్రభుత్వం హరించుకుపోతుంది అని అన్నారు. ప్రజలంతా మేల్కొని కేంద్ర ప్రభుత్వానికి సిగ్గు వచ్చేలా నిరసన తెలుపుదాం అని అన్నారు. ఆదాని అంబానీ లాంటి బడా బడా వ్యాపార స్తులకు మేలు కల్పించేందుకు రాజ్యాం గంలో మార్పు తెస్తున్నారు అని అన్నా రు. ఇకనైనా మోడీ చెంపలు వేసుకుని అన్ని వర్గాల వారికి క్షమాపణ చెప్పేలా అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మార్చకుండా తగిన బుద్ధి చెబుదాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బొ మ్మల యాదగిరి ముద్దం లక్ష్మి పయ్యా వుల ఎల్లం సాకి ఆనంద్ రియాజ్ మార్క సతీష్ గౌడ్ తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు పైండ్ల శ్రీనివాసు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 04 సాక్ష్యం న్యూస్:

భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చ



నిర్వహించిన మరిపెడ సమావేశంలో బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు పైండ్ల శ్రీనివాసు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రజలకు అనేక వాగ్దానాలు చేసింది. కామారెడ్డి డిక్లరేషన్ పేరిట బీసీలకు హామీలిచ్చింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రకటించింది. విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42% రిజర్వేషన్లు అమలు చేస్తామని చెప్పింది. కానీ, ఇవన్నీ కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం ఇచ్చిన హామీలే. తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా బీసీలు ఉన్నారు. దాదాపు 1.65 కోట్ల మంది బీసీలకు సంబంధించిన అనేక హామీలు కాంగ్రెస్ ఇచ్చింది. గత 10 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనపై విసిగిపోయిన ప్రజలు రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీపై నమ్మకంతో ఓటేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు పూర్తి చేసుకుంది. కానీ, బీసీలకు హామీల విషయంలో ఏదీ చేయలేదు. గతంలో 50 శాతం ఉన్న బీసీలకు గాను 12 శాతం రిజర్వేషన్లు ఉంటే.. అందులో 10 శాతం ముస్లింలను చేర్చారు. ఇప్పుడు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం అందులో ఎంఐఎం నాయకులకు మేలు చేయాలని చేస్తోంది. ఇదే రేవంత్ ప్రభుత్వం కుట్ర. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలకు ఐపీ పెట్టారు. ప్రజలను అనేక హామీలతో ఓట్లు గుంజుకొని అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో అప్పుపుట్టడం లేదని మోసం చేస్తున్నారు. రానున్న ఎన్నికల్లో రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా తీర్పునివ్వడం ఖాయం. 42% రిజర్వేషన్లు అమలైతే దాదాపు 23,000 మంది బీసీలు ప్రజాప్రతినిధులుగా ఎన్నికయ్యే అవకాశం ఉంది. కానీ, రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తూ, కేంద్రంపై నెపం నెట్టేందుకు ప్రయత్నిస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే చెరువుల పరిరక్షణ, హైడ్రా పేరుతో ఇండ్లు కూలగొట్టడం, మూసీ సుందరీకరణ పేరుతో కాలం గడిపి, ప్రజలను ఇబ్బందిపెట్టారు. ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పేరుతో కాలయాపన చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ కోటి 65 లక్షల మంది బీసీలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడంతో తీవ్రంగా నష్టపోయి ఆగ్రహంతో ఉన్నారు. కేంద్రానికి బిల్లు తీర్మానం పంపకుండానే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి అవకాశం ఉంది. రాష్ట్రంలో రిజర్వేషన్లు శాస్త్రీయంగా ఉంటే కోర్టు కూడా అంగీకరిస్తుంది. కాని, బీసీల పట్ల ఎలాంటి చిత్తశుద్ధి లేకుండా రిజర్వేషన్ల పేరుతో మభ్యపెడుతున్నారు. అని అన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గంగాధర జనార్ధన్ ,జిల్లా ఉపాధ్యక్షులు పులి శ్రీనివాస్లు గౌడ్ ,జక్కుల నాగరాజు వెన్ను సాగర్ గారు బొమ్మన పల్లి నాగరాజు తది తరులు పాల్గొన్నారు

## శాంతి యుత నిరసన ధర్నా గోడ ప్రతి ఆవిష్కరణ

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 04 సాక్ష్యం న్యూస్

లంబాడీల ఐక్యవేదిక మరిపెడ మండలం ఇన్చార్జి గూగులోతు దేవేందర్ నాయక్ ఆధ్వర్యంలో లంబాడీల ఐక్య వేదిక మరిపెడ మండల కార్యాలయం లో శాంతి యుత నిరసన ర్యాలీ మరియు శాంతి యుత నిరసన ధర్నా యొక్క గోడ ప్రతి ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డోర్నకల్ నియోజకవర్గ లంబాడీల ఐక్య వేదిక ఇంచార్జ్ ప్రవీణ్ నాయక్ ముఖ్య అతిథి గా హాజరయ్యారు లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ ఆదేశాల మేరకు రాష్ట్ర ముఖ్య సమన్వయకర్త జాదవ్ రమేష్ నాయక్ సూచనల మేరకు ఏప్రిల్ నెల ఆరవ తారీకు న తలపెట్టిన శాంతియుత నిరసన ర్యాలీ మరియు శాంతియుత నిరసన ధర్నా కు లంబాడీ సంఘాల ప్రతినిధులు కచ్చితంగా ప్రతి ఒక్కరు హాజరవ్వాలని కోరడం జరిగింది . మన అందరికీ తెలిసిన విధంగా మాకుల భావసింగ్ బావ క్షేత్రంలో వెంకటేశ్వర స్వామి పేరు మీద పూజలు జరుగుతున్నాయి దాని పక్కనే దండి మ్యారామ యాడీ పేరు మీద ఆదివాసి గిరిజన లంబాడీలు తమ యొక్క మొక్కలను యాట పోతుల రూపంలో కోళ్ల రూపంలో చెల్లించుకుంటా ఉంటారు అతి పురాతనమైన దండి మ్యారామ యాడీ గుడిని పెద్దగా కట్టిన పిమ్మట అట్టి దేవాలయంలో జగజ్జనని దండి మ్యారామ యాడీ పేరు మీద లేదా జగజ్జనని మ్యారామ యాడీ లేదా



జగజ్జనని జగదాంబ మాత పేరు మీద విగ్రహావిష్కరణ జరగాల్సి ఉండగా ఆదివాసి గిరిజన లంబాడీలను కించపరిచే విధంగా సభ్య సమాజం ముందు లంబాడీలను అవమానించి మారెమ్మగా కొత్త విగ్రహాన్ని ప్రతిష్ట కు పూనుకున్న కారకులను వెంటనే విధుల నుండి తొలగించాలని అలాగే 40 లక్షల ఆదివాసి గిరిజన లంబాడీల మనోభావాలను కించపరిచిన సదరు వ్యక్తులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని అలాగే విగ్రహ ప్రతిష్ట కేవలం జగజ్జనని దండి మారాయా యాడీ పేరు మీద లేదా జగజ్జనని మ్యారామ యాడీ పేరు మీద లేదా జగజ్జనని జగదంబ మాత పేరు మీద విగ్రహా ప్రతిష్ట కార్యక్రమం చేయాలని కోరడం జరిగినది లేనియెడల అట్టి విగ్రహా ప్రతిష్ట కార్యక్రమాన్ని అడ్డుకుంటాని లంబాడీల ఐక్య వేదిక ద్వారా హెచ్చరిస్తున్నామని తెలిపారు. దీనికి సంబంధించి జిల్లాలో ఉన్న లంబాడీ కుల సంఘాల నాయకులు అందరిని సంప్రదించడం జరిగిందని అన్ని కుల సంఘాల నాయకులు వస్తామని మాటివ్వడం జరిగిందని తెలియజేశారు. ఇప్పటివరకు మద్దతు తెలిపిన సంఘాలలో ముఖ్యంగా గోర్ సభ, లంబాడి హక్కుల పోరాట సమితి, లంబాడి హక్కుల పోరాట సంఘం అలాగే టెస్టా ఉద్యోగ సంఘం మరియు సేవాలాల్ సేన నాయకులు మద్దతు తెలిపారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మరిపెడ మండల సెక్రెటరీ మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## పరికిపండ్లకు ఘన స్వాగతం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 4 సాక్ష్యం న్యూస్:

తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో బీసీల బిల్లు ప్రవేశపెట్టి ఆమోదం పొందిన సందర్భంలో అదే బిల్లును పార్లమెంటులో 9 వ షెడ్యూల్ లో చేర్చడానికిబిల్లు పెట్టి ఆమోదింప చేయాలని డిమాండ్ తో 18 బీసీ సంఘాల ఆధ్వర్యంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద చేపట్టిన బీసీ మహాధర్నాలో పాల్గొని, నిరంతరం బీసీల కోసం పనిచేస్తూ ప్రధానమంత్రి జనగణనలో కులగనన చేపట్టాలని కోటి ఉత్తరాల కార్యక్రమా న్ని మొదలుపెట్టి ఇప్పటికే 8 రాష్ట్రాలు పర్యటించి వచ్చిన ప్రముఖ సామాజికవేత్త డాక్టర్: పరికిపండ్ల అశోక్ ను మానుకోట బీ.సీ. పొలిటికల్ ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సీనియర్ అడ్వకేట్ కొండబత్తుల యాదగిరి ఆధ్వర్యంలో జరిగిన ఈ స్వాగత కార్యక్రమంలో పార్థసారథి, ఉమా, సహజ, ఉప్పలయ్య, రామ్ నాయక్, ఈశ్వర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




## చలివేంద్రం ఏర్పాటు

సాక్ష్యం, పాపన్నపేట,ఏప్రిల్ 4:

పాపన్నపేట తహసీల్దార్ కార్యాలయ ముందు శుక్రవారం గ్రామపంచాయతీ ద్వారా,చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ సతీష్ కు మార్, ఆర్ ఐ శరత్ కుమార్, ఆర్ ఐ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి నయీమ్,గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



**యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్** (CIN: L65110GJ1993PLC020769)
స్ట్రక్చర్డ్ అసెట్స్ గ్రూప్, కార్పొరేట్ ఆఫీస్, "యాక్సిస్ హౌస్", సి-2, 7వ అంతస్తు, వాడియా ఇంటర్నేషనల్ సెంటర్, పాండురంగ్ బుద్కర్ మార్గ్, వర్లి, ముంబై - 400025.
మొబైల్:.- +91-9776685888, www.axisbank.com

**చరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు నోటీసు**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 6 (2) నిబంధనతో చదవబడినఅండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002కింద చరాస్తులు/ఆస్తి అమ్మకానికి ఇ-వేలం అమ్మకపు నోటీసు.

ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత గ్యారంటర్(లు)/తనఖాదారు(లు)/యజమాని(లు)లకు అంటే **శ్రీ చావ సురేష్ బాబు, శ్రీమతి పి.చంద్రకళ, శ్రీ. విజేందర్ రెడ్డి, జి. హరిహర రావు, ఎస్. సురేంద్ర, ఎస్. పాపయ్య, రవి కైలాస్ బిల్డర్స్ ప్రైవేట్ లిమిటెడ్, గ్రాండ్యూర్ పవర్ ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్, బడావో హైడ్రో పవర్ ప్రైవేట్ లిమిటెడ్, పారా హైడ్రో పవర్ ప్రైవేట్ లిమిటెడ్, రెబ్బీ హైడ్రో పవర్ ప్రైవేట్ లిమిటెడ్, కోస్టల్ ట్రాన్స్‌నేషనల్ వెంచర్ లిమిటెడ్ మరియు M/s. కోస్టల్ ప్రాజెక్ట్స్ లిమిటెడ్** క్రింద వివరించిన చరాస్తులు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ అంటే సెక్యూర్డ్ క్రెడిటర్ కు హైపోథెకేటెడ్/ చార్జ్ చేయడం జరిగింది. దీనిని **22.04.2025**న **"ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలా", "ఉన్నది ఉన్నట్లుగా"** మరియు **"ఏదయితే ఉందో అది"** మరియు **"నో రికోర్స్ బేస్"** వాటిపై విక్రయించబడతాయి. **07.09.2018 నాటికి రూ. 650,96,55,537/- (రూపాయలు ఆరు వందల యాభై కోట్ల తొంభై ఆరు లక్షల యాభై ఐదు వేల ఐదు వందల ముప్పై ఏడు మాత్రమే)** రికవరీకి మరియు **08.09.2018 నుండి** యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ కు చెల్లించాల్సిన కాంట్రాక్టు రేటు ప్రకారం అంటే పైన పేర్కొన్న రుణగ్రహీత/ గ్యారెంటర్(లు)/ తనఖాదారు(లు)/యజమాని(లు) నుండి సెక్యూర్డ్ క్రెడిటర్ కు చెల్లించాల్సిన కాంట్రాక్టు రేటు ప్రకారం అమ్మడం జరుగుతుంది. రిజర్వ్ ధర ఇలా ఉంటుంది:

| క్ర. సం. | ప్రాపర్టీ వివరాలు | రిజర్వ్ ధర | ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (ఇఎండి) |
|---|---|---|---|
| 1 | **రెండు టన్నెల్ బోరింగ్ యంత్రాల సంఖ్య (2 TBMలు)** BMRCL **పీన్యా డిపో, పీన్యా, బెంగళూరులో-560058, కర్ణాటకలో ఉంచబడింది. సైట్ యొక్క** Google **కోఆర్డినేట్స్:** Latitude: **13.040859** North, Longitude: 77.535964 East. | 11,0200,000 | 1,10,20,000 |

అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి https://www.axisbank.com/auction-notices మరియు/లేదా https://axisbank.auctiontiger.net లో అందించిన లింక్‌ను చూడండి.

**తేది - 05-04-2025, ప్రదేశం- ముంబై**
**సం/- అధీకృత అధికారి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్**

## సన్న బియ్యం పంపిణీ

సాక్ష్యం, వలిగొండ యాదాద్రి జిల్లా
ఆరూర్ గ్రామంలో ఈరోజు డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి చేతుల మీదుగా జరిగింది వారు మాట్లాడుతూ ప్రతి పేదవాడు సన్న బియ్యంవాడుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి గారు ఈ పథకాన్ని ఏర్పాటు



చేశాడు పేదల సంక్షేమ పార్టీ కాంగ్రెస్ అని అన్నాడు . కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జినుకలదానయ్య అరూరు పాల సొసైటీ చైర్మన్ రెబ్బస్ సత్యనారాయణ సింగిల్ విండో డైరెక్టర్ఆవుల స్వామి మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి సిపిఐ వలిగొండ మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య మాజీ సర్పంచ్ చెమ్మయ్య గౌడ సంఘం అధ్యక్షులు కళ్లెం బాల శంకర్ తుమ్మల సంతోష్ కుమార్ మత్స్యగిరి గుట్ట డైరెక్టర్ బండి రవికుమార్ సింగల్ విండోఆవుల స్వామి గడ్డల నరసింహ ఆవుల అంజయ్య జినుకలఉదేశ్గడ్డల కొమురయ్య ఎలిమినేటి పెంటయ్య పూడూరుమల్లేశం మరియు మహిళలు పాల్గొన్నారు

## రాజీవ్ యువ వికాసం

నేరేడుగోమ్ము, ఏప్రిల్ 4 (సాక్ష్యం):



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రాజీవ్ యువ వికాసం స్కీం యువతి యువకులు ఉపయోగించుకోవాలని ఎంపీడీవో ప్రవీణ్ శ్రీధర్ కోరారు. ప్రభుత్వం ఈ స్కీం ని 14 తారీకు వరకు పొడిగించింది కనుక యువతీ యువకులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో. కంప్యూటర్ ఆపరేటర్ శ్రీను. శ్రీకాంత్. రాంబాబు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్యను అందించడమే కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల లక్ష్యం

కళాశాల ఛైర్మన్ డా.నీలా సత్యనారాయణ

కోదాడ ఏప్రిల్ 4 ( సాక్ష్యం)
గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడుకున్న నాణ్యమైన సాంకేతిక విద్యను అందించటమే కోదాడ కిట్స్ మహిళా







ఇంజనీరింగ్ కళాశాల లక్ష్యమని కళాశాల చైర్మన్ డాక్టర్ నీలా సత్యనారాయణ అన్నారు. కళాశాలలో బీటెక్ ప్రథమ సంవత్సర విద్యార్థులకు,ద్వితీయ సంవత్సర విద్యార్థినిలు స్వాగతోత్సవ వేడుకలు నిర్వహించారు. కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థికి ఉద్యోగం ఉపాధి కల్పించే విధంగా విద్యను అందించడమే కళాశాల ధ్యేయమన్నారు. కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ సిహెచ్ నాగార్జున రావు, హెచ్ ఓడీ లు ఎన్ రమేష్, నరేష్ రెడ్డి, స్రవంతి, జనార్ధన్, శివాజీ, ఎజాజ్ పాల్గొన్నారు.

### బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకులు అందజేత

కోదాడ ఏప్రిల్ 4 (సాక్ష్యం)
పందిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కోదాడ మండలం కూచిపూడి గ్రామానికి చెందిన మాదాసు మహిమ కు గతంలో బ్రెయిన్ సర్జరీ అయ్యి కుటుంబం ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలుసుకున్న పందిరి ఫౌండేషన్ గౌరవ సలహాదారు యస్ యస్ రావు స్పందించి, దాత విశ్రాంత ఉపాధ్యాయుడు వల్లూరి హనుమంతరావు సహకారం తో శుక్రవారం నాడు కోదాడ లోని శ్రీ లక్ష్మీ వాసు సూపర్ మార్కెట్లో మహిమ తల్లి బేబీకి నిత్యావసరాలు,పండ్లు అందజేశారు. భవిష్యత్తులో బేబీ కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. నాగమణి, కుమారి లు పాల్గొన్నారు.



# దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు: వేముల వీరేశం

### రైతు పండించిన పంట చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం
### చిట్యాల మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభం

చిట్యాల ఏప్రిల్04(సాక్ష్యం)
చిట్యాల మండలంలోని వట్టిమర్తి, చిట్యాల పట్టణ కేంద్రంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో అమ్ముకొని మద్దతు ధర పొందాలని తెలిపారు. ప్రభుత్వం ఏ గ్రేడ్ రకం ధాన్యానికి రూ .2320 లు చెల్లిస్తుందని సన్న రకం వడ్లకి అదనంగా 500 రూపాయల బోనస్ కూడా అందిస్తుందని గుర్తు చేశారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన ధాన్యాన్ని ప్రభుత్వం సూచించిన ప్రకారం తేమ శాతాన్ని చూసి వెంట వెంటనే మిల్లులకు తరలించి రైతుల ఖాతాల్లో డబ్బులు పడేలా చూడాలని అలాగే కొనుగోలు కేంద్రాలకు వస్తున్న ధాన్యం, ఇంకా రావాల్సిన ధాన్యం ఎంత అనే వివరాలను ప్రత్యేక రిజిస్టర్లో నమోదు చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం చిట్యాల మండలంలోని



నేరడ,ఉరుమడ్ల, ఎలికట్టే గ్రామాలలో పిఎసిఎస్ చైర్మన్ సుంకరి మల్లేష్ గౌడ్, ఏఎంసీ చైర్మన్ నర్రా వినోదం మోహన్ రెడ్డి లు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమాలలో ఎమ్మార్వో జీ కృష్ణ నాయక్, ఎంపీడీవో ఎస్పీ జయలక్ష్మి, కో-ఆపరేటివ్ సొసైటీ ల పర్యవేక్షణ అధికారి రేణుక, వెలిమినేడు పిఎసిఎస్ చైర్మన్ ఏనుగు రఘు మా రెడ్డి,ఏవో గిరిబాబు, ఎ ఎంసీ మేనేజర్ జానయ్య మాజీ ఏఎంసి చైర్మన్ కాటం వెంకటేశం, మండల కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మీ నరసింహ,



దుబ్బాక రజనీకాంత్ రెడ్డి, ఎలికట్టే పాల సంఘం చైర్మన్ గుత్తా యాదగిరి రెడ్డి,ఏఎంసి డైరెక్టర్ కోనేటి యాదగిరి, ఎద్దుల పూరి కృష్ణ,అద్దెల లింగారెడ్డి,ఏర్పుల పరమేష్, బొబ్బలి రాంరెడ్డి, పల్లపు బుద్ధుడు, కోనేటి కృష్ణ, బట్టు ఐలేష్,నర్ర వేణు రెడ్డి, కొసనం అశోక్, ఇమ్రాన్, నూతి సైదులు, జిట్టా బిక్షం, వడ్డేపల్లి చైతన్య, మిర్యాల వెంకన్న, లడే రాములు, ఏ ఈ ఓ లు మనీషా, శశాంక, పిఎసిఎస్ సెక్రటరీలు వివిధ హోదాలలో ఉన్న నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కెఆర్ఆర్ డిగ్రీ కళాశాలను మినీ యూనివర్సిటీగా తీర్చిదిద్దేందుకు కృషి: ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

కోదాడ మార్చి 4 (సాక్ష్యం)
కోదాడ కె ఆర్ ఆర్ అటానమస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలను మినీ యూనివర్సిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. శుక్రవారం కె ఆర్ ఆర్ ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళాశాల వార్షికోత్సవం (స్పోర్ట్స్ డే) నిర్వహించిన సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కొండపల్లి రాఘవమ్మ రంగారావు కోదాడ ప్రాంత విద్యాభివృద్ధి కోసం 55 ఎకరాలు దానం ఇవ్వడం ఎంతో గొప్ప విషయమని అన్నారు. వారి ఆశయం కలలు నెరవేర్చే విధంగా కేఆర్ ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళాశాల అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవుతామని పిలుపునిచ్చారు. విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించే కొత్త కోర్సులు పీజీ కోర్సులు మంజూరు చేయడంతో పాటు కళాశాల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయించేందుకు కృషి చేస్తానన్నారు. అనంతరం వివిధ సబ్జెక్టులలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బంగారు పతకాలు, క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. రిటైర్డ్ ప్రిన్సిపల్స్ డాక్టర్ అందే సత్యం, అరవపల్లి శంకర్, మంత్రి ప్రగడ శ్రీధర్, మెరిట్ స్కాలర్షిప్ కమిటీ కన్వీనర్ రిటైర్డ్ హెచ్ఎం ఎం రామారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ యాకోబ్, వి.వి.రెడ్డి, జి సైదులు, రఫీ, వెంకట్ రెడ్డి,పల్లపాటి సైదులు, టి.






తిరుపతమ్మ, వైస్ చైర్మన్.. అధ్యాపక బృందం బి. సైదిరెడ్డి, డాక్టర్ నిర్మల కుమారి, శ్రీలత, నాగిరెడ్డి, ఫ్రాన్సిస్ రాజు,కే సైదులు, ఆకుల రాజు, సైదమ్మ, సుమలత, జి ఎల్ ఎన్ రెడ్డి, విజయకర్ పాల్గొన్నారు.

## కిమ్స్ ఆసుపత్రిలో క్షయ వ్యాధి పరికరం ప్రారంభించిన డాకళ్యాణ్ చక్రవర్తి

**ట్రునాట్ టెస్టింగ్ పరికరం ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు వ్యాధి నిర్ధారించడంలో కీలక పాత్ర**
**ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతున్న వారికి ఈ పరికరం వరం లాంటిది**

నార్కట్ పల్లి ఏప్రిల్04(సాక్ష్యం):
క్షయ వ్యాధి నిర్ధారణలో జాప్యం తగదు అని డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి అన్నారు.



నార్కట్ పల్లి కామినేని ఆసుపత్రిలో టీబీ వ్యాధి నిర్ధారణ వేగవంతంగా నిర్ధారించే ఖచ్చితమైన ఫలితాల కోసం ఉపయోగించే ప్రాథమిక ట్రునాట్ టెస్టింగ్ పరికరం ప్రారంభించిన డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి అనంతరం మాట్లాడుతూ క్షయ వ్యాధి ఒక ప్రమాదకరమైన అంటూ వ్యాధి నిర్ధారణలో జాప్యం ఉంటే వ్యాధి తీవ్రత పెరగడమే కాకుండా ఇతరులకు కూడా వ్యాపించే ప్రమాదం ఉఒటుందని ఈ తరహా ఆధునిక పరికరాల గ్రామీణ ప్రాంత ప్రజలకు సమయానుకూలంగా చికిత్స అందేలా చేయడంలో కీలకపాత్ర పోషిస్తాయని అన్నారు. కామినేని మెడికల్ కళాశాల సూపర్డేనటెడ్ డాక్టర్ పి వి రామ్మోహన్ మాట్లాడుతూ ట్రునాట్ పరికరం ఏర్పాటు నార్కట్పల్లి మండలం తో పాటు పరిసర ప్రాంతాల్లో నివసించే ప్రజలకు తక్కువ సమయంలో క్షయ వ్యాధి నిర్ధారణ జరిగే అవకాశం లభిస్తుంది ముఖ్యంగా ఊపిరితిత్తుల వ్యాధులతో బాధపడుతున్న వారికి ఇది



వరం వంటి పరిష్కారం అవుతుందని వివరించారు. డాక్టర్ నమియుద్దీన్ మాట్లాడుతూ ఈ పరికరం ద్వారా కొన్ని గంటల వ్యవధిలో కచ్చితంగా టీబి నిర్ధారణ సాధ్యమవుతుందని సాధారణ టెస్టులతో పోలిస్తే ఇది వేగంగా విశ్వసనీయంగా పనిచేస్తుందని దీంతో త్వరిత నిర్ణయాలు తీసుకొని చికిత్స ప్రారంభించడానికి అవకాశం ఉఒటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ టీబి డా.రవిప్రసాద్ ప్రపంచ ఆరోగ్య సంస్థ కన్సల్టెంట్ కామినేని మెడికల్ కళాశాల పల్మనాలజీ, మైక్రో బయాలజీ, కమ్యూనిటీ మెడిసిన్ విభాగాల అధిపతులు మెడికల్ సిబ్బంది అజయ్, సైదులు,అంజన్,నవనీత తదితరులు పాల్గొన్నారు.

## ఎక్స్ ప్లోరా ఒలంపియాడ్ లో కృష్ణవేణి విద్యార్థుల ప్రతిభ

చిట్యాల ఏప్రిల్ 04(సాక్ష్యం):




చిట్యాల పట్టణంలోని కృష్ణవేణి పాఠశాల విద్యార్థులు ఎక్స్ ప్లోరా ఒలంపియాడ్ 2024 25 గాను విజేతలుగా పి దీక్షిత,పి హాసిని,వీ రిషిక నిలిచారు.శుక్రవారం నాడు రవీంద్రభారతిలో జరిగిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో మాజీ సిబిఐ జాయింట్ డైరెక్టర్ వివి లక్ష్మీనారాయణ,సంఘాని రాజు విజేతలకు బహుమతులు అందజేశారు.విజేతలుగా నిలిచిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ హరీ శంకర్ డైరెక్టర్ కె శ్రీధర్ ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు పలువురు అభినందించారు.

## సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

### పేదవారికి కడుపునిండా అన్నం పెట్టాలన్న ఉద్దేశంతోనే సన్నబియ్యం పంపిణీ
### ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

కొండమల్లేపల్లి ఏప్రిల్ 04 సాక్ష్యం న్యూస్:
నల్లగొండ జిల్లాలో దేవరకొండ నియోజక వర్గంలోని కొండమల్లేపల్లి మండల కేంద్రంలో రేషన్ దుకాణం వద్ద పేదలకు సన్న బియ్యం పంపిణీ పథక కార్యక్రమాన్ని స్థానిక శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ తమ చేతుల మీదిగా సన్న బియాన్ని లబ్ధి దారులకు అందజేసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. పేదలకు పట్టెడన్నం పెట్టాలన్న ఆలోచన తోనే రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుంది







అన్నారు. రాష్ట్రంలోని 3 కోట్ల 10 లక్షల మంది లబ్ధిదారులకు ఈ పథకం ద్వారా ఆరు కిలోల సన్నబియ్యం అందుతున్నాయి అన్నారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ పథకాన్ని రద్దు చేయలేరని చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే పథకం అన్నారు. దేశంలోనే అత్యధికంగా వరి ధాన్యం తెలంగాణ రాష్ట్రంలోనే పండుతున్నాది అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 10 నెలల్లో 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల మేరకు రుణమాఫీ చేసినట్లు గుర్తు చేశారు. మొదట్లోనే 7,625 కోట్ల మేరకు రైతు భరోసా చెల్లించామని, తర్వాత రైతు భరోసాను 10 వేల నుంచి 12 వేలకు కూడా పెంచామని అన్నారు. రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, సన్నవడ్లు పండిస్తే 500 బోనస్ కూడ ఇస్తూ రైతులను ప్రోత్సయిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, రైతు సహకార సంఘం చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి, మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల్ల వెంకటయ్య గౌడ్, మాజీ జడ్పీటీసీ తనయుడు పసునూరి యుగంధర్ రెడ్డి,వైస్ ఎంపీపీ వేంకటేశ్వర్లు,ఊటుకూరి వేమన్ రెడ్డి, మేకల శ్రీనివాస్ యాదవ్,లాలు నాయక్, అధికారులు డి టి సి ఎస్ హన్మంతు శ్రీనివాస్ గౌడ్, డి ఎల్ పి ఓ శంకర్ నాయక్, హౌసింగ్ పిడి రాజ్ కుమార్, తహసీల్దార్ అన్వర్ హుస్సేన్, శ్రీనివాస్ ,ఎంపిడిఓ బాలరాజు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 04(సాక్ష్యం న్యూస్):
సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం ప్రజలకు ఆర్థికంగా ఎంతగానో ఉపయోగ పడుతుందినీ మండల అధ్యక్షుడు చిటమట రఘు అన్నారు.
రాష్ట్ర మంత్రి వర్యులు ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు బాధితులకు ఏటూర్ నాగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట



ముదిరాజు ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు ఎండి ఖలీల్ ఖాన్,జిల్లా యూత్ కార్యదర్శి ఎండీ గౌస్,మహిళా మండల మహిళా కోఆర్డినేటర్ గికురు భాగ్య, లక్ష్మీకాంత, కందుకూరి రతన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

## ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

కొండమల్లేపల్లి ఏప్రిల్ 04 సాక్ష్యం న్యూస్:

కొండమల్లేపల్లి మండల కేంద్రంలో గురువారం ఇంటర్నల్ సీసీ రోడ్ల నిర్మాణ పనులకు దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ శంకుస్థాపన చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పేదల





సంక్షేమంతో పాటు, అభివృద్ధి పనులు వేగవంతంగా జరుపుతున్నామని అన్నారు. ప్రతి గ్రామంలో తాండాలలో ఇంటర్నల్ రోడ్ల నిర్మాణానికి నిధులు ఖర్చు చేస్తూఉన్నామని అన్నారు. పేదల కాలనీలు సైతం అభివృద్ధి చెందాలని ప్రతి రోడ్డును సీసీ రోడ్డుగా మార్చుటకు నిధులు వేచించి నిర్మాణ పనులు జరుపుతున్నాము అని అన్నారు. సిసి రోడ్ల నిర్మాణ శంకుస్థాపనకు ముందు కొండమల్లేపల్లి మండల కేంద్రంలో పేదలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని సైతం చేపట్టి పేదలకు సన్న బియ్యం తమ చేతుల మీదిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బే షరతుగా మిల్లర్లు రైతులు తెచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

**సాకులు చూపి కథలు చెప్పి రైతులను మోసం చేయవద్దు**

**తాలు తడుపు పచ్చ గింజ దోమకాటు అని చెప్పవద్దు**

**బీజేపీ పార్టీ తెలంగాణ రాష్ట్ర సెక్రటరీ, విశ్వకర్మ స్టేట్ స్టీరింగ్ కమిటీ సభ్యుడు ఎడ్ల రమేష్**

మిర్యాలగూడ డివిజన్ ఏప్రిల్ 04 (సాక్ష్యం న్యూస్):



నల్గొండ జిల్లా మిర్యాలగూడ రైస్ మిల్లర్లు ఇటీవల వచ్చిన అకాల వర్షానికి ధాన్యం తడిసింది అన్న నెపంతో రైస్ మిల్లర్లు ధాన్యం కొనుగోలు చేయకుండా ధర తగ్గించే ప్రయత్నం చేస్తున్నారని ధాన్యాన్ని బేషరతు కొనుగోలు చేయాలని బిజెపి పార్టీ తెలంగాణ రాష్ట్ర సెక్రటరీ విశ్వకర్మ స్టేట్ స్టీరింగ్ కమిటీ మెంబర్ ఎడ్ల రమేష్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటకి అకాల వర్షం కారణంగా సాకు చూపి ధాన్యం తడిసిందని తాలు తడుపు పచ్చ గింజ ఉన్నదని సాకుతో మిల్లర్లు ధరలు తగ్గించే విషయం సరైనది కాదన్నారు. బాయిల్డ్ దాన్యం కోసం మిల్లర్లు కొనుగోలు చేస్తున్నప్పుడు కొద్దిగా తడిచిన ధాన్యం వల్ల ఎటువంటి ఇబ్బందులు రావు అన్నారు దీనిపై ప్రభుత్వం సమీక్షించి మిల్లర్లు ధాన్యం కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు వ్యవసాయదారులు చాలామంది చిన్న సన్నకారు రైతులు పేద మధ్యతరగతి బడుగు బలహీన వర్గాల వారే ఎక్కువగా ఉన్నారని కావున ప్రభుత్వం బలహీన వర్గాల సంక్షేమం కోసం ధాన్యం కొనుగోలు కొరకై ఆలోచించాలన్నారు. శుక్రవారం ఉదయం రైస్ మిల్లుల ఏరియాలలో మిర్యాలగూడ రహదారులు మొత్తం ధాన్యం వాహనాలతోటి రద్దీ గా ఉన్నదని రైతుల రోడ్లమీదకి వచ్చి నిరసనలు చేసే వరకు అధికారులు చూడవద్దని అన్నారు వెంటనే రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# రజతోత్సవ మహాసభ సన్నాహక సమావేశం విజయవంతం చేయండి

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 04(సాక్ష్యం న్యూస్)

రజతోత్సవ మహాసభ సన్నాహక సమావేశం విజయవంతం చేయాలని




ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ములుగు నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి పిలుపునిచ్చారు. ఈ నెల ఏప్రిల్ 27న జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభ విజయవంతం చేయాలని సన్నాహక సమావేశంలో వారు పిలుపునియ్యడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ శాసన సభ సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి గారు. అన్ని మండలాల మండల పార్టీ అధ్యక్షులు ఉద్యమకారులు మాజీ ప్రజా ప్రతినిధులు. సీనియర్ నాయకులు, మహిళలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం సేకరణకు సంసిద్ధంగా ఉండాలి

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 04(సాక్ష్యం న్యూస్)

రభీ 2024-25 కాలానికి సంబంధించి వరి ధాన్యం సేకరణ కొరకు ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీ మహేందర్ జి అధ్యక్షతన రైస్ మిల్లర్లతో సమావేశం జరిగింది. ఇట్టి సమావేశంలో అడిషనల్ కలెక్టర్



జిల్లా రైస్ మిల్లర సంఘం అధ్యక్షులు కార్యవర్గ సభ్యులని ఉద్దేశించి రబీ 2024- 25 కాలంలో ధాన్య సేకరణ సేకరణలో అందరు రైస్ మిల్లర్లు పాల్గొనవలెనిందిగా ఆదేశించినారు. దీనికి స్పందిస్తూ జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షుడు బాదం ప్రవీణ్ మాట్లాడుతూ ప్రస్తుతానికి 7 బాయిల్డ్ మిల్లులు ధాన్యం సేకరణలో పాల్గొనడానికి సంసిద్ధులుగా ఉన్నట్టు తెలిపినారు. మిగతా రైస్ మిల్లర్స్ కూడా కొందరు ధాన్యం సేకరణలో పాల్గొనుటకు చర్చించి జాబితా ఇస్తామని తెలిపినారు. ఇట్టి సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీ సయ్యద్ షా పైసల్ హుస్సేన్, జిల్లా మేనేజర్ పౌరసరఫరాల సంస్థ శ్రీ బి రామ్ పతి డిప్యూటీ తహసిల్దార్లు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాలలో డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టాలి

## శంకరాజు పల్లి గ్రామంలో డాగ్ స్కాడ్ తో ఇంటింటి తనిఖీలు

## మత్తు కు బానిసలుగా మారి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు

## అనుముల శ్రీనివాస్ సిఐ ఏటూరు నాగారం

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 04(సాక్ష్యం న్యూస్):



గ్రామీణ ప్రాంతాలలో డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టాలినీ యువత విద్యార్థిని విద్యార్థులు మత్తు కు బానిసలుగా మారి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దునీ ఏటూరు నాగారం ఎస్సై తాజుద్దీన్ అన్నారు. ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శభరిష్ ఐపీఎస్ ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఏటూరు నాగారం సిఐ అనుముల శ్రీనివాస్ సూచనల మేరకు శంకరాజు పల్లి గ్రామంలో శుక్రవారం ప్రత్యేక శిక్షణ పొందిన స్నిఫర్ డాగ్ స్కాడ్ తొ స్థానిక ఎస్సై తాజుద్దీన్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది ఇంటింటి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ వారు తగు సూచనలు చేశారు. డ్రగ్స్ (మత్తు పదార్థాలు) వాడటం వల్ల ఆరోగ్యంపై, కుటుంబంపై, సామాజిక జీవితంపై, ఆర్థిక పరిస్థితులపై భారీ నష్టాలు జరిగే అవకాశం ఉంది. కొన్ని ముఖ్యమైన నష్టాలు ఇవీ మత్తు పదార్థాలు శరీరంపై అనేక విధాలుగా దుష్ప్రభావం చూపిస్తాయి. ఉదాహరణకు, మానసిక ఆరోగ్యం (జ్ఞాపకశక్తి కోల్పోవడం, ఆందోళన, డిప్రెషన్) మరియు శారీరక ఆరోగ్యం (లివర్ డ్యామేజ్, కిడ్నీ ఫెయిల్యూర్, కంటి సమస్యలు) ప్రభావితం కావచ్చు. డ్రగ్స్ వాడటం వల్ల వ్యక్తి సామాజిక సంబంధాలు పతనమవుతాయి. కుటుంబం, స్నేహితులు, సహచరులు ఇబ్బంది పడతారు. ఉద్యోగాలు కోల్పోవడం, మానవ సంబంధాలలో మనోభావాలు అవమానంగా మారడం కూడా సంభవిస్తుంది డ్రగ్స్ తీసుకునే వ్యక్తులు తరచూ ఎక్కువ ఖర్చు చేయాల్సి వస్తుంది. పడవచ్చు. మరికొన్ని సందర్భాల్లో, డ్రగ్స్ సరఫరా చేయడం కూడా నేరం. ఎక్కువగా మత్తు పదార్థాలను వాడే వ్యక్తులు మానసిక ఒత్తిడి, కంగారు, నిరాశ కారణంగా ఆత్మహత్య ఆలోచనలను చేయవచ్చు.



ఇది ఆర్థికంగా భారంగా మారుతుంది. ఈ అలవాటు కొనసాగిస్తే ఆర్థిక పరిస్థితి దుర్గమై కుటుంబం కూడా దుస్థితిలో పడుతుంది. డ్రగ్స్ వాడటం పర్యవేక్షణ లేకుండా అయితే చట్టం ప్రకారం శిక్షలు డ్రగ్స్ నుంచి బయటపడటానికి నెమ్మదిగా ఒక మెరుగైన మార్గం తీసుకోవడం, మద్దతు కోరుకోవడం అత్యంత అవసరం. అన్నారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన ప్రతి రైతుకు నష్ట పరిహారం అందిస్తాం

## వర్షాల వల్ల తడిసిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

## రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

## పంట నష్టానికి నష్ట పరిహారం అందిస్తాం

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 04(సాక్ష్యం న్యూస్)

ములుగు జిల్లా గోవిందరావుపేట మండలంలోని అమృతండా, లక్ష్మిపూర్, కర్లపల్లి చంద్రుతండా గ్రామాల్లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో అకాల వడగండ్ల వర్షం వలన నష్టపోయిన పంటపొలాలను తెలంగాణ రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖా మాత్యులు దనసరి అనసూయ సీతక్క పరిశీలించి అకస్మాత్తుగా కురిసిన వడగండ్ల వర్షానికి కోతకు వచ్చిన వరి ధాన్యం రాలిపోయి నీటి పాలు అయింది అని వెంటనే పంట నష్టాన్ని అంచనా వేసి నివేదిక ఇవ్వాలని అధికారులను కోరారు. అలాగే వెంటనే వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు కి ఫోన్ చేసి జరిగిన పంట నష్టాన్ని వివరించి నష్టపరిహారం ఇవ్వాలని కోరగా తక్షణమే నాగేశ్వర్ రావు కూడా నష్ట పరిహారం ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భముగా సీతక్క మాట్లాడుతూ నిన్న కురిసిన అకాల వర్షం వలన గోవిందరావుపేట మండలంలోని అమృతండ, లక్ష్మిపూర్, కర్లపల్లి, చంద్రుతండా గ్రామల్లోని కోతకు వచ్చిన వరి పంట వడగండ్ల వానకు ధాన్యం రాలిపోయి నీటి పాలు అయింది అని, నీటిపాలు అయిన పంట పొలాలను పరిశీలించి వెంటనే వ్యవసాయ అధికారులకు పంట నష్టం అంచనా వేసి నివేదిక అందించాలని ఆదేశాలు జారీ చేశారు.

అలాగే వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి ఫోన్ చేసి జరిగిన పంట నష్టం గురించి వివరించి తక్షణ నష్టపరిహారం అందించాలని కోరారు. అలాగే రైతులందరికీ కాంగ్రెస్ పార్టీ అండగా ఉ





ంటుంది అని, నష్టపోయిన ప్రతి రైతుకు నష్ట పరిహారం అందిస్తామని, తడిసిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, టీపీసీసీ సభ్యులు మరియు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లాది రాంరెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, కార్మిక శాఖ జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఇస్సార్ ఖాన్ మరియు తదితర మండల నాయకులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

# పుష్‌పుల్ రైలు సర్వీసును పునః ప్రారంభించాలి

## ఎంపీ డా.కడియం కావ్య

**కేంద్ర రైల్వే శాఖ మంత్రిని కలిసిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య**

**కాజీపేటలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని అభ్యర్థించిన ఎంపీ**

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :

కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్‌ను శుక్రవారం ఢిల్లీలోని ఆయన కార్యాలయంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మర్యాదపూర్వకంగా కలిసి పలు అంశాలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పుష్ - పుల్ రైలును వరంగల్ నుండి హైదరాబాద్ వరకు నడపాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కేంద్ర రైల్వే శాఖ మంత్రిని కోరారు. వరంగల్ నుండి నిత్యం వేలాది మంది ప్రయాణికులు విద్యార్థులు, ఉద్యోగులు, రోజువారీ కూలీలు, కార్మికులు వారి ప్రయాణ అవసరాల కోసం రైలు సేవలపై ఆధారపడుతున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం వరంగల్ నుండి హైదరాబాద్ మార్గంలో నడిచే చాలా ఎక్స్‌ప్రెస్ మరియు ప్యాసింజర్ రైళ్లలో సాధారణ కంపార్ట్‌మెంట్లు కిక్కిరిసి ఉండటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని తెలిపారు. చాలా మంది ప్రయాణికులు రిజర్వ్ చేసిన టిక్కెట్లను కొనుగోలు చేయడం లేదా ఆర్టీసీ బస్సులపై ఆధారపడడంతో ముఖ్యంగా బలహీన వర్గాల ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలియజేశారు. వరంగల్ మరియు హైదరాబాద్ మధ్య పుష్-పుల్ లోకల్ రైలు సర్వీసును తక్షణమే ప్రారంభించడంతో పాటు ప్రయాణికుల సౌకర్యం కొరకు బోగీల సంఖ్యను పెంచాలని అభ్యర్థించారు. కాజీపేట లోకో రన్నింగ్ డిపో ఉద్యోగులను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని , ప్రస్తుతం కాజీపేటలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ చేయాలని కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ను ఎంపీ డాక్టర్ కడియం కావ్య కోరారు. ఈ ప్రతిపాదనలపై కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ సానుకూలంగా స్పందించినట్లు వరంగల్ ఎంపీ కడియం కావ్య తెలిపారు.



# రేషన్ షాపులకు సన్న బియ్యం రవాణా వేగవంతం చేయాలి

## రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి

## 13 వేల కోట్లు ఖర్చు చేసి 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం ఉచిత సరఫరా

## నూతన రేషన్ కార్డు దరఖాస్తుల స్క్రూటిని వేగవంతం చేయాలి

## సన్న బియ్యం సరఫరాపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్, సిఎస్

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 04 (సాక్ష్యం న్యూస్):

రేషన్ షాపులకు సన్న బియ్యం రవాణా వేగవంతం చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి మంత్రి, సన్న బియ్యం సరఫరాపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి తో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 40 రూపాయలు పైగా కిలో బియ్యానికి వెచ్చించి ప్రజలకు ఉచితంగా దొడ్డు బియ్యం సరఫరా చేశామని, చాలా పెద్ద మొత్తంలో నిధులు ఖర్చు చేసి ప్రజలకు బియ్యం సరఫరా చేస్తున్నప్పటికీ 70 నుంచి 80 శాతం వరకు ఆ బియ్యాన్ని ప్రజలు తినేవారు కాదని, రీసైక్లింగ్ ద్వారా కోళ్ల ఫారాలకు, ఇతర అవసరాలకు తరలి వెళ్లేదని తెలిపారు. మన రాష్ట్రంలో అత్యధిక జనాభా దొడ్డు బియ్యం తినడం ఆపేసారని, దీనిని గమనించి రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం ఉచితంగా సరఫరా చేసే కార్యక్రమం చేపట్టామని అన్నారు. సన్న బియ్యం సరఫరా పంపిణీ విజయవంతం అవుతుందని, పేదలు, ప్రజలు సన్న బియ్యం సంతోషంతో స్వీకరిస్తున్నారని అన్నారు. రేషన్ షాపులకు సన్న బియ్యం సరఫరా రవాణా వేగవంతం చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. రవాణా కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించి సన్న బియ్యం రవాణాపై కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. 13 వేల కోట్లు ఖర్చు చేసి 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని రేషన్ కార్డుదారులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా చూడాలని అన్నారు. ఈ సందర్భంగా సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, సన్న బియ్యం సరఫరా కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా విజయవంతంగా లాంచ్ చేయడం జరిగిందని, దీనికి కృషి చేసిన అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. సన్న బియ్యం పంపిణీ కారణంగా రేషన్ షాపుల వద్ద ఒకేసారి డిమాండ్ పెరిగి పోతున్నందున బియ్యం రవాణా వేగవంతం చేయాలని, రేషన్ షాపుల వద్ద అవసరమైన మేర బియ్యం అందుబాటులో పెట్టాలని అన్నారు. పేదల ఇంటికి సన్న బియ్యం సరఫరా అతి గొప్ప విజయమని అన్నారు. నూతన రేషన్ కార్డుల దరఖాస్తుల స్క్రూటిని వేగవంతం చేయాలని అన్నారు. జిల్లాలో 1702.096 మెట్రిక్ టన్నుల పంపిణీ జిల్లాలో మొత్తం 222 రేషన్ దుకాణాలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. మొత్తం 91563 రేషన్ కార్డులు ఉండగా, 257841 మంది లబ్ధిదారులు ఉన్నారని వివరించారు. వీరందరికీ మొత్తం 1702.096 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. బియ్యం పంపిణీ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి షా ఫైజల్ హుస్సేని, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ రాంపతి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## రిజిస్ట్రార్ కార్యాలయాల్లో 'స్లాట్ బుకింగ్' విధానం

26 జిల్లాల్లోని ప్రధాన రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలు

స్లాట్ విధానం ప్రారంభించిన మంత్రి అనగాని సత్యప్రసాద్

అమరావతి,ఏప్రిల్4(సాక్ష్యం): ఆంధ్రప్రదేశ్‌లోని రిజిస్ట్రార్ కార్యాలయాల్లో 'స్లాట్ బుకింగ్' విధానం ప్రారంభం అయింది. స్లాట్ బుకింగ్ విధానాన్ని మంత్రి అనగాని సత్యప్రసాద్ శుక్రవారం ఉదయం సచివాలయంలో ప్రారంభించారు. తొలి విడతలో భాగంగా రాష్ట్రంలోని 26 జిల్లాల్లోని ప్రధాన రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఈ విధానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు. మిగిలిన రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏప్రిల్ చివరి లోగా దశలవారీగా ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్యప్రసాద్ మాట్లాడుతూ.. వ్యాపారులు, ప్రజల శ్రేయస్సు దృష్ట్యా కీలక నిర్ణయాలు తీసుకుంటున్నామని చెప్పారు. పరిపాలనా విధి విధానాలు అందరికి అందుబాటు-లో ఉండాలని సీఎం చంద్రబాబు ఎప్పుడూ చెప్తుంటారు. పేదలకు న్యాయం జరగాలన్న లక్ష్యంతో పని చేస్తున్నాం. వ్యాపారులు, ప్రజల శ్రేయస్సు దృష్ట్యా నిర్ణయాలు తీసుకుంటున్నామని అన్నారు. వ్యాపారస్థులు, బిల్డర్లు అందరూ స్టేక్ హోల్డర్లుగా ఉండే రెవెన్యు శాఖలో స్లాట్ బుకింగ్ సౌకర్యం ఏర్పాటు-జరిగింది. ఇక నుంచి రోజుల తరబడి వేచి చూసే అవకాశం లేకుండా రిజిస్ట్రేషన్ కోసం స్లాట్ బుకింగ్ చేస్కోవచ్చు. అమ్మకదారులు, కొనుగోలుదారులు, సాక్షులు.. ఇలా అందరికీ ఇబ్బంది లేకుండా స్లాట్ బుకింగ్ విధానం అందుబాటు-లో ఉంటు-ంది. మంచి ఫలితాలు ఇవ్వాలనే ఉద్దేశంతో ముందుకు వెళ్తున్నామని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. 26 జిల్లా కేంద్రాల్లో స్లాట్ బుకింగ్ సౌకర్యం ఉంటుంది. 290 కి పైగా ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అందుబాటు-లో ఉంటుంది. రెవెన్యూ కోసం ప్రజల్ని ఇబ్బంది పెట్టే అవసరం ప్రభుత్వానికి లేదు. భూ వివాదాలు లేకుండా సంస్కరణలు తీసుకువస్తున్నాం. పారదర్శకంగా ఉండడం కోసమే మెరుగైన సౌకర్యాలు అందిస్తున్నాం. అభివృద్ధి కోసం నాలా చట్టాన్ని కూడా తీసేసి కొత్త విధానం తెస్తున్నాం. భూ పరిపాలన, ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్లో మంచి సదుపాయాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. 'రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో ఎన్నో సంస్కరణలు తీసుకువస్తున్నాము. రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో అవినీతి తగ్గేలా చర్యలు చేపడుతున్నాం. అందులో భాగంగా స్లాట్ విధానం అమలులోకి తేస్తున్నాము' అని రెవెన్యూ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సిసోడియా చెప్పారు.

## ఏపీలో స్లాట్ బుకింగ్‌కు కొత్త విధానం

వినియోగదారులు క్యూ

అమరావతి, ఏప్రిల4(సాక్ష్యం): రిజిస్ట్రేషన్ వ్యవస్థను పరుగులు పెట్టించేందుకు ఏపీ ప్రభుత్వం ఓ సరికొత్త విధానాన్ని తీసుకొచ్చింది. రాష్ట్రంలోని సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల్లో డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ కోసం కొత్త విధానంగా స్లాట్ బుకింగ్ వ్యవస్థను మంత్రి అనగాని సత్య ప్రసాద్ ప్రారంభించారు. మొదటి దశలో రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాల్లోని ప్రధాన సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఈ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చినట్టు తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త విధానం ద్వారా ప్రజలు ఆన్‌లైన్‌లో స్లాట్‌ను బుక్ చేసుకుని, నిర్ణీత సమయంలో కార్యాలయానికి వెళ్లి తమ రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయవచ్చు. ఈ కొత్త విధానం వల్ల కార్యాలయాల్లో రద్దీ తగ్గడంతో పాటు, పారదర్శకత పెరుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది. మిగిలిన కార్యాలయాల్లో కూడా త్వరలో ఈ విధానాన్ని విస్తరించే అవకాశం ఉంది. ఈ సందర్భంగా మంత్రి సత్యప్రసాద్ మాట్లాడుతూ.. నిరు పేదలకు అండగా ఉంటూ..వారికి న్యాయం చేయాలనే లక్ష్యంతోనే ప్రభుత్వం పనిచేస్తోందని..ఈ మేరకే ఈ కొత్త విధానాన్ని తీసుకొచ్చినట్టు ఆయన తెలిపారు. ఇలాంటి కొత్త సంస్కరణలతో రాష్ట్రంలో అవినీతికి ఆస్కారం ఉండదని మంత్రి అనగాని స్పష్టం చేశారు. ఇక మీద రిజిస్ట్రేషన్‌ల కోసం రోజులు తరబడి వేచి చూసే అవసరం లేదన్నారు. అమ్మకదారులు, కొనుగోలుదారులు, సాక్షులు.. ఇలా ఎవరికీ ఇబ్బంది లేకుండా స్లాట్ బుకింగ్ వ్యవస్థ అందుబాటులో ఉంటుందన్నారు. భూ వివాదాలు లేకుండా కొత్త సంస్కరణలు తీసుకొస్తున్నామన్నారు. అభివృద్ధి కోసమే నాలా చట్టాన్ని తీసేసి కొత్త విధానాన్ని తీసుకొచ్చామన్నారు. మంచి ఫలితాలు అందించాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ముందుకెళ్తోందని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.

## సొంత వివాదాలకంటే ప్రజా సమస్యలపై ఎక్కువ దృష్టి

**ఆస్తుల విషయాలకు ఇచ్చిన కవరేజీ.. ప్రజా సమస్యలపై ఎందుకివ్వడం లేదు**
**మోదీ ఏపీకి వస్తే కచ్చితంగా ప్రశ్నిస్తాం : వైఎస్ షర్మిల**

అమరావతి, ఏప్రిల4(సాక్ష్యం): ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా జగన్ కంటే ఎక్కువగా ప్రజా సమస్యలపై స్పందిస్తానని కాంగ్రెస్ నాయకురాలు వైఎస్ షర్మిల అన్నారు. విజయవాడలో షర్మిల మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సరస్వతి పవర్ షేర్ల విషయంలో జగన్, షర్మిల మధ్య వివాదంపై మీడియా ప్రతినిధులు ఆమెను ప్రశ్నించారు. అయితే మీడియా ప్రతినిధుల తీరుపై షర్మిల అసహనం వ్యక్తం చేశారు. తాను ప్రజా సమస్యలపై మాట్లాడితే దాన్ని హైలెట్ చేయడం లేదని, ఇతర అంశాల గురించి మాట్లాడినప్పుడు మాత్రం కవరేజీ ఇస్తున్నట్లు చెప్పుకొచ్చారు. జగన్‌తో తనకున్న విభేధాల గురించి మాట్లాడతానని, అంతకంటే ముందు ప్రజా సమస్యలపై మాట్లాడాల్సిన అవసరం ఉందని షర్మిల అభిప్రాయపడ్డారు. వైఎస్ జగన్ డబుల్ స్టాండర్డ్ రాజకీయాలు మరోసారి బయటపడ్డాయని విమర్శించారు. వక్ఫ్ బిల్లు అంశంలో వైసీపీ ద్వంద్వ వైఖరి ఖండిస్తున్నాని అన్నారు. వక్ఫ్ సవరణ బిల్లును నిన్నటి వరకూ వ్యతిరేకిస్తున్నట్లు వైసీపీ కబుర్లు చెప్పిందని.. ఎన్డీఏకు బలం ఉన్న లోక్ సభలో వ్యతిరేకించి.. కేంద్రానికి కీలకమైన రాజ్యసభలో మాత్రం అనుకూలంగా ఓటేసిందని మండిపడ్డారు. జగన్ సూచనలతోనే రాజ్యసభలో ఆ పార్టీ ఎంపీలు వక్ఫ్ బిల్లుకు మద్దతు తెలిపారన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ఓటింగ్ తర్వాత విప్ జారీతో వైసీపీ డ్రామా ఆడిందని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రధాని మోదీ మళ్లీ వచ్చి మట్టి, నీరు ఇచ్చి వెళ్లిపోతారా?. ప్రధాని మోదీ మమ్మల్ని కలిసే అవకాశం ఇస్తే కచ్చితంగా మేం ప్రశ్నిస్తామన్నారు. కానీ, మోదీ వచ్చినప్పుడు మా పార్టీ వాళ్లను హౌస్ అరెస్టులు చేస్తారు కదా?. నేను మాట్లాడే ప్రజా సమస్యల కన్నా.. నేను మాట్లాడే ఇతర అంశాలనే మీడియా హైలెట్ చేస్తోందన్నారు. నిన్న కూడా వక్ఫ్ యాక్ట్ అంశం వదిలిపెట్టి వివేకా హత్య అంశాన్నే మీడియా హైలెట్ చేసిందని తెలిపారు. జగన్ వాదనలపై మాట్లాడితే పోలవరం అంశం పక్కకు వెళ్లి మిగిలిన అంశాలు హైలెట్ అవుతున్నాయి. ప్రజా సమస్యలపై మాట్లాడినప్పుడు నాకు కవరేజి ఇవ్వాలని కోరారు. జగన్ రెడ్డి స్వయంగా ఏంఓయూపై సంతకం పెట్టారు. నా పిల్లలకు ఆస్తి ఇస్తున్నట్లు ఆయనే ప్రకటించారు. గిఫ్ట్ డీడ్‌ను మా అమ్మ విజయలక్ష్మికి జగన్ చేశారు. గిఫ్ట్ ఇచ్చి మళ్లీ ఇచ్చిన షేర్లు వెనక్కి ఇవ్వాలని ఆమెపై కేసు వేశారు. తల్లిపై కేసులు వేసిన కొడుకుగా జగన్ రెడ్డి మిగిలిపోతారని ఆగ్రహం వ్యక్తంచేశారు.

## తిరుమల వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న బుట్టబొమ్మ

అమరావతి, ఏప్రిల4(సాక్ష్యం): కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని టాలీవుడ్ స్టార్ నటి బుట్ట బొమ్మ పూజా హెగ్డే దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం వీఐపీ విరామ దర్శన సమయంలో శ్రీవారి సేవలో పాల్గొన్నారు. ఆలయానికి చేరుకున్న నటికి తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు స్వాగతంపలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు నటిని శేషవస్త్రంతో సత్కరించి వేదాశీర్వచనం చేశారు. స్వామివారి చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేశారు. అంతకుముందు పూజా హెగ్డే తిరుపతి జిల్లాలోని ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరుడిని దర్శించుకున్న విషయం తెలిసిందే. గురువారం ఉదయం శ్రీ కాళహస్తికి వెళ్లిన నటి.. అక్కడ రాహుకేతు పూజలో పాల్గొన్నారు. అనంతరం శ్రీ వాయు లింగేశ్వర స్వామి సమేత శ్రీ జ్ఞాన ప్రసూనాంబిక దేవిని దర్శించుకున్నారు. సినిమాల విషయానికి వస్తే.. పూజా ప్రస్తుతం దళపతి విజయ్‌తో జననాయగన్ సినిమాలో నటించడంతో పాటు సూర్య హీరోగా వస్తున్న రెట్రో చిత్రంలో కథానాయికగా నటిస్తుంది.

# మచ్చలేని స్వచ్ఛమైన నేత ఎమ్మెల్యే ఏలూరి

- పర్చూరును టిడిపి కంచుకోటగా మార్చాడు
- ఎనర్జిటిక్ నేతగా ఎమ్మెల్యే ఏలూరికి కితాబు
- నమ్మకాన్ని నిలబెట్టాడు వెనుతిరిగి చూడలేదు
- సాంబశివరావు ఎల్లప్పుడూ అండగా ఉంటా
- ఏలూరి అడిగిన ప్రతి సమస్యను పరిష్కరిస్తా
- పేదల కోసం సంపద సృష్టిస్తాం
- పేదరికం నిర్మూలనకే పీ4
- బటన్లు నొక్కామంటున్నారు..వారు నొక్కిన బటన్లు మనమిచ్చే పెన్షన్లతో సమానం
- అనవసర విమర్శలు చేసే వారిని నిలదీయాలి
- కొత్తగొల్లపాలెంలో పేదల సేవలో సీఎం చంద్రబాబు

పర్చూరు,సాక్ష్యం: మచ్చలేని రాజకీయ నేతగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేరు ప్రఖ్యాతులు తెచ్చుకున్నారని, ఎప్పుడు ఎనర్జిటిక్ గా ఉత్సాహంగా పనిచేస్తుంటారని సీఎం చంద్రబాబు అన్నారు. మంగళవారం బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గంలో పేదల సేవలో కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యకర్తల సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. ఎమ్మెల్యే ఏలూరి ఒక మంచి నాయకత్వ పటిమ గల నాయకుడని కొనియాడారు. సమర్థవంతమైన నేతగా ఎమ్మెల్యే ఏలూరి నాయకులు కార్యకర్తలకు నమ్మకాన్ని కలిగించారని చంద్రబాబు పేర్కొన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి చేస్తూ సమర్థవంతమైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేసుకోవడంలో ఎమ్మెల్యే ఏలూరి విజయవంతంగా ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. సమర్థవంతమైన నాయకులు ఉన్నచోట పెద్ద పెద్ద ఎత్తున మెజారిటీ వస్తుంది... దానికి ఎమ్మెల్యే ఏలూరి ఉదాహరణ అన్నారు. పర్చూరు నియోజకవర్గాన్ని తెలుగుదేశం పార్టీకి సాంబశివరావు కంచుకోటగా మార్చాడని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. తనపై నమ్మకంతో పనిచేసుకుంటూ వెళ్ళమని చెప్పానని పనిచేసుకుంటూ ప్రజలతో నాయకులతో మమేకమై సమర్థతను నిరూపించుకున్నారు... ఆ తర్వాత వెను తిరిగి చూడలేదు... నా నమ్మకాన్ని నిలబెట్టాడనీ మూడుసార్లు విజేతగా నిలిచాడని పేర్కొన్నారు. యువ నేతలను తయారు చేయడంలో ఉత్సాహంగా పనిచేయడంలో ఏలూరి ఆదర్శం అన్నారు. ఎప్పుడు నియోజకవర్గ సమస్యలపై పెద్ద ఫైలు తీసుకొని వస్తూ వాటి పరిష్కారానికి కృషి చేస్తూ ఉంటాడని చంద్రబాబు పేర్కొన్నారు . ఏలూరి అడిగిన ప్రతి సమస్యను పరిష్కరించే బాధ్యత తనదని పరిష్కరిస్తానని ప్రకటించారు.సాంబశివరావు మరెన్నో విజయాలు సాధించాలి.... ఎప్పుడు అండగా ఉంటానని చంద్రబాబు పేర్కొన్నారు. మృతి చెందిన పద్మ కుటుంబానికి తనతో పాటు పూర్తి సహకారం అందించారని ఆ కుటుంబానికి అండగా నిలిచాడన్నారు.

### ర్యాంకింగ్లో.. పర్చూరు భేష్..

ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నిటిలో అగ్రగామిగా నిలిచాడు... ఇక్కడ కూడా వెనకబాటులో లేరు... తన దగ్గర ఉన్న రిపోర్టులలో సమర్థవంతతను నిరూపించుకున్నాడని చంద్రబాబు పేర్కొన్నారు. క్లస్టర్ యూనిట్ బూతులు ర్యాంకింగ్లో పర్చూరు మూడో స్థానంలో నిలిచిందని చంద్రబాబు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికి అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు. లీడర్షిప్ స్ట్రాంగ్ గా తయారుచేసి పర్చూరును కంచుకోటగా మార్చాడని కితాబ్ ఇచ్చారు. సంపద సృష్టించగా వచ్చిన ఆదాయాన్ని పేద ప్రజలకు ఖర్చు చేస్తామని, పేదరికం నిర్మూలనకే పీ4 విధానానికి శ్రీకారం చుట్టామన్నారు.ప్రజలే ముందు ఆ తర్వాతే మిగిలిన వాటికి ప్రాధాన్యత ఇస్తామన్నారు.



లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేసి వారి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రజావేదిక సభలో ప్రసంగించారు.

### వారు నొక్కిన బటన్లు మనమిచ్చే పెన్షన్లతో సమానం

బటన్లు నొక్కామని కొందరు గొప్పగా చెప్పుకుంటున్నారని వారు నొక్కిన బటన్లు మనమిచ్చే పెన్షన్లతో సమానమని అన్నారు. అనవసర విమర్శలు చేసేవారిని ప్రజలు నిలదీయాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీకి బీసీలు వెన్నుముక. రాష్ట్రంలో టీడీపీ ఇంత బలంగా ఉందంటే అందుకు వెనుకబడిన వర్గాలే కారణం. 43 ఏళ్లుగా టీడీపీ జెండా మోసింది బలహీన వర్గాలే . బెదిరించినా భయపడకుండా ఎదురొడ్డి పోరాడారు. జెండా మోశారు. పార్టీని ఆదుకున్న వెనుకబడిన వర్గాలను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా పైకి తీసుకొచ్చే బాధ్యత నేను తీసుకుంటాను.

### అసమర్థ ప్రభుత్వంలో అప్పులే మిగిలాయి

గత ప్రభుత్వ అసమర్థ పాలన ఎలా ఉందో అందరం చూశాం. రాష్ట్రాన్ని సర్వనాశం చేసిపోయారు. రూ. 10 లక్షల కోట్ల అప్పు వారసత్వంగా వచ్చింది. ఓవైపు సంక్షేమం, అభివృద్ధి చేస్తూనే మరోవైపు అసలు, వడ్డీ రెండూ కట్టాలి. సంపద సృష్టించి ఆదాయం పెంచి దాన్ని నిరంతరం పేదలకే ఖర్చు పెడతానని హామీ ఇస్తున్నాను. రాష్ట్రాన్ని పునర్నిర్మించేందుకు మిత్రులు పవన్ కల్యాణ్ , నేనూ , బీజేపీ జతకట్టాం. ఇచ్చిన హామీలన్నీ అమలు చేసుకుంటూ ముందుకు వెళ్తున్నాం.

### పేదల కళ్లలో ఆనందం చూస్తున్నా

నేను ముందుండి నడిపించాలనే ఉద్దేశంతో ప్రతి నెలా స్వయంగా పింఛన్ల పంపిణీలో పాల్గొంటున్నాను. 28 రకాల పింఛన్లు ఇస్తున్నాము. మన దేశంలో ఒక్క పెన్షన్ల కిందే ప్రతి నెలా 63 లక్షల మందికి ఏడాదికి రూ. 33,100 కోట్లు వ్యయం చేస్తున్నాం. ఇంత పెద్ద మొత్తంలో ఖర్చు చేసే రాష్ట్రం దేశంలో ఒక్క ఏపీనే. రూ. 200 పింఛను రూ. 2 వేలు చేసింది నేనే. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు రూ. 3,000 పింఛను రూ 4000 వేలు చేశాను. డయాలసిస్ రోగులకు రూ. 10 వేలు ఇస్తున్నాం. మంచానికే పరిమితమ్కెన వారికి రూ. 15 వేలు పింఛను ఇస్తూ మానవత్వాన్ని నిరూపించుకున్నాం. ప్రతి నెలా ఒకటో తేదీన ఉద్యోగులకు జీతాలు ఇచ్చినట్టే పింఛన్లూ అందిస్తున్నాను. ప్రతి నెలా ఒకటిన ఉదయం 9 గంటలకే 80 శాతం, తొలిరోజే 98 శాతం మందికి పింఛన్లు పంపిణీ పూర్తి చేస్తున్న అధికార యంత్రాంగాన్ని అభినందిస్తున్నాను.

### పేదలకు ఆర్థిక భరోసా

కొందరి ఆదాయం కంటే పింఛను ద్వారానే ఎక్కువ వస్తోంది. ఉపాధి నిమిత్తం బయట ప్రాంతాలకు వెళ్లిన వారు పింఛను అందుకోలేకపోయేవారు. అలాంటి వారికి గత ప్రభుత్వంలో పింఛను ఇవ్వలేదు. కానీ మన ఎన్డీఏ ప్రభుత్వంలో మూడో నెలలోనైనా పింఛను తీసుకునే అవకాశం కల్పించాము. అలా రెండు నెలలు వరుసగా పింఛను తీసుకోని వారు మన రాష్ట్రంలో 93,324 మంది ఉన్నారు. వీరికి పింఛను ఆపేస్తే ప్రభుత్వానికి రూ. 74 కోట్లు మిగుల్తుంది. కానీ పేదలకు ఆర్థిక భరోసా ఇవ్వాలనే లక్ష్యంతో ఆ సొమ్ము చెల్లిస్తున్నాము. అలాగే మూడు నెలలకూ పింఛను తీసుకోనివారు 16 వేలమంది ఉన్నారు. వారికీ రూ. 14 కోట్లు చెల్లిస్తున్నాం. భర్త చనిపోయిన భార్యకు వెంటనే పింఛను ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాము. పింఛన్లు పంపిణీని టెక్నాలజీతో అనుసంధానం చేస్తున్నాం. పింఛను ఇంటికి తెస్తున్నారా లేదా, మర్యాదగా ఇస్తున్నారా లేదా అనే దానిపై నేను నిరంతరం మానిటరింగ్ చేస్తున్నాను. తెలంగాణ- రూ.2,016, తమిళనాడు- రూ. 1000, కేరళ-రూ.1600 , కర్ణాటక-రూ.600, యూపీ, ఒడిశాలో రూ. 500 చొప్పున పింఛన్లు ఇస్తున్నారు. సంక్షేమం ఇవ్వలేదనే వారికి ఇదే సమాధానం.

### ఈ నెలలోనే మెగా డీఎస్సీ నోటిఫికేషన్

రాజధాని అమరావతి పనులకు శ్రీకారం చుట్టాం. నాలుగేళ్లలో అమరావతికి పూర్వ వైభవం తెస్తాం. ఏపీ జీవనాడి పోలవరం పనులు చురుగ్గా జరుగుతున్నాయి. 2027 నాటికి పోలవరం పూర్తి చేసి నదుల అనుసంధానానికి శ్రీకారం చుడతాం. రాష్ట్రవ్యాప్తంగా 200కి పైగా అన్నక్యాంటీన్లు పెట్టి పేదలకు భోజనం పెడుతున్నాం. విశాఖ స్టీల్ ప్లాంట్ కు కేంద్ర ప్రభుత్వం రూ. 11 వేల కోట్లు మంజూరు చేసింది. విశాఖకు రైల్వే జోన్ వస్తోంది. గత ఐదేళ్లు రోడ్లు ఎలా ఉన్నాయో చూశారు. ఆ గుంతల రోడ్లలో ఆస్పత్రికి వెళ్తూ దారి మధ్యలోనే గర్భిణీ డెలివరీ అయిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఇప్పటికే రోడ్ల మరమ్మతులు చేపట్టాం. భవిష్యత్ లో రోడ్లన్నీ అద్దంలా మెరిసిపోతాయి. ఈ నెలలో మెగా డీఎస్సీకి నోటిఫికేషన్ ఇచ్చి జూన్ లోగా కొత్త టీచరు పోస్టులు భర్తీ చేస్తాం. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశాం. ఇంటిలో ఎంతమంది పిల్లలుంటే అందరికీ మే నెలలో తల్లికి వందనం ఇస్తాం. దీపం 2 పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్లు ఏడాదికి 3 ఇస్తున్నాం. కేంద్రం ఇచ్చే ఆరువేలతో కలిపి రైతులకు అన్నదాత సుఖీభవ కింద రూ. 20 వేలు వేస్తాం. రైతుల పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తాం. ఈనెలలోనే మత్స్యకారులకు రూ. 20 వేల ఆర్థిక సాయం అందిస్తాం. నేను తెచ్చిన డ్వాక్రా సంఘాలు నేడు ఒక వ్యవస్థగా మారినందుకు ఎంతో గర్వంగా ఉంది.

### అందరికీ మెరుగైన జీవన ప్రమాణాలు

47 సంవత్సరాలుగా ప్రజలు నన్ను ఆశీర్వదిస్తున్నారు. సమైక్యాంధ్రలో 9 ఏళ్లు ముఖ్యమంత్రిగా, పదేళ్లు ప్రతిపక్షనేతగా, నవ్యాంధ్రలోఆరో సంవత్సరం ముఖ్యమంత్రిగా పనిచేసే అవకాశం లభించింది. ఇది నాకు ప్రజలిచ్చిన అరుదైన గౌరవం. ఏ నాయకుడికి ఈ అవకాశం దొరకలేదు.

పేదరికం లేని సమాజమే నా ఆశయం. సంపద కొందరికే పరిమితం కాకూడదు. ప్రతి ఒక్కరికీ మెరుగైన జీవన ప్రమాణాలు అందినప్పుడు సమసమాజ స్థాపన సాధ్యమవుతుంది. ఈ లక్ష్య సాధనలో భాగంగానే పీ4 కార్యక్రమం రూపొందించాం. సమాజంలో ఉన్నతంగా ఉన్న 10 శాతం సంపన్న వర్గాలు సమాజంలో అట్టడుగున ఉన్న 20 శాతం మంది పేద కుటుంబాలను ఆదుకుని వారి అభ్యున్నతి కొరకు స్వచ్ఛందంగా ముందుకురావాలి. పేద కుటుంబాలను ఆదుకునే వారు మార్గదర్శిగా, ఆదుకోబడిన వారు బంగారు కుటుంబంగా పరిగణించబడతారు. ఎన్టీఆర్, అంబేద్కర్, అబ్దుల్ కలాం సహా ఎవరూ పుట్టుకతోనే గొప్పవారిగా పుట్టలేదు. వచ్చిన అవకాశాలను ఉపయోగించుకుని మహోన్నత వ్యక్తులుగా ఎదిగారు. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికీ ఇల్లు, పింఛను, మంచి నీటి కుళాయి, కరెంటు, మరుగుదొడ్లు, డ్రైనేజ్, ఇంటర్నెట్ వంటి సౌకర్యాలు కల్పిస్తాం.

### మార్గదర్శులకు సీఎం అభినందన

పేద కుటుంబాలను ఆర్థికంగా ఆదుకునేందుకు ముందుకొచ్చిన విక్రమ్ నారాయణరావు, వసంత శ్రీనివాసరావును సీఎం చంద్రబాబు అభినందించారు. దాతలిద్దరూ చెరో 15 కుటుంబాలను దత్తత తీసుకుని వారి బాగోగులు చూసుకోనున్నారు.

### పర్చూరు నియోజకవర్గానికి సీఎం వరాలు

పర్చూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావును మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని సీఎం చంద్రబాబు అన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థన మేరకు షిప్ బిల్డింగ్, షిప్ రిపేరింగ్ ఇండస్ట్రీ ఏర్పాటుకు ప్రభుత్వం నుంచి అన్ని విధాలా సహకరిస్తామని సీఎం చెప్పారు. అలాగే నాగార్జున సాగర్ కాలువ ఆధునీకరణ పనులు, నూతన ఎన్సీపీ కార్యాలయం, షాదీఖానాలు, దర్గాల ఆధునీకరణ పనులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు కమ్యూనిటీ భవనాల నిర్మాణం, బీసీ, ఓసీలకు శ్మశాన వాటికల నిర్మాణం, రూ. 9 కోట్ల 10 లక్షల వ్యయంతో జాతీయ రహదారి నుంచి వలపర్ల ఇండస్ట్రియల్ పార్క్ కు డబుల్ రోడ్డు, వలపర్ల గ్రామంలో వాటర్ స్టోరేజ్ ట్యాంక్, ఇంకొల్లు-మార్టూరు-పర్చూరులో ఆటోనగర్ ఏర్పాటుకు అనుమతులు, కొమ్మూరు కాలువ భూ సేకరణకు రూ. 5 కోట్లు మంజూరు, పర్చూరు-కారంచేడు-ఇంకొల్లు-చినగంజాంలో మూడు వ్యవసాయ మార్కెట్లు, ఇంకొల్లులో డ్రైనేజ్ సమస్య పరిష్కారం సహా నియోజకవర్గానికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి పేదలకు వైద్యానికి ఆర్థిక సాయం వంటి అన్ని పనులకు ప్రభుత్వం నుంచి వెంటనే నిధులు మంజూరు చేస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు.

### పోలీస్ అయ్యి ప్రజల్ని రక్షించాలి

కొత్తగొల్లపాలెంలో మానసిక దివ్యాంగురాలైన వడ్లమూడి సుభాషిణి ఇంటికి పింఛను అందించేందుకు సీఎం వెళ్లారు. సుభాషిణి కుటుంబానికి ఇల్లు మంజూరు చేయడంతో పాటు ఆమె తల్లికి ఒంటరి మహిళ పెన్షన్ మంజూరు చేస్తామని సీఎం హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సుభాషిణి చెల్లెలు భరణిని ఏం చదువుకుంటున్నావ్, ఏం కావాలనుకుంటున్నావని సీఎం అడిగారు. భరణి సమాధానం ఇస్తూ.. తనకు పోలీస్ అవ్వాలని ఉందని చెప్పింది. జనాల్ని బాగా కొట్టొచ్చు అని పోలీస్ అవుదామనుకుంటున్నావా అని నవ్వుతూ అన్నారు. పోలీస్ అయ్యి ప్రజల్ని కాపాడాలని సీఎం సూచించారు. చదివించుకునేందుకు ఇబ్బంది పడుతున్నామని కుటుంబ సభ్యులు తెలపగా ఆమెను కస్తూర్బా గాంధీ పాఠశాలలో చేర్పించాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.

### ఇష్టపడి చదువుకోవాలి

మరో లబ్ధిదారు బత్తుల జాలమ్మ గృహానికి వితంతు పెన్షన్ పంపిణీ చేశారు. జాలమ్మ ఇల్లు శిథిలావస్థకు చేరడంతో చూసి చలించిపోయిన సీఎం వెంటనే గృహాన్ని మంజూరు చేయడంతో పాటు గ్యాస్ కనెక్షన్ కూడా ఇవ్వాలని ఆదేశించారు. కుటుంబం ఆర్థికంగా నిలదొక్కునేందుకు బీసీ కార్పొరేషన్ ద్వారా రుణం మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఏం చదవు కుంటున్నావని జాలమ్మ చిన్నకుమారుడుని ప్రశ్నించగా పదవ తరగతి మధ్యలో నిలిపేశానని చెప్పారు. చదువుకుంటావా అని సీఎం అడగ్గా...చదువు రాదు అని అతను తిరిగి సమాధానం ఇచ్చాడు. ఎందుకు రాదు, మేమంతా వచ్చి చదువుకున్నామా, ఇష్టపడి చదువుకున్నాం అని అన్నారు. చదవు రాదని మనసులో పడితే రాదని, వస్తుందంటే వస్తుందని అన్నారు. ఎప్పుడూ గొర్రెలు మేపడమే కాదు, పై స్థాయికి రావాలని సీఎం చంద్రబాబు సూచించారు.

## దేవుడు భూములు దోచుకుంటే శిక్ష తప్పదు

వక్ఫ్ బిల్లు ఆమోదంతో ఆస్తుల పరిరక్షణ, జవాబుదారీతనం : పవన్‌కళ్యాణ్

అమరావతి, ఏప్రిల4(సాక్ష్యం): తాను 2008-2009 చట్టం చెప్పినట్లుగా, దేవుని ఆస్తి దోచుకోవడం కేవలం దేశ ద్రోహం కంటే ఎక్కువని.. ఇది దేవుడికి ద్రోహమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. వక్ఫ్ సవరణ బిల్లు పార్లమెంటు ఉభయ సభల ద్వారా ఆమోదం పొందడం కేవలం పార్లమెంటరీ విజయం కంటే ఎక్కువ ప్రతిబింబిస్తోందని ఇది న్యాయం, పారదర్శకత, జవాబుదారీతనం వైపు ఒక చారిత్రాత్మక అడుగు అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ట్విట్టర్ వేదికగా పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వక్ఫ్ సవరణ బిల్లును చట్టవిరుద్ధమైనదిగా పేర్కొన్న ప్రతిపక్షాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ బిల్లులో ముస్లిమేతరుల ప్రమేయం ఎంత మాత్రం లేదని స్పష్టం చేశారు. ముస్లింల హక్కులను హరిస్తామన్న ప్రతిపక్షాల ఆరోపణలనూ ఖండించారు. ముస్లింల్లోని అన్ని తెగల వారి హక్కులను పరిరక్షించేందుకే ఈ బిల్లును తీసుకొచ్చినట్లు చెప్పారు. ఈ బిల్లుతో వక్ఫ్ ఆస్తుల నిర్వహణలో పారదర్శకతతో పాటు జవాబుదారీతనం పెరుగుతుందన్నారు. "బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టేముందు మేం రాష్ట్ర ప్రభుత్వాలు, మైనారిటీ కమిషన్లు, వక్ఫ్ బోర్డులతో సంప్రదింపులు జరిపాం. బిల్లు పరిశీలనకు జేపీసీని ఏర్పాటు చేశాం. సుదీర్ఘ చర్చ అనంతరం లోక్‌సభ ఈ బిల్లును ఆమోదించింది" అని రిజిజు చెప్పారు. ప్రస్తుతం దేశంలో 8.72 లక్షల వక్ఫ్ ఆస్తు లు ఉన్నాయన్నారు. 2006లో 4.9 లక్షల వక్ఫ్ ఆస్తు ల ద్వారా రూ.12 వేల కోట్ల ఆదాయం వస్తుందని సచార్ కమిటీ అంచనా వేసిందని, అంటే ప్రస్తుతం ఆయా ఆస్తుల ద్వారా ఎంత ఆదాయం వస్తుందో ఊహించుకోవచ్చని తెలిపారు. వక్ఫ్ బోర్డు ఆస్తుల నిర్వహణలో లోపాలను, దుర్వినియోగాన్ని అడ్డుకునేందుకే ఈ సవరణ బిల్లును తెచ్చినట్లు చెప్పారు. కొన్ని రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకు రాజకీయాల కోసం అసత్యాలు ప్రచారం చేస్తున్నాయని, వక్ఫ్ ఆస్తులన్నీ ముస్లింలకు మాత్రమే చెందుతాయని స్పష్టంచేశారు. ఈ బిల్లుపై దేశవ్యాప్తంగా 284 సంస్థలు తమ అభిప్రాయాలను తెలిపాయని, కోటి మందికి పైగా ప్రజలు వినతిపత్రాలు అందించారని వెల్లడించారు. అందరితో సంప్రదింపులు జరిపిన తర్వాతే మైనారిటీ వ్యవహారాల శాఖ ఈ సవరణ బిల్లును రూపొందించిందని రిజిజు స్పష్టం చేశారు. సభ్యులందరూ బిల్లుకు మద్దతు తెలుపుతారని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ సభ్యుడు సయ్యద్ నజీర్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం విద్వేషాలు రెచ్చగొట్టి, మతపరమైన ఏకీకరణ కోసం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. అబద్ధాల ఆధారం గా సవరణ బిల్లును రూపొందించారని, ఆరు నెలలుగా బీజేపీ వక్ఫ్ బిల్లుపై దుష్ప్రచారం చేసిందని ధ్వజమెత్తారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనిక నాయకత్వంలో.. ఎన్డీయే పరిపాలన దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించడానికి తన నిబద్ధతను మరోసారి నిరూపించుకుందన్నారు. సంవత్సరాలుగా, వక్ఫ్ బోర్డుల కార్యకలాపాల గురించి తీవ్రమైన ఆందోళనలు ఉన్నాయన్నారు. వక్ఫ్ బోర్డు సవాళ్లను పరిష్కరించడం, పారదర్శకతను పెంచడం, వక్ఫ్ ప్రయోజనాలు పేద ముస్లింలకు చేరేలా చూడటం, ముస్లిం మహిళలకు బోర్డులో ప్రాతినిధ్యం కల్పించడం వైపు ఈ సవరణ ఒక ముఖ్యమైన అడుగు అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ఈ బిల్లుపై ఏకపక్ష నిర్ణయం కాకుండా, ఈ బిల్లును లోక్‌సభలో దాదాపు 12 గంటలు, అలాగే రాజ్యసభలో దాదాపు 14 గంటలు పూర్తిగా చర్చలు జరిగాయని, ప్రతిపక్షాలు లేవనెత్తిన ప్రతి ఆందోళనను పరిష్కరించారని, ప్రతి ప్రశ్నకు సమాధానం ఇచ్చారని పవన్ కల్యాణ్ అన్నారు. బాధ్యతాయుతమైన, రాజ్యాంగబద్ధమైన ప్రభుత్వం ఇలా పనిచేస్తుందని వ్యాఖ్యానించారు. ఈ ముఖ్యమైన బిల్లును ప్రవేశపెట్టడంలో.. మార్గనిర్దేశం చేయడంలో నాయకత్వం వహించినందుకు పార్లమెంటరీ వ్యవహారాలు, మైనారిటీ వ్యవహారాల సంక్షేమ మంత్రి కిరణ్ రిజిజు, హోం మంత్రి అమిత్ షా.. రాజ్యసభలో ఎన్డీయే నాయకుడు జేపీ నడ్డాలకు తాను హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. కొత్త చట్టం కేవలం చట్టం కంటే ఎక్కువని.. ఇది ఒక నైతిక వైఖరి అని అన్నారు. ఇది పవిత్ర ఆస్తులను రక్షించడం, వక్ఫ్ బోర్డును బలోపేతం చేయడం, న్యాయమని, న్యాయానికి ఎన్డీయే ప్రభుత్వం నిబద్ధతను ప్రదర్శించడం గొప్ప విషయమని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. కాగా వక్ఫ్ సవరణ బిల్లును రాజ్యసభ ఆమోదించింది. సుదీర్ఘ చర్చ అనంతరం గురువారం అర్ధరాత్రి దాటాక సభ మూజువాణి ఓటుతో ఆమోదం తెలిపింది. ఈ బిల్లును బుధవారం అర్ధరాత్రి దాటాక లోక్‌సభ ఆమోదించిన సంగతి తెలిసిందే.

## ఫార్మాసిస్ట్ ఆత్మహత్య బాధాకరం : పవన్‌కళ్యాణ్

అమరావతి, ఏప్రిల4(సాక్ష్యం): ఫార్మాసిస్ట్ నాగాంజలి ఆత్మహత్య దురదృష్టకరమని ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ అన్నారు. బాధిత విద్యార్థిని కుటుంబానికి కూటమి ప్రభుత్వ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆత్మహత్యకు కారకుడిపై చట్ట ప్రకారం చర్యలుంటాయన్నారు. రాజమండ్రిలో ఫార్మసీ విద్యార్థిని నాగాంజలి ఆత్మహత్య దురదృష్టకరమని.. ఆమె కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నట్లు తెలిపారు. కిమ్స్ ఆసుపత్రిలో ఇంటర్న్‌గా ఉన్న నాగాంజలి తన సూసైడ్ నోట్‌లో కారకుడిగా పేర్కొన్న ఆసుపత్రి ఏజీఎం డా.దువ్వాడ దీపక్‌ను ఇప్పటికే అరెస్టు చేసినట్లు పోలీసులు తెలియచేశారన్నారు. కచ్చితంగా చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. విద్యార్థినులు, యువతుల రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందన్నారు. ఇటువంటి ఘటనలు చోటు చేసుకున్నప్పుడు పోలీసు శాఖ కూడా మరింత పకడ్బందీగా చర్యలు చేపట్టడంతో పాటు బాధిత వర్గం ఆవేదనను, భావోద్వేగాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. తోటి విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడితే విద్యార్థులు ఆందోళనకు లోనవుతారని తెలిపారు. కోల్‌కతాలోని ఆర్జీకర్ మెడికల్ కాలేజీలో చోటు చేసుకున్న అత్యాచార, హత్య ఘటన సమయంలో మెడికోలు ఆందోళనలు చేయడాన్ని దృష్టిలో ఉంచుకోవాలన్నారు. విద్యార్థులకు, యువతులకు భరోసా, ధైర్యం కల్పించాల్సిన బాధ్యత పోలీసులు తీసుకోవాలని సూచించారు. రాజమండ్రి ఘటన నేపథ్యంలో అనుసరించాల్సిన జాగ్రత్తలు, చర్యల గురించి హోంశాఖ మంత్రి అనిత, డీజీపీకి తెలియజేయనున్నట్లు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. కిమ్స్ ఆస్పత్రిలో ఏజీఎం దీపక్ వేధింపులతో అధిక మోతాదులో మత్తుమందు తీసుకుని ఆత్మహ త్యాయత్నానికి పాల్పడిన ఫార్మసిస్ట్ నాగాంజలి చికిత్స పొందుతూ మృతిచెందింది. 12 రోజుల పాటు వెంటిలేటర్‌పై మృత్యువుతో పోరాడిన ఆమె.. చివరకు ఓడిపోయింది. దీంతో నాగాంజలి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజమండ్రి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పోస్టుమార్టం పూర్తి అయిన అనంతరం ఆమె స్వగ్రామం ఏలూరు జిల్లా జీలుగుమిల్లీ మండలం రౌతుగూడెం స్వగృహానికి నాగాంజలి పార్థివదేహం చేరుకుంది. అంబులెన్స్ లో మృతదేహాన్ని స్వగృహానికి చేర్చారు అధికారులు. అంజలి నివాస వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జీలుగుమిల్లీ పోలీసులు భద్రత ఏర్పాట్లు చేశారు.

## కబడ్డీ క్రీడాకారునికి ఎమ్మెల్యే పద్మావతి అభినందనలు

కోదాడ, ఏప్రిల్ 4 (సాక్ష్యం):

జాతీయస్థాయి క్రీడల్లో రాణిస్తూ కోదాడ నియోజకవర్గానికి వన్నె తెస్తున్న క్రీడాకారులు అభినందనీయులని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తం



అన్నారు. శుక్రవారం కోదాడ కె ఆర్ ఆర్ డిగ్రీ కళాశాలలో ఒడిస్సా రాష్ట్రంలోని కటక్ లో జరిగిన 71వ జాతీయస్థాయి సీనియర్ కబడ్డీ పోటీల్లో తెలంగాణ రాష్ట్ర కబడ్డీ జట్టుకు కెప్టెన్ గా వ్యవహరించిన కోదాడ గోల్డెన్ స్పోర్ట్స్ క్లబ్ క్రీడాకారుడు సంతోష్ ను, జాతీయ కబడ్డీ క్రీడాకారుడు , కబడ్డీ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నామా నరసింహారావు లను అభినందించి మాట్లాడారు. గ్రామీణ క్రీడా కబడ్డీకి పూర్వ వైభవం తేవాలన్నారు. క్రీడాకారులకు, క్రీడల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రాణి , రిటైర్డ్ ప్రిన్సిపల్ అందె సత్యం, ఫిజికల్ డైరెక్టర్ ఫ్రాన్సిస్ ,రామారావు, అర్వపల్లి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టం వివరాలు సేకరించాలి

### అకాల వర్షాలు వలన పంట నష్టం జరిగిన పంటలు పరిశీలించిన మంత్రి సీతక్క

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 04 (సాక్ష్యం న్యూస్)

ములుగు జిల్లాలోని గోవిందరావుపేట మండలంలోని కర్లపల్లి





రెవెన్యూ గ్రామంలోనీ అమృతండా, చంద్రు తండా, కర్లపల్లి, లక్ష్మీపురం, మోద్దులగూడెం గ్రామాలలో అకాల వర్షం వలన పంట నష్టం జరిగినటువంటి పంట క్షేత్రాలను శుక్రవారం రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క పర్యటించి పంట నష్టం జరిగినటువంటి రైతుల వివరాలు సేకరించమని వ్యవసాయ శాఖను మంత్రి సీతక్క ఆదేశించారూ సంబంధిత పంట నష్టం జరిగినటువంటి గ్రామాలలో టీం పర్యటించి పంట నష్టం వివరాలను సేకరించి జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి నివేదిక సమర్పించడం జరుగుతుంది. ప్రాథమిక నివేదిక ప్రకారం 650 ఎకరాలు నష్టం జరిగినట్లు నివేదించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్, మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ సహాయ సంచాలకులు ఏటూరు నాగారం, తహసిల్దారు, ఎంపీడీవో, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు గొల్లపెల్లి రాజేంధర్ గౌడ్, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నిసార్లు విన్న తనీవి తీరని గాథా రామాయణం: కలెక్టర్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,ఏప్రిల్ 04 ,(సాక్ష్యం న్యూస్)

దేశ విదేశాల నుండి శ్రీ సీతారామచంద్ర స్వామిని దర్శించుకునే భక్త జనానికి వినుల విందైన సంగీతంతో పాటు, మైమరిపించే




గానామృతంతో భక్తజనం పులకించడానికి ఎన్నిసార్లు విన్న తనివి తీరని రామాయణ గాధ భద్రాచల సీతారామ చంద్ర స్వామిదని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శుక్రవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏ ఆర్ మ్యూజికల్స్ సంస్థ వారు రూపొందించిన రామం భజే ఆడియో పాట సిడిని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి చరిత్ర ఎన్ని సార్లు చదివినా, పాటలు విన్న తనివి తీరదని, అటువంటి సీతారామచంద్ర స్వామి కొలుస్తూ ఆయన చరిత్రను పాట రూపంలో రూపొందించి భక్తుల దరికి చేరడంలో కృషిచేసిన ఏఆర్ మ్యూజికల్స్ సంస్థ సభ్యులకు ఈ సందర్భంగా అభినందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఆర్ మ్యూజిక్ అధ్యక్షులు శ్రీరామ్, రమేష్, హరినాథ్, సభ్యులు రచయిత మూర్తి, గాత్రం అరుణ రామ్, సంగీతం దేవి ప్రేమ్, వీరభద్రరావు లక్ష్మి శివరాంజీ, విశ్వనాథ్, తదితరులు, పాల్గొన్నారు.

# వైద్య సేవలపై రోగులకు నమ్మకం కల్పించాలి

**మెరుగైన వైద్య సేవలు అందించాలి**

**వైద్యులు దేవులతో సమానం**

**వైద్య సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలి**

**రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క**

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 04(సాక్ష్యం న్యూస్):

పలు రకాల వ్యాధులతో బాధపడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం వస్తున్న రోగులకు వైద్యం అందిస్తున్న డాక్టర్లపై నమ్మకం కలిగే విధంగా వైద్య సేవలు అందించాలని, మెరుగైన వైద్య సేవలు అందించడానికి వైద్య సిబ్బంది కృషి చేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం జిల్లా ప్రధాన ఆసుపత్రి సమావేశ మందిరంలో జిల్లా లో పనిచేస్తున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, ప్రోగ్రాం ఆఫీసర్స్ , మెడికల్ ఆఫీసర్స్, ప్రధాన ఆసుపత్రి సూపరింటెంట్, జిల్లా వైద్య నిపుణులు , మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్, సిబ్బందితో రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి



చందర్ లతో కలిసి అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి జిల్లా లో రోగులకు అందిస్తున్న వైద్యం పై పి హెచ్ సి ల వారిగా సమీక్షించారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ సాధారణ ప్రజలే మనకు దేవుళ్ళుగా భావించి మానవీయ కోణంలో, జనంతో మమేకమై ప్రజలు గుర్తించుకునేటట్లు, ప్రేమ ఆప్యాయతలతో మెరుగైన వైద్య సేవలు అందించాలని అప్పుడే సాధారణ ప్రజలకు వైద్య ఆరోగ్యశాఖ పట్ల నమ్మకం కలుగుతుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు డాక్టర్లను దేవుళ్ళుగా భావిస్తారని తెలిపారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి వైద్య సేవలు అందిస్తున్న వైద్యులు దేవుళ్ళతో సమానమని, వైద్యులు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రైవేట్ ఆస్పత్రులకు దీటుగా వైద్య సేవలు అందించిన పక్షంలో రోగులు ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించరనీ, రోగులు ప్రైవేట్ ఆస్పత్రులు పోకుండా సేవలందించాలని అన్నారు. జిల్లాలో ములుగు, ఏటూరు నాగారంలో ప్రధాన ఆస్పత్రిలో ఉన్నాయని, ప్రధాన ఆస్పత్రులతో పాటు ఇతర ఆసుపత్రులలో యువ వైద్యులు ఉన్నారని మానవతా దృక్పథంతో వైద్య సేవలు అందించాలని అన్నారు. ఆస్పత్రిలో పనిచేస్తున్న వైద్య సిబ్బంది 24 గంటల పాటు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని, సీజనల్ వ్యాధులపై గ్రామాలలో అవగాహన సదస్సు నిర్వహించాలని ఆదేశించారు. వైద్య సిబ్బంది జవాబు తనంగా ఉంటూ వైద్య సేవలను కొనసాగించాలని, ప్రతి మండల కేంద్రంలో 108 వాహనాన్ని ఏర్పాటు చేసుకోవాలనే అన్నారు. అత్యవసర సమయాలలో మెరుగైన వైద్య సేవలు అందించడానికి 108 సిబ్బంది 15 నిమిషాలలో ప్రభుత్వ ఆసుపత్రికి చేర్పించాలని అన్నారు. ఎండాకాలంలో వచ్చే ఆరోగ్య సమస్యల పట్ల తీసుకునే జాగ్రత్తల పట్ల ఆరోగ్యశాఖ అవగాహన కార్యక్రమాలను చేయాలని , ఆరోగ్య సిబ్బందికి ఎప్పటికప్పుడు సమీక్ష



సమావేశాలను నిర్వహించుకుని జిల్లాలో చేయవలసిన సేవలను సమీక్షించుకోవాలని జిల్లా అధికారులను సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సమకూర్చవాల్సిన మౌలిక సదుపాయాల పై నివేదిక సమర్పించాలని, నిధులను మంజూరు చేస్తానని మంత్రి తెలిపారు. జిల్లా పేరును వైద్య సేవలో రాష్ట్రంలో ముందంజలో ఉంచాలని మంత్రి కోరారు. జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. మాట్లాడుతూ ఎండాకాలంలో ఏర్పడే ఆరోగ్య సమస్యలకు తగినన్ని మందులను అందుబాటులో ఉంచుకోవాలని, మందుల కొరత ఉన్నట్లయితే నా దృష్టికి తీసుకురావాలని నిధులను మంజూరు చేసి మందులను సమకూరుస్తామని అధికారులకు తెలిపారు. జిల్లా ప్రధాన ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల ఆప్యాయతతో పలకరించి, మెరుగైన వైద్య సేవలను అందించాలని, సమస్యల పట్ల వారికి ఓపికతో అవగాహన కల్పించి తదుపరి వైద్య సేవల పట్ల వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెంట్ జగదీశ్వర్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్ లాల్, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ చంద్రకాంత్ డాక్టర్ పవన్ కుమార్ డాక్టర్ రణధీర్ జిల్లా ప్రధాన ఆస్పత్రి వైద్య నిపుణులు డాక్టర్ కిషోర్ డాక్టర్ ప్రేమ్ సింగ్ గైనకాలజిస్టులు ఆర్థోపెడిక్స్ జనరల్ మెడిసిన్ ఛాతి వైద్య నిపుణులు కంటి వైద్య నిపుణులు చర్మ వైద్య నిపుణులు మరియు డెమో సంపత్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, పూర్ణ సంపత్ రావు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలి: ఉత్తమ్ కుమార్ రెడ్డి

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఏప్రిల్ 04,( సాక్ష్యం న్యూస్ )

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా అందిస్తున్న సన్న బియ్యం పథకాన్ని ఎలాంటి అవకతవకలు లేకుండా పకడ్బందీగా అమలు చేయాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తో కలిసి సన్న బియ్యం పంపిణీ పై అన్ని జిల్లాల కలెక్టర్ల తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ కు భద్రాచలం ఆర్డీవో కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాటాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ప్రభుత్వం పేద ప్రజల కోసం సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందని తెలిపారు.సన్న బియ్యం పంపిణీ పథకాన్ని జిల్లా కలెక్టర్ లు వారి జిల్లాలలోని అన్ని మండలాల్లో వైభవంగా ప్రారంభోత్సవాలు చేయాలని తెలిపారు. సన్న బియ్యం పంపిణీ పథకం ప్రారంభోత్సవానికి స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రులు, ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని సూచించారు. ఇట్టి కార్యక్రమానికి పత్రికలు, ఛానళ్లలో పెద్ద ఎత్తున ప్రచారం కల్పించాలని సూచించారు. సన్న బియ్యం తరలింపు రవాణాలో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని



తెలిపారు. చౌక ధరల దుకాణాల వద్ద మహిళలకు, పురుషులకు ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేయాలన్నారు. మంచి నీటి, నీడ సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ప్రభుత్వం రూ.40 కు కిలో బియ్యం కొనుగోలు చేసి ఒక్కొక్క వ్యక్తికి 6 కిలోల చొప్పున అందించడం జరుగుతున్నదని, సన్న బియ్యానికి మంచి డిమాండ్ ఉన్నందున బియ్యం పంపిణీలో అవకతవకలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని, బియ్యం పక్కదారి పట్టకుండా పటిష్ఠ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజాపాలన గ్రామసభలలో నూతన రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారుల విచారణ ప్రక్రియను వేగవంతం చేసేందుకు ప్రత్యేక టీములను ఏర్పాటు చేసి త్వరిత గతిన విచారణ ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు. సన్న బియ్యం పంపిణీ వల్ల రేషన్ కార్డులు జారీ చేయాల్సి ఉన్నదని అందువల్ల విచారణ ప్రక్రియను ప్రభుత్వ మార్గదర్శకాల



ప్రకారం పారదర్శకంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించి అనర్హులను గుర్తించి కార్డులను మంజూరుచేయాలని పేర్కొన్నారు.ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ ఇప్పటికే అన్ని జిల్లాలలో కలెక్టర్లు సన్న బియ్యం పథకాన్ని చాలా చక్కగా అమలు చేస్తున్నారని అభినందించారు. ప్రణాళిక బద్దంగా సన్న బియ్యం పంపిణీ పథకాన్ని క్షేత్ర స్థాయిలో అమలు చేయాలని సూచించారు. ప్రతి మండలంలో చౌక ధరల దుకాణం వద్ద లబ్ధిదారులు బారులు తీరకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. బియ్యం రవాణాలో లోపాలు లేకుండా ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లతో సమావేశం ఏర్పాటు చేయాలని తెలిపారు. సన్న బియ్యం పంపిణీ విషయంలో ఎక్కడైనా లోపాలు తలెత్తితే వెంటనే ప్రభుత్వానికి తెలియచేయాలని తెలిపారు. ప్రభుత్వం చాలా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రచారం కల్పించి ప్రజల్లో అవగాహన తీసుకు రావాలని సూచించారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా చౌక ధరల దుకాణాల కు సన్న బియ్యం తరలించామని తెలిపారు. ఇప్పటికే ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించామని ఎక్కడా కూడా అవకతవకలు లేకుండా సక్రమంగా నిర్ణీత సమయంలో రవాణా చేసేలా తగు జాగ్రత్తలు తీసుకున్నామని తెలిపారు. రెవెన్యూ అదనపు కలెక్టర్, పౌరసరఫరాల అధికారులు, చౌక ధరల దుకాణ యజమానులతో ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం జిల్లాలోని అన్ని మండలాల్లో, మున్సిపాల్టీల్లో నూతన రేషన్ కార్డుల దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో విచారిస్తున్నామని తెలిపారు. ఎలాంటి అవకతవకలు జరగకుండా అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సన్న బియ్యం పంపిణీ చేస్తామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, పౌరసరఫరాల శాఖ అధికారి రుక్మిణి, పౌరసరఫరాల శాఖ మేనేజర్ త్రినాధ్ బాబు , తదితరులు , పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగపరచుకోవాలి: కలెక్టర్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఏప్రిల్ 04 ,(సాక్ష్యం న్యూస్ ),

రాజీవ్ యువ వికాసం పథకాన్ని అందరు సద్వినియోగపరుచుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని బీసీ, ఎంబీసీ, బీసీ ఫెడరేషన్ , (ఈ బి సి, ముదిరాజ్, మున్నూరుకాపు, యాదవ మరియు లింగాయత్) కులాలకు చెందిన వారు అర్హులని, రాజీవ్ యువ వికాసం ద్వారా యువతీ, యువకులు ఆర్థిక అభివృద్ధి, స్వయం ఉపాధిని పెంపొందించుకునే లక్ష్యంగా ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని అందుకు ఈ కులాల వారు టీజీవో బి ఎం ఎం




ఈ డబ్ల్యూ ఎస్) నిరుద్యోగులైన యువతీ, యువకులు రాజీవ్ యువ వికాసం పథకానికి వెబ్సైట్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని ప్రకటనలో తెలిపారు. ఈ పథకమునకు బీసీ, ఎంబీసీ(సంచార జాతుల వారు) బీసీ, ఫెడరేషన్ (రజక, నాయి బ్రాహ్మణ, వడ్డెర, బట్రాజు, కృష్ణ బలిజ,పూసల సగర,ఉప్పర, వాల్మీకి,బోయ, కుమ్మరి,శాలివాహన, విశ్వబ్రాహ్మణ, మేదర, కల్లుగీత కార్మికులు, గంగపుత్ర, పెరిక, పద్మశాలి, మేర, ఎస్ ఎన్ ఓ డబ్ల్యూ. సి జి జి.జి ఓ వి.ఇన్ వెబ్సైట్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఈ పథకమునకు దరఖాస్తులు చేసుకొని అభ్యర్థుల వయస్సు 21 సంవత్సరంల నుండి 55 సంవత్సరంల వరకు (వ్యవసాయ సంబంధ వృత్తులకు 60 సంవత్సరములు) జులై 1 నుండి, 2025 నాటి వరకు) నిండి ఉ ఒడాలని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తీసుకున్న కుల ధ్రువీకరణ పత్రము, ఆదాయ ధ్రువీకరణ పత్రము (గ్రామీణ ప్రాంతం వారికి రూ.1,50,000లు, పట్టణ ప్రాంతం వారికి రూ.2,00,000లు ఉ ఒడాలని, ఒక కుటుంబంలో ఒకరు మాత్రమే అర్హులని, దివ్యాంగులకు సదరం ధ్రువీకరణ పత్రము జత పరచాలని, వ్యవసాయ ఆధారిత వృత్తులకు పట్టేదారు పాసుపుస్తకం జత చేయాలని, ట్రాన్స్పోర్ట్ సెక్టార్ (ఆటో, అప్పి ఆటో) వారు పర్మినెంట్ లైసెన్స్ జతపరచాలని, అలాగే దరఖాస్తు తో పాటు ఆధార్ కార్డు, కులం మరియు ఆదాయ ధృవీకరణ పత్రములు, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, పాన్ కార్డు జత చేసి ఈ నెల 14 వ తారీఖు వరకు ఆన్లైన్ వెబ్సైట్ ద్వారా దరఖాస్తులుకొని, గ్రామీణ ప్రాంతం వారైతే మండల ప్రజాపరిషత్ అభివృద్ధి కార్యాలయం లోనూ, పట్టణ ప్రాంతం వారు అయితే మున్సిపాలిటీ కార్యాలయంలోనూ దరఖాస్తులను సమర్పించాలన్నారు. ఈ పథకాల కింద సబ్సిడీ యూనిట్ విలువ 50 వేల యూనిట్కు 100 శాతం సబ్సిడీ ఉంటుందని, 50,001 నుండి లక్ష రూపాయల యూనిట్కు 90 శాతం సబ్సిడీ, 10శాతం బ్యాంకు రుణము, 1,00,001 నుండి 2 లక్షల యూనిట్కు 80 శాతం సబ్సిడీ 20 శాతం బ్యాంకు రుణం,2,00,001 నుండి నాలుగు లక్షల యూనిట్కు 70 శాతంసబ్సిడీ 30 శాతం బ్యాంకు రుణం లభిస్తుందని, మైనర్ ఇరిగేషన్ యూనిట్కు 100 శాతం సబ్సిడీ ఉంటుందని ఆయన అన్నారు. కావునా ఈ సదవకాశాన్ని నిరుద్యోగ వెనుకబడిన తరగతుల యువతి, యువకులు వినియోగించు కోవాలని ఆయన కోరారు.

## బాలికల ఆత్మరక్షణే ప్రధాన ధ్యేయంగా ప్రత్యేక శిక్షణ

### ఎమ్మెల్యే నాయిని

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో ( సాక్ష్యం న్యూస్ ):

ఆత్మరక్షణ శిక్షణ ప్రతి విద్యార్థికి అవసరమని వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. జే ఎన్ ఎస్ ఇండోర్ స్టేడియంలో బాలికల స్వీయ రక్షణకై యు ఎస్ ఏ లో స్థిరపడ్డ గ్రాండ్ మాస్టర్ గూడూరు సుధాకర్ చే (బ్రూస్) ఆత్మరక్షణ మెలుకువళ (సెల్ఫ్ డిఫెన్స్) శిక్షణ శిబిరాన్ని నాయిని రాజేందర్ రెడ్డి , హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య , కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి , జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ బాలికలపై పెరుగుతున్న నేరాల సంఖ్యను దృష్టిలో ఉ ంచుకుని వారి భద్రతను నిర్ధారించడానికి పాఠశాలల్లో వారికి ఆత్మరక్షణ శిక్షణ ఇవ్వాలని అన్నారు. ఆత్మరక్షణ శిక్షణ అనేది ఒక జీవిత నైపుణ్యం అని ఇది అమ్మాయిలు తమ పరిసరాల గురించి మరింత అవగాహన కలిగి ఉండటానికి ఏ సమయంలోనైనా ఊహించని వాటికి ఎదుర్కొన దానికి సిద్ధంగా ఉండటానికి సహాయపడుతుందని అన్నారు. బాలికలకు ఆత్మరక్షణ , ఆరోగ్యం , ఫిట్నెస్ ఆత్మబలాభివృద్ధిని నేర్పించడం ద్వారా వారికి సాధికారత కల్పించినట్టు అవుతుందని



అన్నారు. బాలికలు వారి ఆత్మరక్షణపై అవగాహన కలిగి ఉండడం ఎంతో అవసరమని అలాగే సెల్ఫ్ డిఫెన్స్ కోర్సు తీసుకోవడం వలన వారిని వారు కాపాడుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్పోర్ట్స్ అధికారి , టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ బిన్నీ లక్ష్మన్ , యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోట పవన్ తదితరులు పాల్గొన్నారు.



## ఐఎన్‌టిఎస్ఓలో శ్రీచైతన్య విజయభేరి

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఏప్రిల్ 04,(సాక్ష్యం న్యూస్)
జాతీయస్థాయిలో జరిగిన ఐ ఎన్ టి ఎస్ ఓ లో శ్రీ చైతన్య విద్యార్థుల విజయభేరి మ్రో గించారనీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు యుగంధర్ తెలిపారు . శుక్రవారం మణుగూరు మండలం గుట్ట మల్లారంలో గల శ్రీ



చైతన్య పాఠశాల విద్యార్థులు ఇటీవల వెలువడిన ఐ ఎన్ టి ఎస్ ఓ ఫలితాలలో ప్రతిభ చూపి బహుమతులు గెలుపొందారనీ ఆయన తెలిపారు. అనంతరం మాట్లాడుతూ అరవతరగతి చెందిన కె.హర్షిత్ గ్రాండ్ ప్రైజ్ లాప్టాప్ గోల్డ్ మెడల్ మెరిట్ సర్టిఫికెట్ గెలుపొందాడన్నారు. ఏ టి ఎస్ ఓ లో 22 మంది విద్యార్థులు ఈ టి ఎస్ ఓ 39 మంది విద్యార్థు లు జిటిఎస్ఓ 19 మంది విద్యార్థులు ఎంటీఎస్ఓ 59 మంది విద్యార్థులు ఎస్ టి ఎస్ ఓ 24 మంది విద్యార్థులు 35 మంది విద్యార్థులు ఇవిఎస్ఓ 14 మంది విద్యార్థులు మొత్తం 212 మంది విద్యార్థులు గెలుపొందారనీ అన్నారు. పాఠశాల స్థాయిలోనే కాకుండా నేషనల్ లెవెల్ పరీక్షల్లో సత్తా చూపటం ఒక శ్రీ చైతన్య విద్యార్థుల వల్లే అవుతుందని తమ విద్యార్థులు నేషనల్ లెవెల్ పరీక్షల్లో పాల్గొని విద్యార్థులు తమ సత్తా చాటుతున్నారని పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు .విద్యార్థుల విజయానికి ఉపాధ్యాయుల సహకారం ఎంతో ఉందని కొనియాడారు .ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య అకాడమిక్ డీన్ భాస్కర్ రెడ్డి సి బ్యాచ్ ఇంచార్జ్ కొమరయ్య ఐ ఎన్ టి ఎస్ ఓ ఇంచార్జ్ , విద్యార్థులు ,తల్లిదండ్రులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, తదితరులు, పాల్గొన్నారు.

## విలేకరులకు పాసులు జారీ చేస్తాం: తుమ్మల

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,ఏప్రిల్ 04 ,(సాక్ష్యం న్యూస్ ),
గతసాంప్రదాయాన్ని కొనసాగిస్తూ భద్రాచలం జరిగే సీతారాముల కళ్యాణం, పట్టాభి షేకం కు హాజరయ్యే విలేకరులకు జిల్లా యంత్రాంగం పాసులు జారీ చేస్తుందని, దీనిపై ఎటువంటి భయాందోళన చెందాల్సిన పనిలేదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోకాలంగా విలేకరులు రాముడి సేవలో ఉంటూ భద్రాద్రి అభివృద్ధికి కృషి చేస్తున్నారని వారికి గతంలో ఏ విధంగా శ్రీరామనవమి పాసులు జారీ చేశారో అదే విధంగా ఈ ఏడాది కూడా సమాచార శాఖ ద్వారా విలేకరులకు పాసులు పంపిణీ చేస్తారని, ఈ విషయంపై జిల్లా కలెక్టర్ ను ఆదేశించినట్లు తెలిపారు. శ్రీరామనవమి ఉత్సవానికి విలేకరులకు పాసులు పంపిణీ చేస్తామని తెలియజేయడంతో భద్రాచలంలోని విలేకరులు ,విలేకరుల సంఘాలు, మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## భర్తను హత్య చేసిన స్వప్న అరెస్టు రిమాండ్ కు తరలింపు

### ఏటూరు నాగారం సిఐ అనుముల శ్రీనివాస్

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 04(సాక్ష్యం న్యూస్)
ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలంలోని రొయ్యూరు గ్రామానికి చెందిన మండపు సమ్మయ్య ను భార్య స్వప్న మద్యం మత్తులో భర్తను హత్య చేసిన స్వప్నను శుక్రవారం అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కు తరలించడం జరిగింది ని ఏటూరు నాగారం సిఐ అనుముల శ్రీనివాస్.ఎస్సై తాజుద్దీన్ తెలిపారు . కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టడం జరిగింది. భార్య భర్తలు ప్రతిరోజూ నిత్యం మద్యానికి బానిసై తరచూ గొడవ పడుతూ ఉండేవారూ మద్యం మత్తులో భర్తను తీవ్రంగా కర్రతో కొట్టడంతో చనిపోవడం జరిగింది అన్నారు. మద్యానికి ముత్తు పదార్థాలకు బానిసలై క్షణకావేశంలో. మత్తులో ఉండి వారు ఏం చేస్తున్నారో వారికి తెలియని పరిస్థితి చోటు చేసుకుంటుంది. ఏజెన్సీ గ్రామీణ ప్రాంత ప్రజలు యువత చెడు అలవాట్లకు మద్యానికి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని బంగారు భవిష్యత్తును తమ చేతులారా నాశనం చేసుకోవద్దని అన్నారు. గంజాయి లాంటి మత్తు పదార్థాలు. గుడుంబా మహమ్మారిని అరికట్టడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో మత్తు పదార్థాలు గుడుంబా విక్రయించిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## సేవ పరమ ధర్మ సమస్త ఆధ్వర్యంలో చలివేంద్రాలు ప్రారంభం

బొల్లారం ఏప్రిల్ 4 (సాక్ష్యం న్యూస్):
మల్కాజిగిరి నియోజకవర్గం లోని బొల్లారంలో సేవ పరమో ధర్మ సమస్త వ్యవస్థాపకులు విజయ్ కుమార్ గైక్వాడ్ ఆధ్వర్యంలో బొల్లారం లోని మూడు




ప్రాంతాలలో చలివేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మీడియా ప్రతినిధి మేడ మల్లేశం, శంకర్ భాటియా, రహమతుల్లా, గోపాల్, రాచయ్య, ప్రసాద్, రవీందర్ నాథ్, జోసఫ్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సేవ పరమో ధర్మ వ్యవస్థాపకులు విజయ్ కుమార్ గైక్వాడ్ మాట్లాడుతూ సమస్త తరఫున అనేక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అన్న వితరణ, అనాథాశ్రమాలలో సేవా, శ్రమదానం, వృద్ధాప్య గృహాలలో సేవ, ఇతరాత్ర సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. సేవ కార్యక్రమాలలో పాల్గొనాలని వాలంటీర్స్ ను ఆహ్వానిస్తున్నామని, విజయకుమార్ గైక్వాడ్ తెలిపారు.

### రంగాపురంలో ఆరంభమైన ఆలయ సప్తమ బ్రహ్మోత్సవాలు

నర్సంపేట ఏప్రిల్ 4 ( సాక్ష్యం న్యూస్ ) :
వరంగల్ జిల్లా ఖానాపురం మండలం రంగాపురం గ్రామంలోని శ్రీ కోదండ రామచంద్ర స్వామి ఆలయ సప్తమ బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఆలయ కమిటి ఆద్వర్యంలో వేద బ్రాహ్మణులచే పూజ కార్యక్రమాలు నిర్వహించారు. నభా ప్రార్థన విష్వక్సేన ఆరాధన ప్ుణ్యావాచనం, రక్షాబంధనం, ఋత్విక్ గ్వరణం, మృత్సంగ్రహణం, అంకురార్పణ, యాగశాల ప్రవేశం, మూర్తి కుంభారాధన, అగ్ని ప్రతిష్ఠ, ధ్వజారోహణం , గరుధ హెూమం (సంతానార్థులకు గరుడ ప్రసాద వితరణ) బలిహరణం, ఆరగింపు, మంగళ శాసనం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటి బాధ్యులు ,భక్తులు పాల్గోన్నారు.



# అధికారులు విధులకు సకాలంలో హాజరు కావాలి: కలెక్టర్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఏప్రిల్ 04,( సాక్ష్యం న్యూస్)
శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం సీతారామచంద్రస్వామి కళ్యాణం పట్టాభిషేకం మహోత్సవములకు విధులు కేటాయించబడిన లైజన్ ఆఫీసర్లు, అనారోగ్యంతో ఉన్న వారి పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. సంబంధిత అధికారులు పోలీస్ సహకారం అన్నారు. ఏమైనా సమస్య ఉంటే వెంటనే వాకిటాకిల ద్వారా కంట్రోల్ రూమ్ కు తెలియజేయాలని అన్నారు. 06 తేదీ శ్రీ పర్యవేక్షణ చాలా పకడ్బందీగా ఉండాలని, సెక్టరల్ అధికారులు మీ సిబ్బందిని అప్రమత్తం చేసి భక్తులకు సహాయ






పట్టాభిషేకం మహోత్సవమునకు వివిధ సెక్టార్లలో విధులు నిర్వహించే అధికారులు 06వ తేదీ తమ విధులలో సకాలంలోహాజరు కావాలని ,నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శుక్రవారం భద్రాచలంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో శ్రీ సెక్టోరియల్ ఆఫీసర్లు వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడుతూ సెక్టార్లలో డ్యూటీలు కేటాయించబడిన అధికారులు 06 వోతేదీ ఉదయం విధులలో చేరుకొని భక్తులు వీఐపీలు, వీవీఐపీలు వారి సెక్టార్లలో కూర్చునే విధంగా చూడాలని, వృద్ధులు, చిన్నపిల్లలు, మహిళలు, సీనియర్ సిటిజన్లను, తప్పనిసరిగా తీసుకోవాలని, ఎవరైనా భక్తులు అస్వస్థతకు గురి అయితే వెంటనే దగ్గరలో ఉన్న వైద్య శిబిరానికి తరలించి వైద్య చికిత్సలు చేయించాలన్నారు. వీఐపీలు వివిఐపీల వెంట వచ్చే సిబ్బంది ఎవరైనా ఏమైనా గొడవలకు దిగితే పోలీస్ సహకారం తీసుకొని గొడవలు కాకుండా చూడాలని, దేవుని దగ్గర అందరం సమానమే అని వారికి నచ్చ చెప్పాలని సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు, 07 వ తారీకు పట్టాభిషేకం కార్యక్రమంకు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ స్వామివారికి ముత్యాల తలంబ్రాలు పట్టు వస్త్రాలు అందజేయడానికి వస్తున్నందున, కార్యక్రమం ఎటువంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా జరిగేలా అధికారులు కృషి చేయాలని, లైజన్ ఆఫీసర్ల సహకారాలు అందించే విధంగా చూడాలని తెలుపుతూ, శ్రీరామనవమి వేడుకలలో పాల్గొన్న సిబ్బందికి ఆర్డిఓ కార్యాలయంలో భోజన వసతి సౌకర్యాలు కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్, ఐటీడీఏ పీవో బి రాహుల్, డి ఆర్ డి ఓ విద్యాచందన, ఆర్డీవో దామోదర్ రావు, వివిధ శాఖల అధికారులు , సిబ్బంది ,తదితరులు, పాల్గొన్నారు.

# దక్షిణ అయోధ్యగా భద్రాచలం..

## భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలి: తుమ్మల

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,ఏప్రిల్ 04,( సాక్ష్యం న్యూస్ )
దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలంలో రాముడు నడయాడిన ప్రాంతం భారతదేశానికి తలమానికమని అటువంటి రాముడి కళ్యాణానికి దేశ విదేశాల నుంచి భక్తులు అధికంగా వచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మర్యాదపూర్వకంగా ప్రవర్తించి అందరూ తనివి తీర కళ్యాణం తిలకించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. స్వామి వారి కళ్యాణం వైభవపేతంగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని, భక్తుల రాకను దృష్టిలో పెట్టుకొని అందుకు తగ్గట్లు అన్ని ఏర్పాట్లు చేయడం



లోటుపాట్లు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించే విధంగా సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు అధికారులకు ఆదేశించారు. శుక్రవారం భద్రాచలంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం, పట్టాభిషేకం మహోత్సవాల నిర్వహణపై నిర్వహించినప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాముల వారి కళ్యాణానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు అందజేయడానికి వస్తున్నందున జిల్లా యంత్రాంగం సమన్వయంతో వారికి అప్పగించిన బాధ్యతలే కాకుండా తోటి అధికారుల బాధ్యతలు కూడా తీసుకొని వివిఐపీలకు, వీఐపీలకు,రామ భక్తులకు, ప్రజలకు గాని జరిగిందని, ఈనెల 06 వ తేదీన స్వామివారి కళ్యాణం ఉదయం 10:30 నుండి 12 గంటల 30 నిమిషాల వరకు జరుగుతుందని అలాగే ఏడవ తేదీన జరిగే మహా పట్టాభిషేకం ఉదయం 10:30 గంటల నుండి 12:30 గంటల వరకు జరుగుతుందన్నారు. భక్తుల సౌకర్యార్థం స్వామి వారి కళ్యాణం టికెట్లు దేవస్థానం సి ఆర్ ఓ కార్యాలయం, భద్రాచలం ఆర్డీవో కార్యాలయంలో అందుబాటులో ఉంచామని, అలాగే ఆన్లైన్లో కొనుగోలు చేసుకోవడానికి ప్రత్యేకమైన యాప్ ద్వారా అవకాశం కల్పించడం జరిగిందని అన్నారు. స్వామివారి తలంబ్రాలు, ప్రసాదాలు పంపిణీకి ప్రత్యేక కౌంటర్లు, అత్యవసర చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆయన అన్నారు. ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో 50 బెడ్లు, ప్రత్యేక వార్డు మరియు పర్ణశాలతో కలుపుకొని 13 మెడికల్ క్యాంపులు, మెడికల్ ఆఫీసర్లు సిబ్బంది సరిపడా మందులు అందుబాటులో ఉంచుకున్నామన్నారు. కళ్యాణం తిలకించడానికి మండపాన్ని 26 సెక్టార్లుగా ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి సెక్టార్కు ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని, భక్తులకు మంచినీరు, మజ్జిగ పాకెట్లు, విఐపి సెక్టర్ మొదలుకొని భక్తులకు మంచినీళ్లు టాప్స్ ఏర్పాటు చేశామని, పార్కింగ్ ప్రదేశాలతో పాటు ఏడు చోట్ల భద్రాచలం పట్టణంలో డ్రమ్ములు ఏర్పాటు చేసి గ్రామపంచాయతీ ద్వారా మంచినీటి సౌకర్యం కల్పిస్తున్నామని, అన్ని శాఖల అధికారులు సిబ్బంది సమన్వయంతో శానిటేషన్ పరంగా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నామని, కరకట్ట ప్రదేశం నుండి కళ్యాణం జరుగు స్టేడియం, భద్రాచలం పట్టణం, దేవాలయం పరిసరాలలో ఎప్పటికప్పుడు శుభ్రం చేసే విధంగా 35 చోట్ల 350 మంది గ్రామపంచాయతీ లేబర్ ను అందుబాటులో ఉంచామన్నారు. స్వామివారి తలంబ్రాలు పంపిణీకి 80 కౌంటర్లు, లడ్డూలు సరఫరాకు 19 కౌంటర్లు, ప్రతిరోజు లక్షన్నర లడ్లు, భక్తులకు అందించేలా చర్యలు తీసుకున్నామని, ఈ సంవత్సరం భక్తులకు



తలంబ్రాలు కొరత కాకుండా 200 క్వింటాళ్లు తయారుచేసి సిద్ధంగా ఉంచామన్నారు. కళ్యాణానికి తెలంగాణ సీఎం వస్తున్నందున బిపిఎల్ లో మూడు చోట్ల హెలిపాడ్లతోపాటు అదనంగా టొబాకో బోర్డులో కూడా హెలిప్యాడ్ సిద్ధంగా ఉంచుకోవాలని, భారీ కేడింగ్ తో పాటు సారపాక నుండి కళ్యాణ మండపం వరకు రోడ్డుకి ఏమైనా మరమ్మతులు ఉంటే వెంటనే చేయించుకోవాలని, గ్రామపంచాయతీ వారి సహకారంతో రోడ్డు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని ఆర్ అండ్ బి అధికారులకు ఆదేశించారు. కళ్యాణము, పట్టాభిషేకం అయిపోయే




వరకు విద్యుత్ సమస్య రాకుండా చూసుకోవాలని, అవసరమైతే 500 కెపాసిటీ గల కెవి టు జనరేటర్ అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. భక్తులు గోదావరి లోకి వెళ్లకుండా భారీ కేడింగ్ ఏర్పాటు చేయాలని, రిస్క్ బోట్లు, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచుకోవాలని, స్త్రీలు బట్టలు మార్చుకునే షెల్టర్లు ఏర్పాటు చేయాలని, పర్ణశాలలో కూడా భద్రాచలంలో చేసిన విధంగా అన్ని ఏర్పాట్లు చేయాలని ఇరిగేషన్ శాఖ వారికి ఆదేశించారు. టిఎస్ఆర్టిసి ద్వారా భక్తులకు ఉదయం నుంచే కళ్యాణమండపం వచ్చే విధంగా బస్సులు నడిపించాలన్నారు. కళ్యాణము పట్టాభిషేకం అయిపోయే వరకు భద్రాచలంతో పాటు సారపాక ఏటపాకలలో ఉన్న బార్ షాపులు అన్ని మూయించాలని, భద్రాచలం కు వచ్చే ప్రతి వాహనమును క్షుణ్ణంగా పరిశీలించాలని ఎక్సైజ్ శాఖ వారికి ఆదేశించారు. భద్రాచలంకు వచ్చే భక్తులు హెూటల్లో కానీ రోడ్ల పైన గాని దొరికే తినుబండారాలు నాసిరకంగా ఉండకుండా చూడవలసిన బాధ్యత ఫుడ్ ఇన్ స్పెక్టర్ పై ఉన్నందున ప్రతిరోజు చెక్ చేస్తూ ఉండాలన్నారు. అగ్నిమాపక శాఖ ద్వారా ఫైర్ ఇంజన్లు కళ్యాణ మండపం మొదలుకొని ముఖ్యమైన కూడళ్లలో అందుబాటులో ఉంచి పట్టణం మొత్తం పహారా కాస్తూ ఉండాలని అన్నారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు సరైన సమాచారం తెలిసే విధంగా సమాచార కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అధికారులందరూ తమకు అప్పగించిన బాధ్యతలను కళ్యాణం తిలకించడానికి వచ్చే భక్తులు మన బంధువుల మాదిరిగా భావించి వారికి ఎటువంటి లోటుపాట్లు జరగకుండా శ్రద్ధ తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అటవీ అభివృద్ధి సహకార సంస్థ చైర్మన్ పొదెం వీరయ్య, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకటరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ పీవో బి, రాహుల్, ఎస్పీ రోహిత్ రాజ్ ఐపీఎస్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్, ఆర్డీవో దామోదర్ రావు, ఈవో రమాదేవి, వివిధ శాఖల అధికారులు, తదితరులు ,పాల్గొన్నారు.

# కమలాపురం కార్మికుల పెండింగ్ వేతనాలు అందించాలి

## మిల్ అండ్ హమాలీ వర్కర్స్ యూనియన్ ధర్నా

నర్సంపేట ఏప్రిల్ 4 ( సాక్ష్యం న్యూస్ ) :
కమలాపురం రేయాన్స్ బిల్ట్ కార్మికులకు యాజమాన్యం చెల్లించాల్సిన వేతనాలుహౌ తదితర బెనిఫిట్స్ చెల్లించాలని డిమాండ్ చేస్తూ కార్మికులకు సంఘీభావంగా మిల్ అండ్హమాలీ వర్కర్స్ యూనియన్ ఏ ఐ ఎఫ్ టి యు (న్యూ) అనుబంధం ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా నర్సంపేట ఆర్డీవో కార్యాలయం ముందు శుక్రవారం ధర్నా చేసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అఖిల భారత కార్మిక సంఘాల సమైక్య (న్యూ) ఏ ఐ ఎఫ్ టి యు (న్యూ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మోడెం మల్లేశం మాట్లాడుతూ 1979 లో స్థాపించబడిన బిల్ట్ రేయన్స్ పరిశ్రమ సుమారుగా ప్రత్యక్షంగా పరోక్షంగా పదివేల మందికి జీవనోపాధిని కల్పించింది. కానీ బిల్ట్ యాజమాన్యం 2014లో ఎలాంటి లాకౌట్ ప్రకటించకుండా పరిశ్రమను మూసివేసినది. దీనితో ప్రత్యక్షంగా పనిచేసిన 650 కార్మికులకు కుటుంబాలకు ఉపాధి లేకుండా పోయి ఈ రోజు



చెట్టుకొకరు పుట్టకొకరుగా కార్మికులు చెల్లాచెదరైనారు. యాజమాన్యం పరిశ్రమను మూసివేసినప్పటినుండి కార్మికులు అనేక ఆందోళనలు పోరాటాలు చేసినారు. చివరకు లేబర్ కోర్టు ను కార్మికులు ఆశ్రయించగా కార్మికులకు రావలసిన వేతనాలు జీతభత్యాలు పిఎఫ్ తదితర బెనిఫిట్స్ చెల్లించాలని లేబర్ కోర్టు తీర్పు ఇచ్చినది. కానీ లేబర్ కోర్టు తీర్పుకు భిన్నంగా కార్మిక సంఘాల నాయకులు యాజమాన్యాలతో కుమ్మక్కై కార్మికులకు రావాల్సిన కోట్ల రూపాయలను రాకుండా చేసి అనేక అక్రమాలకు అవినీతికి పాల్పడ్డారన్నారు.
ఎన్నికల ముందు వివిధ రాజకీయ పార్టీల నాయకులు మేము అధికారంలోకి వచ్చాక బిల్ట్ పరిశ్రమను తెరిపిస్తామని కార్మికులకు ఉపాధి కల్పిస్తామని ఉపన్యాసాలు ఇచ్చారు. కానీ అధికారంలోకి వచ్చాక కార్మికులకు ఇచ్చిన హామీని మర్చిపోయి యాజమాన్యాలకు అనుకూలంగా వ్యవహరిస్తూ కార్మికుల పొట్టలు కొడుతున్నారు. ఇదే అదనుగా భావించిన యాజమాన్యం తమ పరిశ్రమ భూములు మొత్తాన్ని ఇతర కంపెనీకి అమ్మేసుకుని చేతులు దులుపుకుంది. కార్మికులకు ఒకవైపు కార్మిక సంఘాలు యాజమాన్యాలతో కుమ్మక్కై ద్రోహం చేశారు. మరోవైపు పాలకులు యాజమాన్యాలతో కలిసి కార్మికుల ఉపాధిని దెబ్బతీశారు. ఇలాంటి పరిస్థితుల్లో కార్మిక వర్గం రాజకీయాలకతీతంగా ఐక్యంగా నిలబడి పోరాటాల ద్వారా మాత్రమే తమకు రావలసిన హక్కులను బెనిఫిట్స్ను పొందాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. అలాగే రేయన్స్ బిల్ట్ పరిశ్రమ ఆస్తులను కొనుగోలు చేస్తున్న నూతన యాజమాన్యాలు కార్మికులకు రావలసిన బెనిఫిట్స్ ఇవ్వకుండా ఎలాంటి పనులు చేపట్టకూడదని హెచ్చరించారు. కార్మిక వర్గం తమకు రావలసిన బెనిఫిట్స్ వచ్చేవరకు ఎలాంటి పోరాటాల కైనా సిద్ధం కావాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం జిల్లా పట్టణ నాయకులు మంద మల్లయ్య , మేరుగు జనార్ధన్ , బొల్లిన రమేష్ , ఎద్దు రాములు , బాబు , రమేష్ గౌరయ్య ఐలయ్య సదానందం నరసింగం మధు నగేష్ చంద్రయ్య అర్జున్ సారయ్య మహేష్ రవి వెంకన్న రణధీర్ రఘుపతి కృష్ణ యాకయ్య శ్రీకాంత్ మురళి ప్రశాంత్ జన్ని రాజు యాదగిరి జయకర్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండండి

**-బెట్టింగ్ యాప్, చెరువుల వద్ద ఈతకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రతలు పాటించండి**
**-ఖేడ్ ఎస్సై విద్యాచరణ్ రెడ్డి**

నారాయణఖేడ్ ఏప్రిల్4 ( సాక్ష్యం న్యూస్ )
వేసవిలో పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని నారాయణఖేడ్ ఎస్సై విద్యాచరణ్ రెడ్డి అన్నారు. శుక్రవారం నారాయణఖేడ్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం వేసవికాలంలో పిల్లలు ఈతకు చెరువులు, కుంటల వద్ద వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్త పాటించాలన్నారు.
గతంలో పిల్లలు ఈతకు వెళ్లి ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఉన్నాయన్నారు. అంతేకాకుండా ప్రస్తుతం ఐపీఎల్ కొనసాగుతుందని, పిల్లలు బెట్టింగ్ యాప్ లు వాడకుండా జాగ్రత్త పాటించాలన్నారు. సెలవులలో ఇతర గ్రామాలకు వెళుతున్నప్పుడు నాణ్యమైన వస్తువులు తమ తోడు తీసుకెళ్లాలన్నారు. ఇంటి చుట్టుపక్కల సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎక్కడైనా బెట్టింగ్ నిర్వహిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. సమాచార అందించిన వారి పేర్లు కోపంగా ఉంచుతామన్నారు.



## వైద్యాధికారిని విధుల నుండి తొలగించాలి

### బీఆర్ టీయు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు

నర్సంపేట ఏప్రిల్ 4 (సాక్ష్యం న్యూస్ ) :
వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఆశా పోస్టుల నియామకంలో అవినీతికి పాల్పడినట్టు వచ్చిన ఆరోపణలపై వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు విచారణ చేసి విధుల నుండి బహిష్కరించాలని బీఆర్ టీయు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు అన్నారు. ఈసందర్భంగా యువరాజు మాట్లాడుతూ కొత్తగా ఆశలను రిక్రూట్



చేసుకోవాలంటే హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ నుండి నోటిఫికేషన్ జారీ అయిన తర్వాతే ఆశాల నియామకాలు చేపట్టాలని సర్క్యులర్ ఉన్నప్పటికి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ అధికారి చేతివాటం తీసుకొని వరంగల్ జిల్లాలో సుమారు 20 మంది ఆశాలను ఎలా రిక్రూట్ చేశారని ప్రశ్నించారు. ఇన్చార్జి జిల్లా నర్సింగ్ అధికారిగా తప్పించి తను గతంలో నిర్వహించిన కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ తిరిగి విధులను అప్పగించడం శాఖా పరమైన చర్యలు తీసుకున్నట్లు ఎలా అవుతుందని దీని వెనకాల రాజకీయ ఒత్తిడిలు ఉన్నాయని అన్నారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ గా ఉన్న ఈ అధికారి ఆశా వర్కర్ల పైన గతంలో కూడా మానసిక ఒత్తిడికి గురిచేసి అనేక ఇబ్బందులకు గురిచేసిన అనేక ఘటనలు ఉన్నాయని అన్నారు. ఈ సమావేశంలో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పాలడుగుల రమేష్ హమాలి యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మీనారాయణ సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు సన్న బియ్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :
ప్రతి నిరుపేద కుటుంబానికి సన్నబియ్యం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని వరంగల్ పశ్చిమ శాసనన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం హన్మకొండ 29 వ డివిజన్ లో నగర మేయర్ తో కలిసి సన్న బియ్యాన్ని లబ్దిదారులకు పంపిణి చేసారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెదలందరూ తినే విధంగా సన్న బియ్యం కార్యక్రమం అందుబాటులోకి తెచ్చారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టో లో ఇచ్చిన హామీ మేరకు రేవంత్ రెడ్డి ఉగాది కానుకగా సన్నబియ్యం పంపిణిని లాంఛనంగా



ప్రారంభించడం జరిగిందన్నారు. దేశంలోనే తొలిసారిగా రేషన్ కార్డ్ దారులకు ఉచితంగా సన్న బియ్యం కార్యక్రమం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టింది. తాము తీసుకొచ్చిన సన్న బియ్యం పథకం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ పేదల కోసమే ఆలోచిస్తుందని అన్నారు. అందుకే వారి ఆకలి తీర్చేందుకు సన్న బియ్యం పథకం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఓరుగంటి పూర్ణ , మాజీ కార్పొరేటర్ బుద్ధ జగన్ , తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

కంటోన్మెంట్, కారా నా ఏప్రిల్ 4 (సాక్ష్యం న్యూస్)
వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో కారా న పోలీస్ స్టేషన్ దగ్గర ఏర్పాటు చేసిన వాటర్ క్యాంప్ ను ఎమ్మెల్యే శ్రీగణేష్ ప్రారంభించారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు దాహార్తిని తీర్చడానికి స్వచ్ఛమైన, చల్లని తాగునీరు ఉచితంగా అందిస్తూ, సమాజసేవ చేస్తున్న వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ను ఎమ్మెల్యే అభినందించారు.
మానవ సేవే మాధవ సేవ అని, అన్ని మతాల కన్నా మానవత్వం గొప్పదని, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు ఎమ్మెల్యే. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ లాగా ఇతర సంస్థలు కూడా




ముందుకు రావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. అడిగిన వెంటనే వాటర్ క్యాంపు ఏర్పాటు చేయడంతో పాటు నియోజకవర్గంలో ఎటివంటి సేవాకార్యక్రమాలకైనా సహాయం చేయడానికి సిద్దంగా ఉన్నామని ముందుకు వచ్చిన వాసవి క్లబ్ ఇంటర్నేషల్ సభ్యులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఎరుకుల్ల రామకృష్ణ, సెక్రటరీ గార్లపాటి శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు ఆగిరి వెంకటేశ్, ఐఇసి ఆఫీసర్స్ డిప్పుల ఆశోక్, మాశెట్టి ఉపేందర్ తదితరులతో పాటు కాంగ్రెస్ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తున్న బిజెపి

### కేంద్రంలో బిజెపి ప్రభుత్వం పడిపో వడం ఖాయం

### కాంగ్రెస్ మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్

సిద్దిపేట సాక్ష్యం న్యూస్ :
జై భీమ్ జై బాపు జై సమ్ విధన్ నినా దంతో రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొనసాగు తున్న పాదయాత్ర 2వ రోజు చిన్నకో దూరు మండలంలోని కస్తూరిపల్లి, సికింద్లపూర్,మల్లారం గ్రామాల్లో చిన్న కోడూరు కాంగ్రెస్ మండల అధ్యక్షులు మీసం మహేందర్ ఆధ్వర్యంలో కొన సాగించడం జరిగింది. ఈకార్యక్రమానికి మండల కోర్డినేటర్లుగా నిమించినటు వంటి సిద్దిపేట కౌన్సిలర్ సాఖీ ఆనంద్, జిల్లా ప్రాధానకార్యదర్శి మహమ్మద్ షాబోద్దీన్ లతో కలిసి మాట్లాడుతు ప్రపంచం దేశాల




అన్నిటిలో కన్నా అతి పెద్ద రాజ్యాంగాన్నీ నిర్మించిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మరియు అంబేద్కర్ ని పార్లమెంట్ లో బీజేపీ ఎంపీ అమిత్ షా అవమానించి రాజ్యాంగాన్ని మార్చుతామని కుట్ర చేస్తున్న బిజేపి పార్టీని గ్రామస్థాయిలో నే బొంద పెట్టాలని ఈ పాదయాత్ర సందర్భంగా పిలుపునిచ్చారు. అదే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి పేద మధ్యతరగతి కుటుంబాలు సన్న బియ్యం తినాలనే సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి సన్న బియ్యం పథకం తీ సుకువచ్చి పేద ప్రజల కడుపు నింపు తుంటే గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణను ఓర్వలేక బిజెపి నాయకులు సోషల్ మీడియాలో సన్న బియ్యం కేంద్ర ప్రభుత్వమే ఇస్తుందని గ్లోబల్స్ ప్రచారం చేయడాన్నీ ఖండిం చారు. బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉన్న రాష్ట్రాలలో సన్న బియ్యం ఎందుకు ఇవ్వడంలేదని ప్రశ్నించారు. అన్ని పార్టీల మద్దతుతో కేంద్రంలో అధికారంలో కొనసాగుతున్న బిజెపి ప్రభుత్వం త్వరలోనే కూలడం ఖాయ మని జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమం లో మండల ఉపాధ్యక్షులు సందబోయి న పరశు రాం,వికలాంగుల విభాగం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సింగరాల రాజు,ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ పొన్నా ల రాజేష్,మండల కన్వీనర్ కొమ్ము ప్రశాంత్, కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి పాకాల భూపతిరెడ్డి, ఫిషర్మెన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకట్, మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి యూసఫ్,యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు ఉడుత ప్రశాంత్, యూత్ కాంగ్రెస్ చిన్నకోడూరు మండల మాజీ అధ్యక్షులు ఉడుత జయంత్, నాయకులు నముండ్ల వినోద్ ఉడుత వేణు,మాసం శేషు,తదితరులు పాల్గొన్నారు.

## ఇరిగేషన్ అధికారులతో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు సమీక్షా

**రంగనాయక సాగర్ మల్లన్న సాగర్ కాలువుల అనుసంధానం త్వరిత గతిన పూర్తి చేయాలి**

**వచ్చే యాసంగి పంటకు శాశ్వత కాలువల నిర్మాణం చేపట్టాలి**

**ఘన్ పూర్ పంప్ హౌస్ ప్రారం బానికి సిద్ధం చేయాలి**

**ఇర్కోడ్ లిఫ్ట్ పనులు వేగవంతం చేయాలి**

**చంద్లపూర్ లిఫ్ట్,గోపులపూర్,కస్తూ రి పల్లి చెక్ డ్యామ్ పనులు ప్రారంభించాలి**

**రైతులకు వచ్చే వానాకాలం సాగు కి సాగు నీటి ఇబ్బందులు లేకుండా చూడాలి**

**సిద్దిపేట నియోజకవర్గం లో సాగు నీటి పై ఇరిగేషన్ అధికారులతో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు సమీక్షా**

సిద్దిపేట సాక్ష్యం న్యూస్ :
సిద్దిపేట నియోజకవర్గంలో ఈ సారి యాసంగి



కి తలెత్తిన సమస్యలు వచ్చే వానకాలం,యాసంగి పంటకు ఉండ కుండా చూడాలని మాజీ మంత్రి ఎమ్మె ల్యే హరీష్ రావు అన్నారు. సిద్దిపేట క్యాంప్ కార్యాలయంలో ఇరిగేషన్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతు ఈ సారి యాసంగి పంటకు సాగు నీటి ఇబ్బందు లు తలెత్తాయని,అధికారుల సమన్వ యం తో తాత్కాలిక కాలువ ఏర్పాటు కావడం వలన కొంత ఇబ్బందులు తొ లిగాయని వచ్చే యాసంగి పంట వర కు శాశ్వతంగా కాలువ ఏర్పాటు కావా లని అందుకు ప్రణాళికలు చెపట్టాల న్నారు. ఈ సారి 50వెల ఎకరాలకు సా గు నీరు ఇచ్చామని పెరిగిన ఆయకట్ట దృష్ట్యా ఆర్డి-7,ఆర్డి-8,ఆర్డి- 9 కాలువ లు త్వరితగతిన పూర్తి చేయాలని రంగనాయక సాగర్ మల్లన్న సాగర్ అనుసంధానం చేయాలని కోరారు. నియోజకవర్గం లోని పెండింగ్ పనులు, పెండింగ్ కాలువ లు వెంటనే పూర్తి చేయాలాన్నరు. ఇర్కోడ్ లిఫ్ట్ పనులు వేగవంతం చేయాలని కోరారు. చందలా పూర్ లిఫ్ట్ పనులు,కస్తూరి పల్లి,గోపు లా పూర్ చెక్ డ్యామ్ పనులు ప్రారం భం చేయాలని చెప్పారు. పెండింగ్ పనులు పూర్తి చేసి ఘన్ పూర్ పంప్ హౌస్ ప్రారంబానికి సిద్ధం చేయాలని కోరారు. సిద్దిపేట నియోజకవర్గం లో పలు గ్రామాల సాగు నీటి సమస్యల అడిగి తెల్సుకున్నారు. రైతులకు సాగు నీటి ఇబ్బందులు తలెత్తకుండా చూడా లని అధికారులకు సూచించారు.

## ఆన్ లైన్ బెట్టింగ్, డ్రగ్స్ కు యువత దూరంగా ఉండాలి

**ఆన్లైన్ బెట్టింగ్స్ కి బానిసలై ఎంతో మంది యువత ప్రాణాలు కోల్పోతు న్నారు**

**క్రీడలతో మానసికొల్లాసం.. చదువులో, ఆటల్లో పోటీపడాలి**

**చిన్న కోడూరు మండలం కెసిఆర్ వాలి బాల్ పోటీ ల బహుమతుల ప్రధానం చేసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు**

సిద్దిపేట సాక్ష్యం న్యూస్ :
ఆటల్లో చదువులో పోటీ పడాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. సిద్దిపేట క్యాంప్ కార్యాల యం లో ఇటీవల జరిగిన కెసిఆర్ వాలి బాల్ టోర్నమెంట్ బహుమతుల ప్రధా నోత్సవం లో పాల్గొన్నారు. ఈ సందర్భం గా మాట్లాడుతూ యువత ఆన్ లైన్ బెట్టింగ్స్,డ్రగ్స్ కి బానిస కావొద్దని సూ చించారు. గతంలోనే కెసిఆర్ రాష్ట్రం లో ఆన్లైన్ బెట్టింగ్స్ ను నిషేధించారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం పట్టిం చుకోకపోవడంతో ఎంతోమంది యువ త విద్యార్థులు ఉద్యోగస్తులు బెట్టింగ్ యాప్స్ బారినపడి చివరికి ప్రాణాలు కోల్పోతున్నారు. ఆన్లైన్ బెట్టింగ్స్ కి యువత దూరంగా ఉండాలని పిలుపు నిస్తున్నన్నారు మీ విలువైన జీవితాల ను బలి చేసుకోకండని చెప్పారు. జీవి తంలో పైకి వచ్చేందుకు బాగా కష్టప డండి బాగా చదవండి స్వయం ఉపాధి ఏర్పాటు చేసుకొని ఇతరులకు ఆద ర్శంగా నిలవలన్నారు. తక్కువ సమ యంలో షార్ట్ కట్ మెథడ్స్ తో ఆర్థికం గా ఎదగాలని ఆలోచనకు దూరంగా ఉండాలి. బెట్టింగ్ యాప్స్ వల్ల కుటుం బాల పరువు పోతుంది. మిమ్మల్ని కన్న తల్లిదండ్రులను గుర్తు చేసుకోండి మీ భార్య



పిల్లల్ని గుర్తు చేసుకోండి. ఆన్లైన్ బెట్టింగ్ యాప్స్ నిర్వహించే వారి పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని పీడి యాక్టులు పెట్టి అరెస్టు చేయాలని, యువతను వారి నుండి కాపాడాలని డిమాండ్ చేశారు. యువత చదువు తో పాటు,క్రీడల్లో పోటీ పడాలని చెప్పా రు. చదువు ఎంత ముఖ్యమో క్రీడలు అంతే ముఖ్యమన్నారు. ఇటీవల చిన్న కోడూరు లో నిర్వహించిన వాలి బాల్ టోర్నమెంట్ లో గెలుపొందిన క్రీడాకారు లను అభినందించారు. ఓటమి గెలుపు కు నాందని నిరంతరం పోటీ పడాల న్నారు. గెలుపొందిన గోనేపల్లి గ్రామాని కి లక్ష రూపాయాల నగదు బహుమతి, సెకండ్ థర్డ్ రన్నర్ గా నిలిచిన చంద్ల పూర్ 75వేలు,మేడి పల్లి గ్రామానికి 50 వేలు నగదు బహుమతి ట్రోపి లను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయ కులు కార్యకర్తలు క్రీడాకారులు పాల్గొ న్నారు.

## క్షేత్ర స్థాయిలో ప్రజలకు ఆరోగ్య సేవలు అందించాలి

### డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డాక్టర్ రవీంద్ర నాయక్

ఖానాపురం ఏప్రిల్ 4 ( సాక్ష్యం న్యూస్ ) :
ప్రజలకు అందుబాటులో ఉండి క్షేత్ర స్థాయిలో అందరికీ ఆరోగ్య సేవలు



అందించాలని డైరెక్టర్ ఆఫ్ హెల్త్ ఫ్యామిలీ వెల్ఫేర్ డాక్టర్ రవీంద్ర నాయక్ అన్నారు. వరంగల్ జిల్లా ఖానాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డైరెక్టర్ ఆఫ్ హెల్త్ ఫ్యామిలీ వెల్ఫేర్ డాక్టర్ రవీంద్ర నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు. రికార్డ్స్ ను తనిఖీ చేశారు. నేషనల్ హెల్త్ స్కీమ్స్ పై ఎన్సిడి ట్యూబర్క్లోసిస్ లెప్రసీ ఇమ్యునైజేషన్ , సీజనల్ వ్యాధులు ,మహిళా ఆరోగ్య కార్యక్రమాలు తదుపరి నేషనల్ ప్రోగ్రామ్స్ పై సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా క్షేత్రస్థాయిలో ప్రజలకు ఆరోగ్య కార్యక్రమాలు అమలు జరిగేలా చూడాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు నర్సంపేట డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ ప్రకాష్ టీవీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఆచార్య ఎం సి డి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రవీందర్ ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ విజయకుమార్ స్థానిక పీహెచ్ సీ వైద్యాధికారులు డాక్టర్ అరుణ్ కుమార్ డాక్టర్ జ్యోతి పల్లె దవాఖాన డాక్టర్లు డాక్టర్ కల్పన డాక్టర్ సునీత డాక్టర్ రాకేష్ హెల్త్ సూపర్ వైజర్ దామోదర్ రెడ్డి దేవిక సిహెచ్ రాజయ్య ఫార్మసిస్ట్ శ్రీనివాస్ చారి స్టాఫ్ నర్స్ చిన్ని ఎన్సీడీ స్టాఫ్ నర్స్ సబిత ఎన్ సి డి సూపర్వైజర్ ప్రకాష్ రెడ్డి వైద్య సిబ్బంది ఆశాలు పాల్గొన్నారు.

## సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో అంబలి పంపిణీ

ఆర్మూర్ సాక్ష్యం న్యూస్:
వేసవి కాలాన్ని పురస్కరించుకొని ఆర్మూర్ పట్టణంలోని సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని పార్క్ లో అంబలి పంపిణీ కార్యక్రమాన్ని చేశారు. ఈ సందర్భంగా సేవాసమితి సభ్యులు మాట్లాడుతూ వేసవికాలంలో తాపం ఏర్పడడం వల్ల శరీర ఉష్ణోగ్రతను క్రమపరిచేందుకు అంబలి దోహదపడుతుందని, తెలంగాణ ప్రజల సంస్కృతి ప్రధాని అంబలి అని, అంబలి సేవించడం వల్ల శరీర ఉష్ణోగ్రత క్రమబద్ధీకరించబడి ఆరోగ్యంగా





ఉంటారని అన్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతిరోజు సాయంత్రం అంబలి పంపిణీ కార్యక్రమం జరుగుతుందని వారు పేర్కొన్నారు. నేడు సమాజంలో మధుమూహ వ్యాధిగ్రస్తులు అధికమవడంతో అంబలి సేవించడం ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో అంబలి ఎలా ఉంటుందో పిల్లలకు తెలియడం లేదని, అందుకే పురాతన పద్ధతులను పిల్లలకు అలవాటు చేసేందుకు ఈ కార్యక్రమం దూల పడుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి సేవ సమితి సభ్యులు గంజి లక్ష్మీబాయి, కళావతి, కుసుమ, అనురాధ, జయశ్రీ, సత్య గంగవ్వ, ఇందిరమ్మ, విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంఘం రాష్ట్ర కమిటీలో ఇద్దరికీ చోటు

**రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎడల వనేష్**

**రాష్ట్ర కమిటీ సభ్యుడిగా కత్తుల భాస్కర్ రెడ్డి**

సిద్దిపేట సాక్ష్యం న్యూస్ :
తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం తెలం గాణ రాష్ట్ర 3వ మహాసభలు ఇటీవల నిజాంబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన సభలో సిద్దిపేట జిల్లా నుంచి ఇద్దరికీ





చోటు లభించింది. హుస్నాబాద్ నియో జకవర్గంలో అక్కన్నపేట మండలం రేగొండ గ్రామానికి చెందిన ఎడల వనేష్ ను రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా,చే ర్యాల మండలం పోతిరెడ్డిపల్లి గ్రామా నికి చెందిన కత్తుల భాస్కర్ రెడ్డి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. ఈ ఎన్నికకు సహకరించిన తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కార్య దర్శి పస్య పద్మ, రాష్ట్ర అధ్యక్షులు భాగం హేమంత్రావు,సిద్దిపేట జిల్లా ఇంచార్జి కొల్లూరి రాజయ్య,సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్,జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ.. రైతుల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ రైతాంగాన్ని ఏకతాటిపై నడిపించడాని కి అనేక విధాలుగా ప్రయత్నాలు చేస్తూ నే అనేక పోరాటాలు నిర్వహించామని భవిష్యత్తులో మరింత బాధ్యతతో పనిచేస్తానని తెలిపారు.

## సన్ ఫ్లవర్ కొనుగోలు కేంద్రరాలు కొంసాగించాలి

**పెండింగ్ లో ఉన్న కాలువల భూ సేకరణ పనులు పూర్తి చేయాలి**

**సిద్దిపేట జిల్లా కలెక్టర్ ని కోరిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు**

సిద్దిపేట సాక్ష్యం న్యూస్ :
సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం లో జిల్లా కలెక్టర్ మను చౌదరి తో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు సమా వేశం అయ్యారు. ఈ సందర్భంగా కలె క్టర్ ద్రుష్టి కి పలు అంశాలు తీసుకెళ్లా రు. నియోజకవర్గంలోని చిన్నకోడూరు లో పొద్దు తిరుగడు సాగు చేసిన రైతు లు ఆందోళన లో ఉన్నారని కొనుగోలు కేంద్రాలు కొనసాగించేల చొరవ చూపా లని కలెక్టర్ ని కొరారు. అదేవిదంగా నియోజకవర్గంలో కాళేశ్వరం ప్రాజెక్టు లో బాగాంగ భూసేకరణ విషయంలో జాప్యం జరుగుతుందని వేంటనే పెం డింగ్ లో ఉన్న కాలువల భూసేకరణ పనులు చెపట్టాలని సంబందిత అధి కారులను ఆదేశించాలని కలెక్టర్ ని కోరారు. నియోజకవర్గంలో ఈ యాసం గి పంటకు 50వేల ఎకరాల సాగు నీరు అందిందని ఇంకా ఆయకట్ట పెంచే దిశ గా భూసేకరణ చేయాలని దానితో రై తు లకు మేలు జరుగుతుందన్నారు.



## వరంగల్ జిల్లా కోర్టుకు బాంబు బెదిరింపులు

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :
వరంగల్ జిల్లా న్యాయస్థానానికి బాంబు బెదిరింపులు వచ్చాయి. బాంబు పెట్టినట్లు దుండగులు మెయిల్ ద్వారా సందేశం పంపారు. దీంతో పోలీసులు తనిఖీలు చేపట్టారు. మొత్తం మూడు బాంబ్ స్క్వాడ్ బృందాలు కోర్టు ప్రాంగణంలో క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టాయి. ఎలాంటి అనుమానాస్పద వస్తువులు కనిపించకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. వరంగల్ జిల్లా జడ్జి, హనుమకొండ జిల్లా జడ్జిలకు మెయిల్ ద్వారా బాంబు బెదిరింపు వచ్చినట్లు ఇంటెలిజెన్స్ అధికారులు తెలిపారు. తమిళనాడు నుంచి ఈ మెయిల్ వచ్చినట్లు గుర్తించారు.

## మైనర్స్ సెక్స్ అసహజ లైంగిక వీడి యో సోషల్ మీడియాలో ఫార్వర్డ్ చే సిన వ్యక్తిని అరెస్టు

సిద్దిపేట సాక్ష్యం న్యూస్ :
మైనర్స్ సెక్స్ అసహజ లైంగిక వీడి యో సోషల్ మీడియాలో ఫార్వర్డ్ చే సిన వ్యక్తిని అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ చేసినట్లు దుబ్బాక సీఐ తెలిపారు. ఈ సందర్భంగా దుబ్బాక సీఐ శ్రీనివాస్ కేసు వివరాలు తెలియ పరుస్తూ భూంపల్లి పోలీస్ స్టేషన్ పరిధి లోని లక్ష్మీ నగర్ గ్రామానికి చెందిన పుట్ట అనిల్ తండ్రి రాజయ్య, వయ స్సు 22 సంవత్సరాలు,గ్రామం లక్ష్మీ నగర్,మండలం మిరుదొడ్డి,జిల్లా సిద్ది పేట గత కొన్ని రోజుల క్రితం తన ఫోన్ ద్వారా మైనర్ సెక్స్ వీడియోలు చూ స్తూ అసహజ లైంగిక వీడియోను సోష ల్ మీడియాలో పోస్ట్ చేసినందున సైబ ర్ సెక్యూరిటీ అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించి పై నిందితున్ని అదుపులోకి తీసుకొని విచారించి నేరం ఒప్పుకున్నందున అతని మొబై ల్ ఫోన్ సిమ్ కార్డ్ మరియు డివిడి స్వాధీనం చేసుకొని అరెస్టు చేసి జ్యుడీ షియల్ రిమాండ్ కు పంపించడం జరిగిందని దుబ్బాక సీఐ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. సోషల్ మీడియా ను మంచికి ఉ పయోగించుకోవాలని దానివల్ల ఎన్నో లాభాలు ఉన్నాయని తెలిపారు. ఎవరైనా సోషల్ మీడియా ను చెడుకు ఉపయోగించే వారిపై మరియు సోషల్ మీడియాలో పోస్ట్ చేసే వారిపై నిఘా ఉంచడం జరిగింద ని అలాంటి వారిని గుర్తించి కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

## డిగ్రీ కళాశాలలో వాణిజ్య శాస్త్రం ఆధ్వర్యంలో క్షేత్ర పర్యటన

నర్సంపేట ఏప్రిల్ 4(సాక్ష్యం న్యూస్ ) :
ప్రభుత్వ డిగ్రీ కళాశాల నర్సంపేట (అటానమస్) వాణిజ్య శాస్త్ర విభాగం మరియు ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో క్షేత్ర పర్యటనలో భాగంగా స్టేట్ బ్యాంక్




ఆఫ్ ఇండియా, నర్సంపేట శాఖను సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ మాట్లాడుతూ క్షేత్ర పర్యటనల ద్వారా విద్యార్థి విషయాలపై అవగాహన పూర్తిస్థాయిలో కలుగుతుందని, క్షేత్ర పర్యటనలు విద్యార్థులను ఉత్తేజపరిచి విషయాలపై పరిశోధనలు చేయడానికి ఉపయోగపడతాయని తెలియజేశారు.

## ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటి సౌభాగ్యం

జనగామ జిల్లా బ్యూరో, సాక్ష్యం న్యూస్:
జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సూచనమేరకు శుక్రవారం రోజున 25వ వార్డు లో సన్న బియ్యం



పంపిణీకార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా , పిసిసి సభ్యుడు చెంచారపు శ్రీనివాస్ రెడ్డి పట్టణ అధ్యక్షులు చెంచారపు, బుచ్చిరెడ్డి మాజీ కౌన్సిలర్ , వేమల పద్మ, కాంగ్రెస్ పార్టీ వార్డ్ అధ్యక్షులు, ఉల్లెగుల మధు, ఉల్లెగుల శ్రీను, మచ్చ ప్రవీణ్,25వ వార్డ్ యూత్ అధ్యక్షులు , అబ్దుల్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాముకుంట్ల మధు, బిర్రు సత్యనారాయణ, జనగామ పట్టణ మహిళా అధ్యక్షురాలు, శ్రీలత, కాంగ్రెస్ కార్యకర్తలు, పాము నరసింహారావు, దుడుక నవీన్,గార్లు పాల్గొని , తెల్ల రేషన్ కార్డు కలిగిన అర్హులకు సన్న బియ్యం అందించారు.

## పదవి విరమణ చేసిన హోంగార్డ్ మహ మ్మద్ అబ్దుల్ రసూల్

**సిద్దిపేట కమిషనర్ కార్యాలయంలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం**

**శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలి**

సిద్దిపేట సాక్ష్యం న్యూస్ :
సిద్దిపేట జిల్లాలో సుదీర్ఘంగా విధులు నిర్వహిస్తూ శుక్రవారం రోజు పదవీ విరమణ పొందిన హోంగార్డ్ మహమ్మ ద్ అబ్దుల్ రసూల్ నీ పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ,ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్ అభినందిం చి సన్మాన పత్రం మెమొంటో అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.దఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ డిపార్ట్మెంట్లో హోంగార్డుగా సుదీర్ఘంగా అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందినాడని శుభాకాంక్షలు తెలియజే స్తు రిటైర్డ్ మెంట్ బెనిఫిట్ పత్రాలు అం దచేశారు.సుధీర్ఘకాంగా విధులు నిర్వ హించి పదవీవిరమణ చేసిన సిబ్బంది సేవను మరువమని,పేర్కొన్నారు. ఇక పై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షి చారు.అత్యవసరం అయినప్పుడు రిటైర్డ్ అయిన హోంగార్డ్స్ సేవలు విని యోగించుకుంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్లు ధర ణి కుమార్,ఆర్ఎస్ఐ బాలకృష్ణ,రసూ ల్ కుటుంబ సభ్యులు,మరియు సహ చర హోంగార్డ్స్ తదితరులు పాల్గొ న్నారు.




# అధికారివా..? " తెదేపా " చెంచగాడివా..?

- రాజ్యాంగ బాధ్యత మరిచిన ఎమ్మెల్యే "తాటిపర్తి"..?
- ఆది దెబ్బకు "అబ్బా" అన్న సర్వసభ్య సమావేశం..?
- " దళిత మహిళ "ఎంపిటిసి పై గర్జించిన గ్రామ సింహం..?
- తెదేపా మహిళా సర్పంచ్ " బదులుగా " సమావేశంలో కూర్చున్న భర్త..?
- మూగబోయిన గొంతుతో.." ప్రేక్షక పాత్ర "లో ఎంపీపీ,జడ్పిటిసి..?
- సర్వసభ్య సమావేశంలో హాజరైన " ప్రైవేటు " వ్యక్తులు..?
- ఆహ్వాన నోటీసులో పిలుపులో " జర్నలిస్టులకు " అవమానం..?
- ప్రభుత్వ నిర్బంధనులకు విరుద్ధంగా " అమాని గుడిపాడు " ప్రభుత్వ వైన్స్ ..?
- సమావేశానికి వచ్చేందుకు " భయాందోళనతో" హాజరుగాని 12 మంది సర్పంచులు..?
- ఉపాధిహామీ నిధులు " దుర్వినియోగం " పై ఎంపీడీవోను ప్రశ్నించిన ఎంపీటీసీలు..?
- రసాభాసగా " ఎర్రగొండపాలెం " మండల సర్వసభ్య సమావేశం..?

ప్రకాశంజిల్లా బ్యూరో, సాక్ష్యం :
శుక్రవారం నాడు ఎర్రగొండపాలెం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మూడున్నర గంటల పాటు రసాభాసగా సాగింది.ఎంపీపీ సమావేశంలో ఎంపీటీసీలకు ఎంపీడీవోకు మధ్య మాటల తూటాలతో భీకర యుద్ధంతో ముగిసింది.వివరాల్లోకెళ్తే మండల పరిషత్ సమావేశం ఎంపీపీ కిరణ్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు.సర్వసభ్య సమావేశానికి పలువురు మండల స్థాయి అధికారులు గైర్హాజరు కావడంతో ఎంపీపీ కిరణ్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.అధికారులు సమయపాలన పాటించకుంటే చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. అభివృద్ధి సమస్యలు తెలపాల్సినవారు సమావేశానికి ఎందుకు హాజరు కాలేదు వివరణ ఇవ్వాలన్నారు.ముందుగా ఎంపీపీ కిరణ్ గౌడ్ అధికారులతో సమీక్ష ప్రారంభించగా,ఎజెండాలోని అంశాలను తెలియచేయాలని వీరభద్రపురం ఎంపిటిసి గడిచిన 8 ఏళ్లుగా యదేచ్ఛగా వాణిజ్య వ్యాపార కేంద్రాలను కొనసాగింపు పైస్థానిక ఎంపీడీవో ఎందుకు నోరు మెదపడం లేదంటూ మరికొందరు ప్రజా ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు.అంతేకాకుండా గడిచిన మూడు నెలల క్రితం జరిగిన సర్వసభ్య సమావేశంలో పొందుపరిచిన ఎజెండాల్లో పనుల నిర్వహణ జాప్యంలో మరియు లాలూచీలు పడి దళితులకు సంక్షేమం,ప్రభుత్వ అభివృద్ధి పథకాలకు అర్హులైనప్పటికీ న్యాయం చేయకపోగా,అన్యాయం చేస్తున్నారంటూ ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇప్పటికైనా క్షేత్రస్థాయి అధికారులు స్పందించి స్థానిక సమస్యల పై ఎంపీటీసీగా తాను ప్రశ్నిస్తుంటే మరికొందరు నేతలు అడ్డుపడుతున్నారంటూ ఆమె తన







ఆదిశేషు,అమాని గుడిపాడు ఎంపిటిసి గార్లపాటి కుమారి పట్టుబట్టారు.పలు ప్రజా సమస్యల పై అధికారులను ఇరువురు ఎంపిటిసిలు,సర్పంచ్‌లు నిలదీసి ప్రశ్నించారు. విద్యశాఖలో ప్రైవేటు విద్య వ్యాపారంగా అమలవుతున్న ప్రేక్షక పాత్రలో అధికారుల విధి నిర్వహణ నిర్లక్ష్యం పై ,విద్యుత్ శాఖలో ఎర్రగొండపాలెం పట్టణంలో యదేచ్ఛగా కొనసాగుతున్న వాణిజ్య వ్యాపార కేంద్రాల మొండి బకాయిల ఆంతర్యం పై మరియు ఒక్క ఎర్రగొండపాలెం మండల స్థాయిలోనే సుమారుగా ఏడు కోట్ల రూపాయలు ప్రభుత్వ కార్యాలయాల నుండి విద్యుత్ బకాయాలను కొనసాగిస్తున్న విధి నిర్వహణ నిర్లక్ష్యం పై, గైహరాజరైన విద్యుత్ శాఖ మండల స్థాయి అధికారుల నిర్లక్ష్యం పై,ఎర్రగొండపాలెం మండల ప్రజా పరిషత్తు కార్యాలయం ప్రాంగణంలో ప్రైవేటు వ్యక్తులు అక్రమ కట్టడాలతో అమానిగుడిపాడు గ్రామంలో కొనసాగుతున్న ప్రభుత్వ వైన్ షాపు నిర్వహణ ప్రభుత్వాన్ని నియమ నిర్బంధలకు విరుద్ధంగా ఉందని,తక్షణమే ఈ యొక్క ప్రభుత్వ వైన్ షాపును ప్రభుత్వ పాఠశాలలకు అతి సమీపంలో ఉన్నందున తొలగించాలంటూ ఎంపిటిసి గార్లపాటి కుమారి సభాముఖంగా విజ్ఞప్తి చేశారు. అలాగే దళితవాడలలో సాగర్ పైప్ లైన్ నీటి కొళాయిల నిర్మాణాల పై ,ప్రభుత్వ పాఠశాలలో బాలికల మరుగుదొడ్లకు సరైన సౌకర్యాల్లో కల్పించాలంటూ,అమాని గుడిపాడు గ్రామంలో ప్రజలకు సాగు త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉందంటూ, మరియు దళిత వాడల్లో దళిత కుటుంబాలకు నూతనంగా గృహ నిర్మాణాల లబ్ధిదారుల కేటాయింపుల్లో,నూతనంగా వితంతు పింఛన్ల ఎంపికల్లో కొందరు మండల నాయకులు, స్థానిక అధికారులతో ఆవేదనను వ్యక్తం చేశారు.మరో ఎంపీటీసీ మండల స్థాయిలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం నిధులు దుర్వినియోగం పై బినామీ పేర్లతో మస్టర్లు వేసుకొని యదేచ్ఛగా దోపిడీ చేస్తున్న వ్యక్తులకు ఎంపీడీవో అండదండలు పుష్కలంగా ఉ న్నాయంటూ సభాముఖంగా ఆయన పేర్కొన్నారు.మండలంలో కొనసాగుతున్న ఉపాధిహామీలో కొందరు టిఏలు,ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగి పుత్రులతో చేతులు కలిపి అడ్డదారులలో సీనియర్ మేటిల జాబితాలో చొరబడి పందికొక్కుల ఉపాధి సొమ్మును నీకు సగం నాకు సగం అన్నట్లుగా దోచుకుంటుంటే ఈ ఉదాంతం పై చిత్తశు ద్ధి ఉంటే స్థానిక ఎంపీడీవో నిజాయితీపరుడైతే గతంలో పుల్లలచెరువు మండలం మరుగుదొడ్ల నిర్మాణాల్లో జరిగిన అవకతవగల పై ఆడిట్ రిపోర్ట్ ని,ప్రస్తుతం ఈ మండలంలో ఉపాధి నిధులు దుర్వినియోగం పై నిజనిర్ధారణ కమిటీ ఆదేశించాలంటూ క్షేత్రస్థాయి అధికారులకు బహిరంగ లేఖను రిటర్న్ గా ఎందుకు సిఫారసు చేయడం లేదు అంటూ సూటిగా ప్రశ్నించడంతో స్థానిక అధికారి గుమ్మడికాయ దొంగలు అంటే భుజాలు తడుకునట్లుగా ఎంపిటిసి ఆది పై నాగుపాము వలె కస్సుబుస్సు అంటూ ఎంపిటిసి వైతే.. నీతో ఏమైంది..?అసలు నీకు మాట్లాడే అర్హత లేదంటూ..?ఓ వీధి రౌడీల..!తెదేపా చెంచ గాడిగా..? బరితెగించి దూషించిన తీరుకు నిరసనగా ఎంపీటీసీ శేషు నేల మీద కూర్చొని తన నిరసనను తెలపడం గమనార్హం.ఇలా ఒకటి కాదు రెండు కాదు..సర్వసభ్య సమావేశం మొదలైన క్షణం నుంచి సమావేశం జరుగుతున్న సభలోకి అమర్యాదగా నరసాయపాలెం గ్రామ మహిళ సర్పంచికి బదులుగా ఆమె భర్త నేరుగా వచ్చి సభలో కూర్చోవడం మొదటి పొరపాటు,ప్రైవేటు వ్యక్తులు నేరుగా సమావేశం లోపలికి రావడమే కాకుండా ఎలాంటి అనుమతులు లేకుండా గ్రామ సింహాల వలె దళిత మహిళా ఎంపిటిసి పై కుసుబుసులాడడం రెండవ పొరపాటు,ఎంపిటిసి ఆది పై అకారణంగా వీధి రౌడీల్లా మండల స్థాయి అధికారి మన విచక్షణను కోల్పోయి ప్రవర్తించిన తీరు పై క్రమశిక్షణ కమిటీ చర్యలు తీసుకుపోవడం మూడవ పొరపాటు,ఉపాధి హామీ నిధుల దుర్వినియోగం పై స్థానిక ఎంపీడీవో స్పందించి ఎంపీటీసీలకు సమాధానం తెలుపకపోవడం నాలుగో పొరపాటు ఇలా చెప్పుకుంటూ పోతే కర్ణుడి చావుకి 100 కారణాలు అన్నట్లుగా ఈయన అవినీతి బాగోతం గతంలో పుల్లలచెరువు మండలం,ప్రస్తుతం మండలంలో మూడు పూలు ఆరు కాయలు వలె యదేచ్ఛగా నీకు సగం నాకు సగం అన్నట్లుగా కొనసాగుతూనే ఉందని మరికొందరు ప్రజాప్రతినిధులు గుసగుసలాడుకోవడం సిగ్గుచేటుగా భావించవచ్చు.మండలంలో ప్రతి మూడు నెలలకు ఒకసారి జరుగుతున్న సర్వసభ్య సమావేశం అధికార ప్రతిపక్షాల మధ్య ప్రజా అభివృద్ధికి,సంక్షేమానికి పెద్దపీట వెయ్యాలే తప్ప..అవినీతికి..అహంకారంతో కొనసాగకూడదు అంటూ సామాజిక రాజకీయ మేధావులు అభిప్రాయపడుతున్నారు.ఈ కార్యక్రమానికి సుమారుగా 12 మంది గ్రామ సర్పంచ్లు కొంత భయాందోళనకు గురవడంతో గైరాజరు కావడం కోసమెరుపు.

## అధికారులు క్షేత్ర స్థాయిలో అంకితభావంతో పని చేయాలి

**గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక కార్యచరణ రూపొందించి అభివృద్ధి చేపట్టాలి**

**విద్య, వైద్యం అంతర్గత రోడ్ల అభివృద్ధి వేగంగా చేపట్టాలి**

**జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 4, సాక్ష్యం న్యూస్:
మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధ్యక్షతన జిల్లా స్థాయి అభివృద్ధి సంక్షేమ పథకాలపై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో క్షేత్ర స్థాయిలో అధికారులు అంకితభావంతో పనిచేసి గిరిజన, పేద బడుగు, బలహీన వర్గాల వారందరికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించాలని సూచించారు. ఐటీడీఏ ఏటూరునాగారం పరిధిలో మహబూబాబాద్ జిల్లా ప్రాంతం భాగస్వామ్యం ఉన్నందున గిరిజన గ్రామాల అభివృద్ధికి ప్రాజెక్టు డైరెక్టర్ పూర్తి సహకారం అందించాలని, గ్రామపంచాయతీ కార్యదర్శుల ద్వారా గ్రామాలలో అంతర్గత అభివృద్ధి పనులు, పెండింగ్ లను గుర్తించి వెంటనే పరిష్కరించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లను మంజూరు చేయాలన్నారు. గ్రామాలలో విద్యుత్, త్రాగునీరు సరఫరా, రోడ్ల నిర్మాణం తదితర సౌకర్యాలు కల్పించాలన్నారు. కేసముద్రం మండలంలోని తిమ్మపేట గ్రామంలో (30) మంది గిరిజనుల భూసమస్య వెంటనే పరిష్కరించాలన్నారు. జిల్లాలో నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవే పనులు త్వరగా పూర్తి చేయాలని



సూచించారు. దంతాలపల్లి గ్రామంలో డంపింగ్ యార్డు సమస్యను అధికారులు పరిచింలించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. నెల్లికుదురు మండలంలో వరదలు, భారీ వర్షాల నేపథ్యంలో చెరువులు కట్టలు తెగిపోయాయని వాటి మరమ్మతులు నిర్మాణాలకు ప్రతిపాదనలు పెండింగ్లో ఉన్నాయని వాటి యొక్క స్థితిగతులను తెలుసుకొని వెంటనే పరిశీలించి రైతులకు మేలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గూడూరు మండలంలోని పలు గ్రామాల్లో ఫారెస్ట్, భూ సమస్యలు అధికంగా ఉన్నాయని వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. అధికారులు మారిన ప్రభుత్వ పరంగా శాఖల పరంగా జరిగే పనులను ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్వహించాలని అందుకు జిల్లా కలెక్టర్ స్థాయి నుండి గ్రామ స్థాయిలో పంచాయతీ కార్యదర్శి వరకు పూర్తి స్థాయిలో విధులు నిర్వహించాలన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతోపాటు దాతల ద్వారా గ్రామాలు అభివృద్ధికి కృషి చేసుకోవాలని సూచించారు, ఈ సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ సుదీర్ రామ్నాథ్ కేకన్, ఐటిడిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ చిత్ర మిశ్రా, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.వీర బ్రహ్మచారి, ఎన్పీడీసీఎల్ ఎస్ఈ నరేష్, ఎక్సైజ్ సూపరెంటెంట్ కిరణ్ కుమార్, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డీఎస్పీ తిరుపతిరావు, తొర్రూరు, మహబూబాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారులు గణేష్, కృష్ణవేణి, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులు నరసింహస్వామి, దేశి రామ్ శ్రీనివాస్, డి సి ఓ వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు డాక్టర్ కిరణ్ కుమార్, మరియన్న, వేముల సురేష్, ప్రేమ్ కుమార్, ఏ రవీందర్ రెడ్డి, ఎంపీడీవోలు, తహసీల్దారులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అధికారులతో సమీక్ష సమావేశం నిర్వ హించిన అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్

సిద్దిపేట సాక్ష్యం న్యూస్ :
ఓపెన్ స్కూల్ పదవ తరగతి మరియు



ఇంటర్మీడియట్ పరీక్షలను పగడ్బందీ గా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ అధికారుల ఆదేశించారు.జిల్లాలో ఓపెన్ టెన్త్ మరియు ఇంటర్మీడియట్ పరీక్షలను నిర్వహించడంపై శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో ని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో సంబం ధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి సమీక్షించారు.ఈ సంద ర్భంగా 20 వ తేదీ నుండి 26 వ తేదీ వరకు జరగనున్న ఓపెన్ 10 వ తర గతి,ఓపెన్ ఇంటర్మీడియట్ పరీక్షలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు వివిధ శాఖలకు విధులను కేటాయిం చడం జరిగిందని ముఖ్యంగా ఎద్యుకే షన్,రెవెన్యూ,పోలీస్,మెడికల్ అండ్ హెల్త్,ఆర్టీసీ,ట్రాన్స్పోర్ట్,పోస్టల్ మరి యు ఎలక్ట్రిసిటీ తదితర శాఖలు ఆ యా శాఖలకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించాలన్నారు.జిల్లా లో ఓపెన్ 10 వ తరగతిలో 4 పరీక్ష కేంద్రాల ద్వారా మొత్తం 564 మంది విద్యార్థులు, ఓపెన్ ఇంటర్మీడియట్ లో 5 పరీక్ష కేంద్రాల ద్వారా 896 మం ది విద్యార్థులు పరీక్ష రాయనున్నారని అన్నారు.పరీక్షలను ప్రశాంత వాతావర ణంలో నిర్వహించడానికి చీఫ్ సూప రింటెండెంట్లు,డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు, ఫ్లైయింగ్ స్క్వాడ్స్,రూట్ ఆఫీసర్లు, ఇన్విజిలెటర్లను నియమించామని అన్ని శాఖల అధికారులు సమన్వయం తో పని చేసి మాస్ కాపియింగ్ లేకుం డా జిల్లాలో పరీక్షలను నిర్వహించాలని అన్నారు.విద్యార్థులకు ఇబ్బంది కల గకుండా విద్యుత్ సరఫరా చేయాలని, త్రాగునీరు,మరుగుదొడ్లు,అత్యవసర మందులు,వైద్య సిబ్బందిని పరీక్ష కేం ద్రాలలో సమకూర్చాలని,ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీసు వారు బందోబస్తు ఏర్పాటు చేయాలని,అన్ని శాఖలు సమన్వ యంతో పరీక్షలు విజయవంతంగా నిర్వహించాలని అన్నారు.ఈ సమా వేశంలో జిల్లా విద్యాశాఖాధికారి శ్రీని వాస్ రెడ్డి,డిఆర్ఓ నాగరాజమ్మ,పోస్ట ల్,హెల్త్,పోలీస్,ఎలక్ట్రిసిటీ ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ నాయకుడు ప్రకాష్ యాదవ్ ను పరామర్శించిన రాష్ట్ర,జిల్లా,మండల యూత్ కాంగ్రెస్ నాయకులు

జనగామ జిల్లా బ్యూరో, సాక్ష్యం న్యూస్:
జనగామ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మారబోయిన ప్రకాష్ యాదవ్ తాత మరణించిన విషయం తెలుసుకొని, శుక్రవారం రోజున వారి కుటుంబాన్ని పరామర్శించిన జనగామ జిల్లా యూత్



కాంగ్రెస్ ఇన్చార్జి మహిపాల్ రెడ్డి,స్టేట్ యూత్ సెక్రటరీ బందిగా రాకేష్ కృష్ణన్ ,జిల్లా యూత్ అధ్యక్షులు బొనాసి క్రాంతి,జిల్లా వైస్ ప్రెసిడెంట్ చెట్కూరి కమలాకర్,జిల్లా జనరల్ సెక్రటరీ అందే నాని బాబు,అసెంబ్లీ ప్రెసిడెంట్ కర్క సంతోష్ రెడ్డి,బుమని బాలరాజు,దారవత్ సుమన్,బియ్య మహేష్, మెడిచెలిమి రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో అన్న ప్రసన్న

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 4 సాక్ష్యం న్యూస్:
మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ అంగన్వాడీ కేంద్రంలో అన్న ప్రసన్న కార్యక్రమం అంగన్వాడీ టీచర్ షహీదా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం. జరిగినది. అనంతరం





అంగన్వాడి టీచర్ షహీదా మాట్లాడుతూ 6 నెలలు దాటిన పిల్లలకు అంగన్వాడి కేంద్రంలో అన్న ప్రసన్న కార్యక్రమం నిర్వహించి, తల్లులకు ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు, ఆరు నెలలు దాటిన పిల్లలకు తల్లిపాలతో పాటు అనుబంధాహారం మొదలుపెట్టవలనని, తల్లి రోజు ఆహారంలో ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, గుడ్లు, పాలు, గింజ ధాన్యాలు తీసుకొనవలనని తెలిపారు. ఈ కార్యక్రమానికి అంగన్వాడి ఆయా, యాకూబి , ఆశ వర్కర్ సునీత, ఎం అనిత, ఎం శ్రీకాంత్, టి, ఉమా, ఎం అనుష, మంగమ్మ పాల్గొన్నారు.



## కీలక వికెట్లతో సత్తా చాటిన వైభవ్ అరోరా

సన్ రైజర్స్ ఆటతీరు మారలేదు. వరుసగా మూడో మ్యాచ్ లో బ్యాటింగ్ వైఫల్యంతో ఓటమిపాలైంది. తొలుత బౌలింగ్ లో భారీ పరుగులు సమర్పించుకున్న సన్.. ఆ తర్వాత బ్యాటింగ్ లోనూ తేలిపోయింది. దీంతో డిఫెండింగ్ చాంపియన్స్ కోల్ కతా నైట్ రైడర్స్ చేతిలో 80 పరుగులతో ఓటమి పాలైంది. గురువారం కోల్ కతాలోని ఈడెన్ గార్డెన్స్ లో జరిగిన మ్యాచ్ లో టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన కేకేఆర్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 200 పరుగులు చేసింది. స్టార్ ఆల్ రౌండర్ వెంకటేశ్ అయ్యర్ (60)తో విధ్వంసం సృష్టించాడు. బౌలర్లలో మహ్మద్ షమీ (1-29) పొదుపుగా బౌలింగ్ చేశాడు. అనంతరం ఛేదనలో సన్ రైజర్స్ 16.4 ఓవర్లలో 120 పరుగులకు ఆలౌటైంది. హెన్రిచ్ క్లాసెన్ (21 బంతుల్లో 33, 2 ఫోర్లు, 2 సిక్సర్లు)తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. ఇంపాక్ట్ ప్లేయర్ గా వచ్చిన వైభవ్ అరోరా 3 టాప్ వికెట్లతో సత్తాచాటాడు., వరుణ్ చక్రవర్తి కూడా మూడు కీలక వికెట్లతో ఆకట్టుకున్నారు. ఈ ఫలితంలో హ్యాట్రిక్ పరాజయాలను సన్ నమోదు చేసింది. పట్టికలో పదోస్థానానికి దిగజారింది. ఇక టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన కేకేఆర్ కు శుభారంభం దక్కలేదు. వికెట్ కీపర్ బ్యాటర్ క్వింటన్ డికాక్ (1), సునీల్ నరైన్ (7) త్వరగా ఔటయ్యారు. ఈ దశలో అజింక్య రహానే కెప్టెన్ ఇన్నింగ్స్ (38)తో సత్తా చాటగా, అంగక్రిష్ రఘువంశీ మెరుపు ఫిఫ్టీ (32 బంతుల్లో 50, 5 ఫోర్లు, 2 సిక్సర్లు)తో సత్తా చాటాడు. వీరిద్దరూ ప్రత్యర్థి బౌలర్లను సమర్థంగా ఎదుర్కొని ఇన్నింగ్స్ ను నిలబెట్టారు. వీరిద్దరూ వెనుదిరిగాకా వెంకటేశ్, రింకూ సింగ్ జోడీ కీలకదశలో చెలరేగి జట్టును భారీ స్కోరు అందించింది. వీరిద్దరూ ఐదో వికెట్ కు 91 పరుగులు జోడించారు. చివరి నాలుగు ఓవర్లలో 78 పరుగులు సాధించడంతో విన్నింగ్ స్కోరును కేకేఆర్ సాధించగలిగింది. భారీ టార్గెట్ తో బరిలోకి దిగిన సన్ రైజర్స్ కు శుభారంభం దక్కలేదు. తొలి బంతినే బౌండరీకి తరలించిన ట్రావిస్ హెడ్ (4) ఆ తర్వాత బంతికే ఔటయ్యాడు. ఆ తర్వాత కాసేపటికే అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్ చెరో రెండు పరుగులు చేసి వెనుదిరిగారు. దీంతో 9-3తో సన్ పీకల్లోతు కష్టాల్లో పడింది. ఇంపాక్ట్ ప్లేయర్ గా వచ్చిన పేసర్ వైభవ్ అరోరా కీలకమైన హెడ్, ఇషాన్ వికెట్లను తీశాడు. ఆ తర్వాత నితీశ్ రెడ్డి (19) , కమిందు మెండిస్ (27)తో కాసేపు వికెట్ల పతనాన్ని ఆపారు. అయితే శుభారంభం దక్కిన తర్వాత, చెత్త షాట్ తో నితీశ్ వికెట్ పారేసుకున్నాడు. ఆ తర్వాత కాసేపటికి కమిందు కూడా ఔటయ్యాడు. ఇక క్రీజులో హెన్రిచ్ క్లాసెన్ ఉన్నంత సేపు సన్ గెలుపు గురించి ఆలోచన కలిగింది. అయితే రెండు సిక్సర్లు కొట్టి, ఆఖరికి తను కూడా వెనుదిరగడంతో సన్ కు ఓటమి ఖాయమైంది. ఈ మ్యాచ్ లో భారీ పరాజయం పాలవడంతో పట్టికలో సన్.. పదో స్థానంలో సన్ నిలిచింది. వైభవ్ కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది.

# చేయాల్సిన టైమ్‌లో నేను అన్నీ చేశాను

## ముంబయి స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ

2025 ఐపీఎల్‌లో ముంబయి ఇండియన్స్- లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ జట్లు శుక్రవారం తలపడనున్నాయి. ఈ మ్యాచ్‌కు లఖ్‌నవూ ఎకాన స్టేడియం వేదిక కానుంది. మ్యాచ్ కోసం ఇరు జట్ల ప్లేయర్లు ప్రాక్టీస్ చేస్తున్నారు. ఈ క్రమంలో లఖ్‌నవూ జట్టు బౌలింగ్ కోచ్ జహీర్ ఖాన్‌తో ముంబయి స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ మాట్లాడుతున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇందులో రోహిత్ సీరియస్‌గానే మాట్లాడుతున్నట్లు కనిపిస్తోంది.

'చేయాల్సిన టైమ్‌లో నేను అన్నీ చేశాను. ఇప్పుడు నేను ఏమీ చేయాల్సిన అవసరం లేదు' అని రోహిత్ జహీర్‌తో అన్నాడు. అయితే ఈ మాటలు ముంబయి మేనేజ్‌మెంట్‌ను ఉద్దేశించే అన్నాడని నెటిజన్లు భావిస్తున్నారు. కెప్టెన్‌గా ఉన్నప్పుడు జట్టుకు చేయాల్సిందంతా చేసేశాడు. ఇప్పుడు తాను ఏం చేయాల్సిన అవసరం లేదని జహీర్‌తో చెప్పాడని అభిప్రాయపడుతున్నారు. కెప్టెన్సీ బాధ్యతలు లేవు కాబట్టి బ్యాటింగ్ మాత్రమే తన పని అంటున్నాడని నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు. అయితే 2024 సీజన్ కుగానూ రోహిత్ శర్మ స్థానంలో హార్దిక్ పాండ్యను ముంబయి మేనేజ్‌మెంట్ కెప్టెన్‌గా నియమించింది.



అప్పట్లో దీనిపై రోహిత్ అభిమానుల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదురైంది. దీంతో రోహిత్ ముంబయి జట్టును వీడతాడని ప్రచారం జరిగింది. కానీ, 2025 ఐపీఎల్‌కు రోహిత్‌ను ముంబయి 16.30 కోట్లకు రిటైన్ చేసుకుంది.



## గంజాయితో పట్టుబడిన నికోలస్ కిర్టన్

భారత్‌లో ఐపీఎల్ 2025 జోరుగా సాగుతున్న తరుణంలో బార్బడోస్ లో ఓ స్టార్ క్రికెటర్ అరెస్ట్ అయినట్లు వార్తలు వచ్చాయి. ఇది అభిమానులను ఆశ్చర్యపరిచింది. కెనడా జట్టు స్టార్ క్రికెటర్, కెప్టెన్ అయిన నికోలస్ కిర్టన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. బార్బడోస్ లోని గ్రాంట్లీ ఆడమ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో నికోలస్‌ను అరెస్ట్ చేశారని.. అతని వద్ద 9 కిలోల గంజాయి దొరికిందని జమైకా గ్లీనర్ నివేదించింది. మీడియా నివేదిక ప్రకారం నికోలస్ కిర్టన్ 20 పౌండ్ల(సుమారు 9 కిలోలు) గంజాయిని మోసుకెళ్తున్నాడని తెలిసింది. సమాచారం ప్రకారం కెనడాలో 57 గ్రాముల వరకు గంజాయిని కలిగి ఉండడం నేరంగా పరిగణించబడదు. కానీ దానిని బహిరంగంగా తీసుకెళ్లడం అనుమతించబడదు. నికోలస్ కిర్టన్ అనుమతించబడిన పరిమితి కంటే 160 రెట్లు ఎక్కువ గంజాయిని తీసుకెళ్తున్నట్లు తేలింది. దాని కారణంగా అతడిని అరెస్ట్ చేశారు. నికోలస్ కిర్టన్ అరెస్ట్ తర్వాత మళ్లీ కెనడియన్ జట్టులో భాగం కాగలడా అనే ప్రశ్నలు ఇప్పుడు తలెత్తుతున్నాయి. నికోలస్ కిర్టన్ నార్త్ అమెరికా కప్‌లో ఆడే అవకాశాలు గణనీయంగా తగ్గాయి. ఈ టోర్నమెంట్ ఏప్రిల్ 18 నుంచి ప్రారంభం కానుంది. నార్త్ అమెరికా కప్ లో కెనడా, బహామాస్, బెర్ముడా, అమెరికా, కేమన్ దీవులు ఆడతాయి. నికోలస్ కిర్టన్ బార్బడోస్ లో జన్మించాడు. అతను ఒక ఎడమ చేతి వాటం ఆల్ రౌండర్. బ్యాటింగ్, బౌలింగ్ అద్భుతంగా చేస్తాడు. బార్బడోస్ లో జన్మించిన నికోలస్ అండర్-17, అండర్-19 స్థాయిలో వెస్టిండీస్ జట్టులో భాగంగా ఉన్నాడు.



కానీ అతను వెస్టిండీస్ తరపున అంతర్జాతీయ క్రికెట్ ఆడలేకపోయాడు. నికోలస్ కిర్టన్ తల్లి కెనడాకు చెందినది. కాబట్టి అతను కెనడియన్ అంతర్జాతీయ క్రికెట్ జట్టుకు ఆడటానికి అర్హత పొందాడు. ఫిబ్రవరి 2018లో ఒమన్ తో జరిగిన మ్యాచ్‌తో అంతర్జాతీయ అరంగేట్రం చేశాడు. గత ఏడాది జులైలో అన్ని ఫార్మాటల్లో నికోలస్ కిర్టన్ కెనడా కెప్టెన్ గా నియమితుడయ్యాడు. నికోలస్ కిర్టన్ తన అంతర్జాతీయ కెరీర్ లో ఇప్పటి వరకు 21 వన్డేలు ఆడి 514 పరుగులు చేశాడు. 28 టీ20 మ్యాచ్‌ల్లో 627 పరుగులు చేశాడు. వీటిలో అన్ని ఫార్మాట్లలో ఏడు అర్థ సెంచరీలు ఉన్నాయి.

# ఐపీఎల్‌కు ధోని ఎంతో విలువ తీసుకోచ్చాడు

## మరింత వన్నె తేవడంలో ధోనిదే కీలక పాత్ర

## భారత ఆటగాళ్లకు రేటింగ్ ఇచ్చిన క్రిస్ గేల్

వెస్టిండీస్ దిగ్గజ బ్యాటర్ క్రిస్ గేల్ ఐపీఎల్‌లో చాలా కాలం పాటు ఆధిపత్యం చెలాయించాడు. ఐపీఎల్‌లోని చాలా రికార్డులు ఇప్పటికీ క్రిస్ గేల్ పేరు మీద నమోద చేయబడ్డాయి. 2013లో పుణె వారియర్స్ క్రిస్ గేల్ 175 పరుగులు చేశాడు. ఇది ఐపీఎల్ చరిత్రలోనే ఓ బ్యాటర్ చేసి అత్యధిక స్కోరు. క్రిస్ గేల్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, కింగ్స్ ఎలెవన్ పంజాబ్, కోల్‌కతా నైట్ రైడర్స్ తరపున ఆడాడు. భారత క్రికెట్ గురించి క్రిస్ గేల్ కు చాలా వరకు తెలుసు. ఈ క్రమంలో క్రిస్ గేల్ కొంత మంది భారత ఆటగాళ్లకు రేటింగ్ ఇచ్చాడు. మరోవైపు సీఎస్కే మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోని క్రేజ్ గురించి కూడా క్రిస్ గేల్ మాట్లాడాడు. ఐపీఎల్‌కు ఎంఎస్ ధోని ఎంతో విలువ తీసుకోచ్చాడని గేల్ చెప్పాడు. మరింత వన్నె తేవడంలో ధోనిదే కీలక పాత్ర అని అన్నాడు. వెస్టిండిస్ దిగ్గజం క్రిస్ గేల్ భారత ఆటగాళ్లకు రేటింగ్ ఇస్తూ ఆసక్తికరమైన విషయాలు



చెప్పాడు. భారత క్రికెటర్ల రేటింగ్ ఇవ్వాల్సి వస్తే.." రుతురాజ్ గైక్వాడ్‌కు 7, యశస్వి జైస్వాల్‌కు 9, శుభ్‌మన్ గిల్‌కు 9 రేటింగ్ ఇస్తాను. సన్ రైజర్స్ హైదరాబాద్ కు అద్భుత ఆరంభాలు ఇచ్చిన అభిషేక్ శర్మకు 8 మార్కులు కేటాయిస్తా. కేఎల్ రాహుల్‌కు 8, సూర్యకుమార్ యాదవ్‌కు 9, హార్దిక్ పాండ్యాకు 7 మార్కులు ఇస్తాను. శ్రేయాస్ అయ్యర్, రిషబ్ పంత్ లకు చెరో 8 మార్కులు ఇస్తాను."అని క్రిస్ గేల్ వెల్లడించాడు. ఇదిలా ఉండగా.. లోయర్ ఆర్డర్ లో బ్యాటింగ్ చేయడంపై విమర్శలు ఎదుర్కొంటున్న ఎంఎస్ ధోనికి క్రిస్ గేల్ మద్దతు ఇచ్చాడు. ఐపీఎల్‌కు ధోని చాలా ముఖ్యమని క్రిస్ గేల్ అభిప్రాయపడ్డాడు. ధోనితో ఐపీఎల్ కు విలువ పెరుగుతుందని.. అతడు ఎంతకాలం ఆడాలనుకుంటే అప్పటిదాకా కొనసాగించాలని అన్నాడు. ఐపీఎల్ నుంచి ధోని తప్పుకోవాలని ఎవరూ అనుకోవద్దన్నాడు. గొప్ప వ్యక్తిపై మనం అలా స్పందిస్తే అభిమానులకు తప్పుడు సందేశం వెళ్తుందన్నాడు. తన జట్టును ఛాంపియన్ గా నిలిపిన ధోని ఒక వేళ టోర్నీ నుంచి నిష్క్రమిస్తే సీఎస్కే కాదు.. టోర్నీకి కూడా ఇబ్బందికరమేనని క్రిస్ గేల్ అన్నాడు. ధోని లాంటి వ్యక్తికి మీరు అలాంటి సందేశం పంపకూడదని.. ఎందుకంటే ధోని ఐపీఎల్‌కు చాలా విలువను తీసుకొచ్చాడని క్రిస్ గేల్ పేర్కొన్నాడు. ఈ సీజన్ లో 9వ నంబర్ లో ధోనీ బ్యాటింగ్ కు రావడం గేల్ స్పందించాడు. ధోని ఎక్కడ ఆడినా అభిమానులు భారీగా వస్తారని.. ఇలాంటి వ్యక్తితో ఐపీఎల్ విలువ భారీగా పెరుగుతూనే ఉంటుందన్నాడు. ఇప్పటికీ ఎంఎస్ ధోని వికెట్ కీపింగ్ నైపుణ్యం అద్భుతమని చెప్పుకొచ్చాడు. ప్రతి ఒక్కరూ ధోని నైపుణ్యాలను చూడాలనుకుంటారని.. ధోని 11వ స్థానంలో వచ్చినా ఇబ్బందేం లేదన్నాడు. ధోనిని మైదానంలో చూసేందుకే ఫ్యాన్స్ స్టేడియాలకు వస్తారని.. ధోని వల్లే ప్రేక్షకులు సీఎస్కేకు మద్దతు ఇస్తారని క్రిస్ గేల్ చెప్పుకొచ్చాడు.

## రేర్ టాలెంట్ బౌలర్ కమిందు మెండిస్

ఐపీఎల్లో గురువారం మ్యాచ్ లో అద్భుతం చోటు చేసుకుంది. సన్ రైజర్స్ హైదరాబాద్ అరంగేట్ర ఆటగాడు, కమిందు మెండిస్ జాదూ చేశాడు. శ్రీలంకకు చెందిన ఈ ఆల్ రౌండర్ కు విశేష ప్రతిభ ఉంది. రెండుచేతులతోనూ స్పిన్ వేయగల నైపుణ్యం అతని సొంతం. తాజాగా కోల్ కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగిన మ్యాచ్ లో తన మాయజాలాన్ని ప్రదర్శించాడు. అలాగే ఒక్క ఓవర్ వేసి అంగ్ క్రిష్ రఘువంశీ వికెట్ ను కూడా సాధించాడు. ఇంటర్నేషనల్ క్రికెట్లో ఎప్పటి నుంచో ఇలా రెండు చేతులతో వేస్తున్న కమిందు.. ఐపీఎల్లో మాత్రం తొలిసారి తన



ఘనతను ప్రదర్శించాడు. ఇక ఇన్నింగ్స్ 13వ ఓవర్ వేసిన కమిందు.. లెఫ్ట్ హేండ్ బ్యాటర్ వెంకటేశ్ అయ్యర్ కు కుడి చేతితోనూ, రఘువంశీకి ఎడమ చేతితోనూ బౌలింగ్ చేసి సానుకూల ఫలితాన్ని పొందాడు. ఇలా రెండు చేతులతోనూ బౌలింగ్ చేయడాన్ని అంబిడ్రక్టస్ బౌలింగ్ అని అంటారు. అయితే ఈమ్యాచ్ లో సన్ కెప్టెన్ పాట్ కమిన్స్ కేవలం ఒక్క ఓవర్ మాత్రమే కమిందుకు ఇవ్వడం విశేషం. ఇక కమిందు రెండు చేతులతోనూ బౌలింగ్ చేస్తున్న వీడియో తాజాగా వైరలైంది. ఇదేప్పుడు తాము చూడలేదని, కామెంట్లు చేస్తూ, లైకులు, షేర్లు విపరీతంగా నెటిజన్లు చేస్తున్నారు. ఇక ఈ మ్యాచ్ లో తన బ్యాటింగ్ ప్రతిభను కూడా కమిందు చాటుకున్నాడు. మూడు వికెట్లు పడటంతోనే ఇన్నింగ్స్ మూడో ఓవర్లోనే తను బ్యాటింగ్ కు వచ్చాడు. ఆ తర్వాత తెలుగు కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డి (19)తో 35 పరుగుల మంచి భాగస్వామ్యం ఏర్పాటు చేశాడు. ఇక కుదురుకున్నాక రెండు భారీ సిక్సర్లు కూడా బాదాడు. మొత్తానికి 20 బంతుల్లో 27 పరుగులు చేసిన కమిందు.. ఒక ఫోర్, రెండు సిక్సర్లను తన ఖాతాలో వేసుకున్నాడు. అయితే స్కోరు వేగాన్ని పెంచే క్రమంలో తను ఔటయ్యాడు. ఆల్ రౌండర్ గా తనకు మంచి భవిష్యత్తు ఉందని అభిమానులు పేర్కొంటున్నారు. తనకు తరచూ తుదిజట్టులో చోటు కల్పించాలని సూచిస్తున్నారు. గత సీజన్ లో సంచనల బ్యాటింగ్ తో అల్లాడించిన సన్.. ఈ సీజన్ లో చతికిల పడుతోంది. తాజాగా వరుసగా మూడో మ్యాచ్ లో బ్యాటింగ్ వైఫల్యంతో ఓటమిపాలైంది. తొలుత బౌలింగ్ లో భారీ పరుగులు సమర్పించుకున్న సన్.. ఆ తర్వాత బ్యాటింగ్ లోనూ తేలిపోయింది. దీంతో డిఫెండింగ్ చాంపియన్స్ కోల్ కతా నైట్ రైడర్స్ చేతిలో 80 పరుగులతో ఓటమి పాలైంది. గురువారం జరిగిన మ్యాచ్ లో టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన కేకేఆర్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 200 పరుగులు చేసింది. స్టార్ ఆల్ రౌండర్ వెంకటేశ్ అయ్యర్ (60)తో విధ్వంసం సృష్టించాడు. బౌలర్లలో మహ్మద్ షమీ (1-29) పొదుపుగా బౌలింగ్ చేశాడు. అనంతరం ఛేదనలో సన్ రైజర్స్ 16.4 ఓవర్లలో 120 పరుగులకు ఆలౌటైంది. హెన్రిచ్ క్లాసెన్ (21 బంతుల్లో 33, 2 ఫోర్లు, 2 సిక్సర్లు)తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. ఇంపాక్ట్ ప్లేయర్ గా వచ్చిన వైభవ్ అరోరా 3 టాప్ వికెట్లతో సత్తాచాటాడు., వరుణ్ చక్రవర్తి కూడా మూడు కీలక వికెట్లతో ఆకట్టుకున్నారు. ఈ ఫలితంలో హ్యాట్రిక్ పరాజయాలను సన్ నమోదు చేసింది. పట్టికలో పదోస్థానానికి దిగజారింది. ఇక తమ తర్వాతి మ్యాచ్ ను హైదరాబాద్ లో గుజరాత్ టైటాన్స్ తో ఆదివారం (ఈనెల 6న) సన్ ఆడబోతోంది.

## రహానే, జైస్వాల్ మధ్య విభేదాలు నిజమేనా?

### గోవాలో జైస్వాల్ చేరడం సంచలనం!

**యంగ్ టాలెంటెడ్ ప్లేయర్ యశస్వి జైస్వాల్ ముంబైని విడిచిపెట్టి తదుపరి డొమెస్టిక్ సీజన్ కోసం గోవాలో చేరడం సంచలనంగా మారింది. అతను గోవాకు ఎందుకు మారడని అభిమానులలో ఇప్పటికీ ఒక ప్రధాన చర్చనీయాంశంగా ఉంది. 25-26 సీజన్ నుండి ఎలైట్ గ్రూప్‌లో పోటీ పడే హక్కులను సంపాదించిన గోవా తరపున ఆడేందుకు ముంబై క్రికెట్ అసోసియేషన్ నుంచి %చీూజ% కోసం జైస్వాల్ అభ్యర్థించాడు. గోవా తనకు కెప్టెన్సీ ఆఫర్ చేసినందుకే ఈ నిర్ణయం తీసుకున్నానని జైస్వాల్ అన్నాడు. "గోవా నాకు కొత్త అవకాశాన్ని ఇచ్చింది, నాకు నాయకత్వ పాత్రను అందించింది.నా మొదటి లక్ష్యం భారతదేశానికి బాగా రాణించడమే, నేను జాతీయ డ్యూటీలో లేనప్పుడల్లా, గోవా తరపున ఆడుతూ డొమెస్టిక్ టోర్నమెంట్‌లో ముందుకు తీసుకెళ్లడానికి ప్రయత్నిస్తాను" అని జైస్వాల్ పేర్కొన్నాడు. అయితే జైస్వాల్ ముంబై జట్టును వీడేందుకు మరో కారణం ఉన్నట్లు తెలుస్తోంది.**



ఇటీవలె రహానెతో జరిగిన గొడవే అందుకు కారణం అనే గుసగుసలు వినిపిస్తున్నాయి. జమ్మూ కశ్మీర్‌తో రంజీ ట్రోఫీ మ్యాచ్ సందర్భంగా జైస్వాల్ కెప్టెన్ రహానే కిట్‌ను తన్నాడని సమాచారం. ముంబై కోచ్ ఓంకార్ సాల్వి, కెప్టెన్ రహానే.. జైస్వాల్ నిబద్ధతను ప్రశ్నించడంతో, యువ ఓపెనర్ కోపంగా ఉన్నాడని తెలుస్తోంది. దులీప్ ట్రోఫీ ఫైనల్లో సౌత్ జోన్, వెస్ట్ జోన్ మధ్య జరిగిన మ్యాచ్‌లో, ప్రత్యర్థి బ్యాట్స్‌మన్‌పై పదేపదే స్లెడ్జింగ్ చేసినందుకు జైస్వాల్‌ను కెప్టెన్ రహానే బయటికి పంపించాడు. జైస్వాల్ సౌత్ జోన్ బ్యాట్స్‌మన్ రవితేజను స్లెడ్జింగ్ చేస్తుండగా, అంపైర్ పదే పదే హెచ్చరించినప్పటికీ, జైస్వాల్ ఆగలేదు.
అతను లైన్ దాటుతున్నానని భావించిన రహానే.. జైస్వాల్‌ను గ్రౌండ్ వదిలి బయటికి వెళ్లాలని ఆదేశించాడు. ఈ విషయంలో రహానెపై జైస్వాల్ కోపం పెంచుకున్నట్లు తెలుస్తోంది. ఇదే విషయంలో ఇద్దరి మధ్య గొడవ కూడా జరిగినట్లు సమాచారం. అలాగే రంజీల్లో ముంబై సెమీ-ఫైనల్స్‌కు అర్హత సాధించినప్పటికీ, విదర్భతో జరిగిన మ్యాచ్ ముందు రోజు జైస్వాల్ జట్టును విడిచిపెట్టి ఇంటికి తిరిగి వెళ్లినట్లు సమాచారం. ముంబై ఓడిపోయిన తర్వాత, చీఫ్ సెలెక్టర్ సంజయ్ పాటిల్ ఈ విషయమై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలా ముంబై కెప్టెన్‌తో పాటు ముంబై క్రికెట్ అసోసియేషన్‌తో విభేదాల కారణంగానే జైస్వాల్ ముంబైని వీడి గోవాకు వెళున్నట్లు తెలుస్తోంది.

## ఐపీఎల్ నుంచి వైదొలిగిన కగిసో రబాడా

గుజరాత్ టైటాన్స్ జట్టుకు చెందిన బౌలర్ కగిసో రబాడా ఐపీఎల్ నుంచి వైదొలిగాడు. వ్యక్తిగత కారణాల వల్ల ఈ సౌతాఫ్రికా పేసర్ స్వదేశం వెళ్లిపోయాడు. ఈ మేరకు గుజరాత్ టైటాన్స్ ఓ ప్రకటన విడుదల చేసింది. అయితే రబాడ స్వదేశం నుంచి ఎప్పుడు తిరిగి వస్తాడో, జట్టుతో ఎప్పుడు చేరుతాడో మాత్రం వెల్లడించలేదు. ఐపీఎల్ 2025లో గుజరాత్ టైటాన్స్ ఆడిన రెండు మ్యాచ్‌ల్లో ఆడాడు రబాడా. ఈ రెండు మ్యాచ్‌లో రెండు వికెట్లు పడగొట్టాడు. పంజాబ్ కింగ్స్‌పై 1/41, ముంబయి ఇండియన్స్‌పై 1/42 బౌలింగ్ గణాంకాల్ని నమోదు చేశాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో మ్యాచ్‌లో రబాడకు అవకాశం రాలేదు. అతని స్థానంలో జట్టులోకొచ్చిన అర్షద్ ఖాన్ కీలకమైన విరాట్ కోహ్లీ వికెట్ తీశాడు. రబాడ గైర్హాజరీలో జెరాల్డ్



కొయెట్జీ (దక్షిణాఫ్రికా) లేదా ఆల్ రౌండర్ కరీమ్ జన్నత్ (అఫ్గానిస్తాన్)ను జట్టులోకి తీసుకునే అవకాశం ఉంది. అలాగే కివీస్ ఆల్ రౌండర్ గ్లెన్ ఫిలిప్ ఇంకా ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. అతడిని జట్టులోకి తీసుకునే అవకాశాలు లేకపోలేదు. దక్షిణాఫ్రికా పేసర్ కగిసో రబాడాను గుజరాత్ టైటాన్స్ ఈ ఐపీఎల్ మెగా వేలంలో రూ.10.75 కోట్లకు కొనుగోలు చేసింది. ఐపీఎల్ కెరీర్‌లో రబాడాకు మంచి రికార్డు ఉంది. ఆడిన 82 మ్యాచ్‌ల్లో 22.29 యావరేజ్‌తో 119 వికెట్లు పడగొట్టాడు.ప్రస్తుతం పాయింట్ల పట్టికలో గుజరాత్ టైటాన్స్ నాలుగో స్థానంలో ఉంది. మూడు మ్యాచ్‌ల్లో రెండింట్లో గెలిచింది. మొదటిస్థానంలో పంజాబ్, రెండో ప్లేస్‌లో దిల్లీ, ఆ తర్వాతి స్థానాల్లో ఆర్సీబీ, గుజరాత్, కేకేఆర్, ముంబయి ఇండియన్స్, లఖ్‌నవూ, చెన్నై, రాజస్థాన్, సన్ రైజర్స్ ఉన్నాయి. కాగా, గుజరాత్ టైటాన్స్ తన తదుపరి మ్యాచ్‌లో ఏప్రిల్ 6న సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో తలపడనుంది. ఏప్రిల్ 9న రాజస్థాన్ రాయల్స్‌ను ఢీకొట్టనుంది.

## మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ లాంచ్ చేసిన ఇంద్రా రామ్, నిఖిల్ గొల్లమారి, త్రినాథరావు నక్కిన, నక్కిన నెరేటివ్ 'చౌర్య పాఠం' ఒక్కసారిగా సాంగ్

బ్లాక్ బస్టర్ డైరెక్టర్ త్రినాథరావు నక్కిన తన అప్ కమింగ్ క్రైమ్-కామెడీ డ్రామా 'చౌర్య పాఠం'తో మూవీ ప్రొడక్షన్ అడుగుపెడుతున్నారు. యంగ్ ట్యాలెంటెడ్ ఇంద్రా రామ్‌ను హీరోగా పరిచయం చేస్తున్నారు. కార్తికేయ -2 మొదలైన చిత్రాలకు చందూ మొండేటి వద్ద అసోసియేట్ డైరెక్టర్‌గా పని చేసిన నిఖిల్ గొల్లమారి ఈ మూవీతో దర్శకునిగా పరిచయం అవుతున్నారు.

నక్కిన నెరేటివ్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ మూవీకి వి చూడమణి సహ నిర్మాత. ఈ చిత్రం టీజర్ థ్రిల్లింగ్ క్రైమ్, డార్క్ హ్యూమర్ బ్లెండ్ తో ఇప్పటికే బజ్ క్రియేట్ చేసింది. నాగ చైతన్య లాంచ్ చేసిన ప్రమోషనల్ సాంగ్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. అలాగే ఆడ పిశాచం సాంగ్ వైరల్ అయ్యింది. ఈ రోజు మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ ఈ సినిమా నుంచి 'ఒక్కసారిగా' సాంగ్ లాంచ్ చేశారు. దావ్‌జాండ్ ఈ సాంగ్ లవ్లీ మెలోడీగా కంపోజ్ చేశారు. అనురాగ్ కులకర్ణి సాంగ్ ని పాడిన విధానం మరింత ఆకట్టుకుంది. కృష్ణ కాంత్ రాసిన లిరిక్స్ బ్యూటీఫుల్ గా వున్నాయి. ఈ సాంగ్ లో లీడ్ పెయిర్ కెమిస్ట్రీ ఆకట్టుకుంది. ఈ సాంగ్ ఇన్స్టంట్ హిట్ గా నిలిచింది. ఈ చిత్రంలో పాయల్ రాధాకృష్ణ కథానాయికగా నటిస్తుండగా, రాజీవ్ కనకాల, మస్త్ అలీ ముఖ్యమైన కీలక పాత్రలను పోషిస్తున్నారు. ఈ చిత్రంలో మరో బిగ్గెస్ట్ ఎట్రాక్షన్ ఈ కథను సినిమాటోగ్రాఫర్ కార్తీక్ ఘట్టమనేని రాశారు. అతను కెమెరా వర్క్ కూడా నిర్వహిస్తున్నారు. దావ్‌జాంద్ మ్యూజిక్ అందిస్తున్నారు. హనుమాన్ ఫేమ్ శ్రీ నాగేంద్ర తంగాల ప్రొడక్షన్ డిజైనర్. ఉతుర ఎడిటర్.

సమ్మర్ లో వన్ అఫ్ ది బిగ్గెస్ట్ అట్రాక్షన్ గా 'చౌర్య పాఠం' ఏప్రిల్ 18న థియేటర్లలోకి రాబోతోంది.



## నవీన్ చంద్ర, లోకేశ్ అజ్ల్స్, అజ్మల్ ఖాన్, రేయా హరి, AR ఎంటర్‌టైన్‌మెంట్స్ రేపీ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ లెవెన్ మే 16న వరల్డ్ వైడ్ రిలీజ్

తెలుగు, తమిళ సినిమాల్లో ప్రేక్షకాదరణ పొందిన ట్యాలెంటెడ్ యాక్టర్ నవీన్ చంద్ర అప్ కమింగ్ బైలింగ్వల్ థ్రిల్లర్ 'లెవెల్' లో లీడ్ రోల్ లో నటించారు. గతంలో సుందర్ సి వద్ద కలకలప్పు 2, వంద రాజవతాన్ వరువేన్, యాక్షన్ వంటి చిత్రాలకు అసోసియేట్ డైరెక్టర్‌గా పనిచేసిన లోకేశ్ అజ్ల్స్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం మంచి సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇవ్వనుంది. AR ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై అజ్మల్ ఖాన్, రేయా హరి నిర్మించిన లెవెన్, విమర్శకుల ప్రశంసలు పొందిన సిలా నేరంగలిల్ సిలా మణిధర్గల్, సెంబి చిత్రాల విజయం తర్వాత వారి మూడవ వెంచర్.



అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ వేసవిలో మే 16న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేస్తున్నట్లు మేకర్స్ అఫీషియల్ గా అనౌన్స్ చేశారు. రిలీజ్ డేట్ పోస్టర్ ఒక ఇంటెన్స్ కథనాన్ని ప్రజెంట్ చేస్తోంది. నవీన్ చంద్ర, శశాంక్, ఆడుకలం నరేన్ పోలీసులుగా, ముసుగు ధరించిన వ్యక్తిగా ఇంటెన్స్ ఎక్స్ ప్రెషన్ చాలా క్యురియాసిటీని పెంచుతోంది.

సిలా నేరంగలిల్ సిలా మణిధర్గల్‌లో నటించిన రేయా హరి, ఎలెవెన్‌లో కథానాయికగా నటించింది. ఈ చిత్రంలో అభిరామి, రవివర్మ, కిరీటి దామరాజు వంటి ప్రతిభావంతులైన తారాగణం కీలక పాత్రల్లో నటించించారు.

ఈ చిత్రానికి ప్రముఖ సంగీత దర్శకుడు డి. ఇమ్మాన్ సంగీతం అందించగా, కార్తీక్ అశోకన్ సినిమాటోగ్రఫీని నిర్వహిస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత శ్రీకాంత్ ఎన్.బి. ఎడిటర్‌గా వ్యవహరించడం, ఈ చిత్రం సాంకేతిక నైపుణ్యాన్ని మరింత పెంచుతుంది.

ఈ చిత్రం వచ్చే నెలలో విడుదల కానున్నందున, నిర్మాతలు ప్రమోషన్స్ దూకుడు పెంచబోతున్నారు.

## త్వరలో మరిన్ని మంచి మూవీస్ తో ప్రేక్షకుల ముందుకొస్తా

- "హృదయ కాలేయం" 11 వ యానివర్సరీ ప్రెస్ మీట్ లో బర్నింగ్ స్టార్ సంపూర్ణేష్ బాబు



"హృదయ కాలేయం" సినిమాతో బర్నింగ్ స్టార్ గా ప్రేక్షకుల అభిమానం పొందారు సంపూర్ణేష్ బాబు. దర్శకుడు సాయి రాజేశ్ రూపొందించిన ఈ సినిమా 11 ఏళ్ల కిందట రిలీజై సూపర్ హిట్ అందుకుంది. ఈ సినిమా 11 వ యానివర్సరీ సందర్భంగా హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హీరో సంపూర్ణేష్ బాబు మీడియా మిత్రులతో మాట్లాడారు.

బర్నింగ్ స్టార్ సంపూర్ణేష్ బాబు మాట్లాడుతూ - సినిమా కల సాకారం చేసుకునేందుకు వందలాది మంది ప్రయత్నిస్తుంటారు. వారిలో నాకు ఒకరిగా అవకాశం, గుర్తింపు దక్కడం అదృష్టంగా భావిస్తున్నా. నరసింహ చారిగా చిన్న పల్లెటూరి నుంచి వచ్చిన నన్ను హృదయకాలేయం సినిమాతో సంపూర్ణేష్ బాబుగా మార్చారు సాయి రాజేశ్ అన్న. ఆయనకు రుణపడి ఉంటాను. సాయి రాజేశ్ అన్న, ఆయన అమృత ప్రొడక్షన్స్ నాకు ఎప్పుడూ అండగా ఉంటాయి. సాయి రాజేశ్ అన్న కొంత టైమ్ పట్టినా నాతో మూవీ చేస్తా అన్నారు. హృదయ కాలేయం రిలీజ్ టైమ్ లో దర్శకులు రాజమౌళి గారు చేసిన ట్వీట్ వల్ల నాకు ఎంతో గుర్తింపు దక్కింది. ఎప్పుడు కలిసినా రాజమౌళి గారు సంపూ ఎలా ఉన్నావు అని పలకరిస్తారు. ఆయన సినిమాలో అవకాశం వస్తే అంతకంటే కావాల్సింది ఏముంది. హృదయ కాలేయం టైమ్ లో సందీప్ కిషన్ అన్న, మారుతి గారు, తమ్మారెడ్డి భరద్వాజ గారు ఎంతో సపోర్ట్ చేశారు. 11 ఏళ్లయినా ఇప్పటికీ హృదయ కాలేయం సినిమా గురించి ప్రేక్షకులు మాట్లాడుకోవడం సంతోషంగా ఉంది. ఈ 11 ఏళ్లలో హీరోగా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా పలు చిత్రాల్లో నటించాను. త్వరలో సోదరా అనే మూవీతో మీ ముందుకు రాబోతున్నా. ఈ సినిమా ఈ నెల 25న రిలీజ్ కు వస్తోంది. మరో రెండు సినిమాలు రిలీజ్ కు ఉన్నాయి. కామెడీతో పాటు సీరియస్ క్యారెక్టర్స్ కూడా చేయాలని అనుకుంటున్నా. బిగ్ బాస్ నుంచి బయటకు వచ్చినప్పుడు చాలామంది ఆ షోలో ఉంటే బాగుండేది కదా అన్నారు. కానీ నా లైఫ్ స్టైల్ కు అక్కడి పరిస్థితికి సరిపోక ఉండలేకపోయాను. నా సంపాదనలో కొంత ఛారిటీకి ఇవ్వడం ఎంతో సంతృప్తిని కలిగిస్తోంది. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండను. ఎవరైనా విమర్శించినా వాటిని సీరియస్ గా తీసుకోను. కనీసం కారులో తిరగగలనా అని అనుకున్న నన్ను హృదయ కాలేయం సినిమా, సాయి రాజేశ్ అన్న ఇచ్చిన అవకాశం వల్ల ఫ్లైట్స్ లో తిరిగాను. త్వరలో మరిన్ని మంచి మూవీస్ తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నా. అన్నారు.

## పెద్ది మూవీ నుంచి ఫస్ట్ లుక్

గేమ్ ఛేంజర్ వంటి డిజాస్టార్ మూవీ తర్వాత గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం పెద్ది. ఈ సినిమాకు 'ఉప్పెన'ఫేం బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తుండగా.. జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తుంది. ఉత్తరాంధ్ర స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా రాబోతుండగా.. మైత్రీ మూవీమేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో, వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీష్ కిలారు ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ఇప్పటికే ఫస్ట్ లుక్ విడుదల చేసిన చిత్రబృందం శ్రీరామినవమి కానుకగా స్పెషల్ అప్‌డేట్‌ను ఇవ్వబోతున్నట్లు- ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా దీనికి సంబంధించి అప్‌డేట్‌ను పంచుకుంది. ఈ మూవీ నుంచి ఫస్ట్ షాట్(ı ఎసష ÷ూరుష)ను శ్రీరామి నవమి కానుకగా విడుదల చేయనున్నట్లు- ప్రకటించింది. ఈ విషయం తెలుపుతూ కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ పాన్‌ఇండియా ప్రాజెక్ట్‌లో కన్నడ చక్రవర్తి శివరాజ్ కుమార్ కీలక పాత్రల్లో నటిస్తుండగా.. ఆస్కార్ అవార్డు గ్రహీత ఏఆర్ రెహమాన్ ఈ సినిమాకు సంగీతం అందించబోతున్నాడు. బాలీవుడ్ నటు-డు 'మిర్జాపూర్' వెబ్ సిరీస్‌లో మున్నాభాయ్యగా నటించిన దివ్యేందు శర్మ ఇందులో విలన్ పాత్రలో నటిస్తున్నాడు.







## దర్శకుడు బుచ్చిబాబుకు హనుమాన్ చాలీసా

### బహుమతిగా అందించిన నటుడు చరణ్

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న తాజా చిత్రం 'పెద్ది'. ఉప్పెన చిత్ర దర్శకుడు బుచ్చిబాబు సన దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమా షూటింగ్ జెట్ స్పీడ్‌లో జరుగుతోంది. రామ్ చరణ్ కెరీర్ లో 16వ సినిమాగా వస్తోన్న ఈ సినిమాలు చరణ్ అభిమానులు భారీ అంచనాలు పెట్టుకున్నారు. ఇటీవల చరణ్ బర్త్ డే నాడు రిలీజ్ చేసిన పెద్ది ఫస్ట్ లుక్ కు విశేష స్పందన లభించింది. కాగా చరణ్ బర్త్ డే నాడు తన శ్రేయోభిలాషులకు ప్రత్యేక కానుకలు అందజేశారు. ఈ సందర్భంగా చరణ్ నటిస్తున్న పెద్ది చిత్ర దర్శకుడు బుచ్చిబాబుకు చరణ్ దంపతులు 'హనుమాన్ చాలీసా పుస్తకాన్ని, హనుమంతుడి ప్రతిమను బహుమతిగా అందజేశారు. ప్రియమైన బుచ్చి బాబు 'నా మనసులో నీకెప్పుడూ ప్రత్యేకమైన స్థానం ఉంటుంది. ఆ హనుమంతుడి ఆశీస్సులు నీపై ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు-న్నాను' అని రాసిన లెటర్ ను జత చేస్తూ, శ్రీరాముల వారి పాదుకలను దర్శకుడు బుచ్చిబాబుకు పంపారు చరణ్ దంపతులు. ఆ సంతోషకరమైన సందర్భాన్ని సోషల్ మీడియాలో షేర్ చేస్తూ చరణ్ దంపతుల అద్భుతమైన బహుమతికి ధన్యవాదాలు. మీ ప్రేమ మరియు మద్దతుకు రుణపడి ఉన్నాను. హనుమంతుని ఆశీస్సులు మీతో ఉండాలని మరియు మీకు మరింత బలాన్ని మరియు శక్తిని ఇవ్వాలని కోరుకుంటు-న్నాను సార్. మీ విలువలు నిజంగా స్ఫూర్తిదాయకంగా ఉంటాయి మరియు ఎల్లప్పుడూ స్థిరంగా మరియు వినయంగా ఉండాలని మాకు గుర్తు చేస్తాయని ఎక్స్ వేదికగా ఫొటోలను షేర్ చేసాడు బుచ్చి.

## మ్యాడ్ స్క్వేర్... లడ్డూపాత్రలో విష్ణు



గత శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి వినోదం పంచిన చిత్రం మ్యాడ్ స్క్వేర్. మ్యాడ్ చిత్రానికి సీక్వెల్‌గా వచ్చిన ఈ చిత్రం కూడా ఘన విజయం సాధించింది. కళ్యాణ్ శంకర్ దర్శకత్వంలో నాగవంశీ నిర్మాతగా చేసిన మ్యాడ్ 2 మూవీ మార్చి 28న విడుదల చేశారు. తక్కువ బడ్జెట్‌తో తెరకెక్కించిన 75 కోట్లకు పైగా వసూళ్లు కలెక్ట్ చేసి 100 కోట్ల క్లబ్లో చేరే దిశగా అడుగులు వేస్తోంది.నార్నె నితిన్, సంతోష్ శోభన్, రామ్ నితిన్,విష్ణు లు కీలక పాత్రల్లో నటించిన మ్యాడ్ స్క్వేర్‌కి మంచి ఆదరణ లభిస్తుంది. అయితే మ్యాడ్ స్క్వేర్ చిత్రం లడ్డు గాడి పాత్ర చుట్టే తిరుగుతుంది. లడ్డు గాడి పాత్రలో విష్ణు అనే నటుడు నటించారు. మ్యాడ్, మ్యాడ్ స్క్వేర్ సినిమాల్లో లడ్డు పాత్ర బాగుంటుంది. లడ్డు పాత్రలో నటించిన విష్ణు అందరిని పడి పడి నవ్వేలా చేశారు. రెండు సినిమాల్లోనూ ఇతని పాత్ర బాగా వర్కౌట్ అయింది. అయితే ఇతను ఎప్పటు-÷-నంచో సినిమాల్లో ఉండగా, మ్యాడ్ చిత్రాలతో అందరి దృష్టిని ఆకర్షించాడు. విష్ణు కూడా విజయ్ దేవరకొండ, తరుణ్ భాస్కర్, రాహుల్ రామకృష్ణ బ్యాచ్. తరుణ్ భాస్కర్ డైరెక్ట్ చేసిన సైన్మా షార్ట్ ఫిలిం లో నటించి మెప్పించాడు. అంతేకాదండోయ్ విజయ్ దేవరకొండ చదివిన డిగ్రీ కాలేజీలో విజయ్ కి సబ్ జూనియర్ లడ్డు పాత్ర పోషించిన విష్ణు. విజయ్ దేవరకొండ ఆయన చేసిన టాక్సీవాలా మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్లో ఈ విషయాన్ని చెప్పాడు. ఇతని పేరు విష్ణు.నా కాలేజీలో సబ్ జూనియర్. నేను డిగ్రీ ఫైనల్ ఇయర్ లో ఉన్నప్పుడు ఇతను డిగ్రీ ఫస్ట్ ఇయర్ చదువుతున్నాడు. అయితే మేం కాలేజీ రోజుల్లో ఉన్న సమయంలో విష్ణు ఏం చేయాలి ఎలా చేయాలి అని ఎక్కువగా ఆలోచిస్తూ ఉండేవాడు. అప్పటికే మంచి ఫోటోగ్రాఫర్ అయిన విష్ణు.. అందరిని బాగా నవ్విస్తూ ఉండేవాడు. అలా నాకు మంచి ఫ్రెండ్ అయ్యాడు. నేను నేను యాక్టర్ అయ్యాక విష్ణు టాక్సీవాలా సినిమాలో ఒక రోల్ కి పర్ఫెక్ట్ సెట్ అవుతాడు అనిపించి అవకాశం ఇచ్చాము.. లైఫ్ లో బాగా సెటిల్ అవుతాడు అని విజయ్ దేవరకొండ అప్పుడే చెప్పుకొచ్చాడు. విజయ్ చెప్పినట్టే విష్ణు ఇప్పుడు అప్రతిహతంగా సినిమాల్లో దూసుకుపోతున్నాడు.విష్ణు తొలుత షార్ట్ ఫిలిమ్స్‌లో నటించగా, ఆ తర్వాత ట్యాక్సీవాలా సినిమాతో నటుడిగా వెండితెరకి పరిచయం అయ్యాడు. అనంతరం రామన్న యూత్, మ్యాడ్, మ్యాడ్ స్క్వేర్, కీడా కోలా, హ్యాపీ ఎండింగ్, సరిపోదా శనివారం, డార్లింగ్, మా నాన్న సూపర్ హీరో.. ఇలా అనేక సినిమాల్లో కమెడియన్ గా, క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా నటించి ప్రేక్షకులని ఎంతగానో అలరించాడు. మ్యాడ్ సినిమాకి గాను లడ్డుకి ఫిలిం ఫేర్ అవార్డ్ కూడా దక్కింది. ఇతను నటు-డు మాత్రమే కాదు ఫోటోగ్రాఫర్ కూడా. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే విష్ణు తను తీసిన ఫోటోలు అప్పుడప్పుడు పోస్ట్ చేస్తూ ఉంటాడు. డిగ్రీ చదువుతున్నప్పటి నంచి ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిలిమ్స్ తో ప్రయాణం మొదలుపెట్టి ఇప్పుడు కమెడీయన్‌గా అదరగొడుతున్నాడు..

## ఎంపురాన్ మూడో పార్ట్‌కు సిద్ధం

మార్చి 27న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలైన ఎంపూరన్ బాక్సాఫీస్ వద్ద రికార్డులు బద్దలు కొడుతూ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగ్రా నిలుస్తోంది. ఓ వైపు ఈ సినిమాను పలు వివాదాలు చుట్టు-ముడుతుండగా.. మరోవైపు మూడో పార్టుకు సంబంధించిన ఆసక్తికర వార్త వైరల్ అవుతోంది. పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో మోహన్ లాల్ లీడ్ రోల్‌లో నటించగా.. పృథ్వీరాజ్ సుకుమారన్, మంజు వారియర్ కీలక పాత్రలు పోషించారు. అతి త్వరలోనే పృథ్వీరాజ్ సుకుమారన్ థర్డ్ పార్ట్‌ను మొదలుపెట్టేందుకు రెడీ అవుతున్నాడని..ఓ వార్త రౌండప్ చేస్తోంది. కాగా ఈ సారి థర్డ్ ఇన్‌స్టాల్‌మెంట్‌లో మరో క్రేజీ యాక్టర్ ఉండబోతున్నాడట. ఇంతకీ ఆ యాక్టర్ ఎవరో కాదు మోహన్ లాల్ కుమారుడు ప్రణవ్ మోహన్‌లాల్. ఈ కథాంశం తీవ్రంగా ఉంటుందని, అబ్రహం ఖురేషి అలియాస్ స్టీఫెన్ నేదుంపల్లి అలియాస్ లూసిఫర్ 1982 లో ముంబైకి వచ్చి తన మాఫియా సామ్రాజ్యాన్ని ప్రపంచవ్యాప్తంగా విస్తరిస్తున్న ప్రయాణాన్ని ట్రాక్ చేసే నేపథ్యంలో థర్డ్ పార్టు ఉండబోతుందంటూ కథనాలు తెరపైకి వస్తున్నాయి.దీనికి సంబంధించి రెండో పార్టు చివరలో లీడ్‌పై హింట్ కూడా ఇచ్చేశాడు డైరెక్టర్. ఈ సారి ర3లో వివాదాలను నివారించడానికి మేకర్స్ స్క్రిప్ట్ విషయంలో అదనపు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు- సమాచారం





## ఏప్రిల్ 18న విడుదల కానున్న సుమయ రెడ్డి 'డియర్ ఉమ' చిత్రం



ఆడియన్స్ ప్రస్తుతం రెగ్యులర్ ఫార్మాట్ చిత్రాల కంటే.. డిఫరెంట్ కంటెంట్, కాన్సెప్ట్ చిత్రాలను చూసేందుకు ఇష్టపడుతున్నారు. కొత్త పాయింట్‌ను ప్రేక్షకులు కోరుకుంటున్నారు. అలాంటి ఓ కొత్త పాయింట్‌తో ఫీల్ గుడ్ ఎమోషనల్ లవ్ స్టోరీగా 'డియర్ ఉమ' చిత్రం తెరకెక్కింది. తెలుగమ్మాయి అయిన సుమయ రెడ్డి హీరోయిన్‌గా, నిర్మాతగా, రచయితగా చేసిన ఈ చిత్రం ప్రస్తుతం ఆడియెన్స్ ముందుకు రానుంది. అలా మల్టీ టాలెంటెడ్ తెలుగమ్మాయి సుమయ రెడ్డి ఈ మూవీని సుమ చిత్ర ఆర్ట్స్ బ్యానర్ మీద నిర్మించారు. ఇందులో సుమయ రెడ్డి, పృథ్వీ అంబర్ జంటగా నటించారు. ఈ మూవీకి నిర్మాతగా సుమయ రెడ్డి.. లైన్ ప్రొడ్యూసర్‌గా నగేష్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా నితిన్ రెడ్డి వ్యవహరించారు. ఇక ఈ సినిమాకు సాయి రాజేష్ మహాదేవ్ స్క్రీన్ ప్లే, మాటలు, దర్శకత్వ బాధ్యతలు నిర్వర్తించారు. ఇక ఎన్నో చిత్రాలకు అద్భుతమైన విజువల్స్ అందించిన రాజ్ తోట కెమెరామెన్‌గా, బ్లాక్ బస్టర్ చిత్రాలకు మ్యూజిక్ అందించిన రదన్ సంగీత దర్శకుడిగా పని చేశారు.

ఇప్పటికే డియర్ ఉమ నుంచి వచ్చిన పోస్టర్లు, గ్లింప్స్, పాటలు, టీజర్ సినిమా మీద అంచనాలు పెంచేసిన సంగతి తెలిసిందే. ఓ ఫీల్ గుడ్ ఎమోషనల్ లవ్ స్టోరీని చూడబోతోన్నామని ఇప్పటి వరకు వచ్చిన కంటెంట్ చెబుతోంది. మరి ఈ ప్రేమ కథను చూసే టైం వచ్చింది. ఈ చిత్రానికి సంబంధించిన రిలీజ్ డేట్‌ను మేకర్లు తాజాగా ప్రకటించారు. ఫీల్ గుడ్ లవ్ స్టోరీతో పాటు చక్కని సందేశాన్ని ఇవ్వబోతోన్న ఈ చిత్రాన్ని ఏప్రిల్ 18న రిలీజ్ చేయబోతోన్నారు. హై టెక్నికల్ స్టాండర్డ్స్‌తో ఈ సినిమాను లవ్, ఫ్యామిలీ, యాక్షన్ డ్రామా ఇలా అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునేలా తెరకెక్కించారు. ఇక ఏప్రిల్ 18న ఈ మూవీని భారీ ఎత్తున విడుదల చేయనున్నారు. ఈ చిత్రంలో కమల్ కామరాజు, సప్త గిరి, అజయ్ ఘోష్, ఆమని, రాజీవ్ కనకాల, పృథ్వీరాజ్, రూప లక్ష్మీ వంటి వారు నటించారు.


Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756